


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## చట్టసభలకు రాని వారికి ‘నో వర్క్.. నో పే’

- అవసరమైతే ‘రైట్ టు రీకాల్’కు యోచన
- ఉత్తరప్రదేశ్ వేదికగా స్పీకర్ అయ్యన్న ప్రతిపాదన
- అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేల తీరుపై తీవ్ర ఆవేదన

10

# కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధ్యమని నమ్ముతా



- ఏపీని గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దుతున్నాం
- విశాఖకు గూగుల్.. అభివృద్ధిలో గొప్ప ముందడుగు
- టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా అమరావతి నిర్మాణం
- గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు నా ఆలోచన
- వేగవంతమైన నిర్ణయాలతో అంతర్జాతీయ గుర్తింపు
- ప్రపంచ పారిశ్రామిక రంగం చర్చించుకుంటోంది
- దావోస్‌లో మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం చంద్రబాబు

పెట్టుబడుల ఆకర్షణకు ప్రపంచ ఆర్థిక సదస్సు అద్భుతమైనవేదిక. గతంలోనూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్‌ను బ్రాండింగ్‌కు వరల్డ్ ఎకనామిక్ ఫోరంను ఉపయోగించుకున్నా. ముందుచూపుతో వినూత్నంగా ఆలోచించి కష్టపడి పని చేస్తే ఏదైనా సాధ్యమని నమ్ముతా. తమది పరిశ్రమల ఫ్రెండ్లీ గవర్నమెంట్.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులు ఇస్తున్నాం. విశాఖపట్నానికి గూగుల్ కంపెనీ రావడం ఏపీ అభివృద్ధిలో గొప్ప ముందడుగు. ఇందుకు లోకేష్ చొరవ కారణం. రాజధాని నిర్మాణం ఒక అవకాశం. అమరావతి భవిష్యత్ నగరం.. టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా దానిని నిర్మిస్తున్నాం. ఏపీలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు చేయాలనేది తన ఆలోచన. వేగంగా తీసుకుంటున్న నిర్ణయాలను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తోంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పారిశ్రామిక రంగం ఏపీ గురించి చర్చించుకుంటోంది.

3



# పెట్టుబడుల వేట..

### మూడోరోజూ దావోస్‌లో చంద్రబాబు, లోకేష్ పారిశ్రామిక వేత్తలతో వరుస భేటీలు

పెట్టుబడుల వేటలో మూడోరోజూ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దావోస్‌లో వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ అయ్యారు. తమారా లీజర్, కాలిబో, ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి, యూఏఈ పర్యాటక మంత్రి, ఆ తర్వాత ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్‌తో భేటీ అయ్యారు. ప్రకృతి సేద్యం అంశంపై రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడారు. మంత్రి నారా లోకేష్ అలుపూ సొలుపూ లేకుండా వరుసగా కంపెనీల ప్రతినిధులతో భేటీ అయ్యారు. యూఏఈ మెటా వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ పాలసీ హెడ్ కెల్విన్ మార్టిన్, జెరా గ్లోబల్ సీఈవో కాని, జెరోధా ఫౌండర్ నిఖిల్ కామత్, స్కేల్ ఏఐ గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్ ట్రెవర్ థాంప్సన్, ఆర్‌పీ సంజీవ్ గోయెంకా గ్రూప్, విండ్ ఎనర్జీ సంస్థ వెస్టాస్ గ్రూప్ ప్రతినిధులతో చర్చలు జరిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఏపీలో పెట్టుబడులకు ఉన్న వనరులు, అవకాశాలను వివరించారు.


- వివరాలు లోపల పేజీల్లో..

## అమరావతిపై అబద్ధాల దాడి చేయడమంటే..



- యువత భవిత.. రాష్ట్ర ప్రగతిపై దాడి చేయడమే
- ఎన్టీఆర్ విగ్రహంపై అబద్ధాలతో కుల చిచ్చుకు కుట్ర
- నాడు ట్యాంక్‌బండ్‌పై తెలుగు తేజాల విగ్రహాలు
- శాతవాహనుల నుంచి నేటి వరకు తెలుగు చరిత్ర మ్యూజియం
- గత చరిత్రను మరచేవారు భవిష్యత్తును నిర్మించలేరు
- తెలుగు మ్యూజియం పెద్ద టూరిస్ట్ అట్రాక్షన్‌గా నిలుస్తుంది
- స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైజ్‌గా పొట్టి శ్రీరాములు విగ్రహం
- స్టాచ్యూ ఆఫ్ తెలుగు ప్రైడ్‌గా ఎన్టీఆర్ విగ్రహం
- ఒక్క ఎన్టీఆర్ విగ్రహానికే ప్రభుత్వ నిధులు అనే సైకోల ప్రచారం పచ్చి అబద్ధం
- విరాళాలు.. పీపీపీ విధానంలో మ్యూజియం ఏర్పాటుకు ఆలోచనలు

4



## ఫిబ్రవరిలో ఆర్సెల్లార్ స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన

- సహకారంలో ఎక్కడా జాప్యం ఉండకూడదు
- అనుమతులపై కేంద్రంతో సంప్రదించండి
- ఆ బాధ్యత మంత్రులు లోకేష్, భరత్‌లదే
- అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు
- దావోస్‌లో లక్ష్మీ మిట్టల్‌తో భేటీ

2



అనకాపల్లి జిల్లాలో ఫిబ్రవరి 15 తర్వాత ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రాంగణంలోని ఏపీ లాంజ్‌లో ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్‌తో భేటీ అయ్యారు. స్టీల్ ప్లాంట్ పురోగతిపై చర్చించారు. ఈ ప్లాంటుకు అనుమతులపై అధికారులతో సమీక్షించారు. అనుమతులు, భూసేకరణ అంశాలు పూర్తి చేయాలి ఈ బాధ్యతలను మంత్రులు లోకేష్, టీజీ భరత్ తీసుకోవాలని ఆదేశించారు.

## సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటాం

- బలమైన వ్యవస్థల నిర్మాణం అవసరం
- లాజిస్టిక్స్, కనెక్టివిటీతో పెట్టుబడుల ఆకర్షణ
- సమగ్రాభివృద్ధి, పేదరిక నిర్మూలన ప్రధాన లక్ష్యాలు
- అందుకే పీ4 వ్యవస్థను తీసుకొచ్చాం
- ఉద్యోగాలు, ఉపాధికి నైపుణ్యాలు అవసరం
- పరిశ్రమల భాగస్వామ్యంతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు
- వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి లోకేష్

7





## అమరావతి చట్టబద్ధతకు రంగం సిద్ధం

- ప్రక్రియ పూర్తి చేసే పనిలో కేంద్ర ప్రభుత్వం
- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో బిల్లుకు యోచన

ఏపీ రాజధానిగా అమరావతిని చట్టబద్ధంగా ప్రకటించేందుకు రంగం సిద్ధమైంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి అధికారికంగా వినతిపత్రం సమర్పించిన విషయం తెలిసిందే. ఈ విషయమై కేంద్రం ఇప్పటికే అన్ని మంత్రిత్వ శాఖల నుంచి అభిప్రా యాలు సేకరించి నీతి ఆయోగ్ అభిప్రాయాన్ని కూడా కోరినట్లు సమాచారం. ఈ ప్రక్రియ పూర్తయ్యాక పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి అమరావతిని రాజధానిగా చట్టబద్ధంగా ప్రకటించేందుకు కేంద్రం సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

## పర్యాటకానికి ఏపీ ద్వారాలు

- టూరిజం దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థనే మార్చేస్తుంది
- దావోస్‌లో తమారా లీజర్ సీఈవోతో సీఎం చంద్రబాబు

2



# పర్యాటకానికి ఏపీ అన్‌లాక్

- టూరిజం దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థనే మార్చేస్తుంది
- హోటల్ రంగంలో అపార అవకాశాలు
- ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పిస్తాం
- దావోస్‌లో తమారా లీజర్ సీఈవోతో సీఎం చంద్రబాబు
- విశాఖలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రానికి కాలిబో ఆసక్తి




దావోస్: రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటు కోసం ఏపీని అన్‌లాక్ చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఆతిథ్య రంగంలో అపారమైన అవకాశాలను వినియోగించు కోవాలని సీఎం పారిశ్రామికవేత్తలకు వివరించారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సు మూడో రోజు తమారా లీజర్ సీఈవో సృష్టి శిబులాల్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఆంధ్రప్ర దేశ్‌లో ప్రత్యేకించి ఆతిథ్యరంగంలో పెట్టుబడి అవకాశాలపై ముఖ్యమంత్రితో తమారా సంస్థ ప్రతినిధులు చర్చలు జరిపారు. రాష్ట్రంలోని ప్రకృతి అందాలు, పర్యాటక ప్రాంతాల గురించి వివ రించిన సీఎం హోటల్ రంగంలో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకాన్ని ప్రోత్సహించేలా ఇప్పటికే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా ఇచ్చామని వివరించారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి నదీ తీరంలో అద్భుతమైన టూరిజం కేంద్రాలు అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని స్పష్టం చేశారు. కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి లాంటి పర్యాటక ప్రాంతాల్లో ప్రాజె క్టులు ప్రారంభించే అంశాలపైనా సీఎం తమారా లీజర్ ప్రతినిధులతో చర్చించారు. ప్రస్తుతం ప్రతీ పర్యాటక ప్రాంతానికీ రోడ్లు, ఎయిర్‌పోర్టులు అందుబాటులో ఉన్నాయని..ఇప్పుడు ఏపీ అన్‌లాక్ అయిందని స్పష్టం చేశారు. టూరిజం దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మార్చేస్తుందని..ఉపాధి కల్పిస్తుందని అన్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ ప్రతీ జిల్లాలలోనూ అద్భుతమైన పర్యా టక కేంద్రాలున్నాయని వివరించారు. హోటల్ రంగానికి ఏపీలో ప్రోత్సాహం ఇస్తున్నామని తెలిపారు. ఏపీలో ప్రాజెక్టులు పెట్టేందు కు ప్రతిపాదనలతో వస్తే సహకరిస్తామని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన తమారా ప్రతినిధులు గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం పార్కులు ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్నామని ముఖ్య మంత్రికి తెలిపారు. విశాఖ సహా వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టే ప్రాజెక్టులు చేపట్టేందుకు కూడా ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడించారు. కమ్యూనిటీ ఫస్ట్ అనే నినాదంతో గిరిజన యువతకు నైపుణ్యాలు కల్పించేందుకు కూడా సిద్ధమని సీఎంకు వివరించారు.

### సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటుకు కాలిబో ఏఐ ఆసక్తి

ప్రపంచ ఆర్థిక సదస్సులో కాలిబో ఏఐ అకాడమీ వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రాజ్ వట్టికూటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అయ్యారు. ఆ సంస్థ సీఈవో స్కాట్ శాండ్స్చుఫెర్ కూడా ముఖ్యమంత్రితో జరిగిన భేటీకి హాజరయ్యారు. వట్టికూటి ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమరావతిలోని ఓ ప్రైవేటు యూనివర్సిటీలోని యువతకు ఇప్పటికే ఏఐ అకాడెమీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ ప్రారంభించినట్టు కాలిబో సంస్థ తెలియచేసింది. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో యువతకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌లో నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ప్రతిపాదించారు. విశాఖ మధురవాడలోని ఐటీ సెజ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు కాలిబో ఏఐ సంస్థను కోరారు. ఈ సమావేశంలో మంత్రులు టీజీ భరత్ హాజరయ్యారు.

## ఫిబ్రవరిలో ఆర్సెల్లార్ స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన

- సహకారంలో ఎక్కడా జాప్యం ఉండకూడదు
- అనుమతులపై కేంద్రంతో సంప్రదించండి
- ఆ బాధ్యత మంత్రులు లోకేష్, భరత్‌లదే
- అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు
- దావోస్‌లో లక్ష్మీ మిట్టల్‌తో భేటీ

దావోస్(స్విట్జర్లాండ్): అనకాపల్లి జిల్లాలో ఫిబ్రవరి 15 తర్వాత ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన సీఎం చంద్రబాబు మూడో రోజైన బుధవారం పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహించారు. దీంట్లో భాగంగా వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రాంగణంలోని ఏపీ లాంజ్‌లో ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఈ భేటీలో అనకాపల్లిలో ఏర్పాటు చేయబోయే స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై చర్చించారు. తొలిదశలో దాదాపు రూ.60 వేల కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయ నున్నారు. ఈ ప్లాంటుకు సంబంధించి రావాల్సిన అనుమతులపై సీఎం చంద్రబాబు మిట్టల్ సమక్షంలోనే అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఫిబ్రవరి 15 తర్వాత ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్ శంకుస్థాపన చేయబోతున్నాం. ఈలోగానే అనుమతులు, భూసేకరణ అంశాలు పూర్తి చేయాలి. సాధ్యమైనంత త్వరగా స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసుకుని ఉత్పత్తి ప్రారంభించాలి. ప్రభుత్వం నుంచి అనుమతులు, సహకారంలో ఎక్కడా జాప్యం ఉండకూడదు. అవసరమైతే ఢిల్లీ వెళ్లి కేంద్రం నుంచి త్వరితగతిన అన్ని అనుమతుల సాధించాలి. ఈ బాధ్యతలను మంత్రులు లోకేష్, టీజీ భరత్ తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

ప్లాంట్ ఏర్పాటు విషయంలో మంత్రి నారా లోకేష్ నుంచి చక్కటి సహకారం అందుతోందని ఈ సందర్భంగా ఆర్సెల్లార్ మిట్టల్ సంస్థ సీఈవో ఆదిత్య మిట్టల్ ప్రస్తావించారు. అనుమతులు సహా.. ప్లాంట్ ఏర్పాటుపై మంత్రి లోకేష్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారని సీఎం చంద్రబా బుతో ఆదిత్య మిట్టల్ తెలిపారు. ఇదే సందర్భంలో రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు, పరిశ్రమల ఏర్పాటుపై లక్ష్మీ మిట్టల్‌కు సీఎం చంద్రబాబు వివరించారు. ఈ భేటీలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఏపీలో దుబాయ్ ఫుడ్ క్లస్టర్




- ఉద్యాన, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతి
- పారిశ్రామిక పార్కులతో విస్తృత అవకాశాలు
- స్పేస్, డ్రోన్ సిటీల్లో భాగస్వామ్యం వహించాలి
- యూఏఈ మంత్రితో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చ

దావోస్(స్విట్జర్లాండ్): ఏపీ నుంచి ఉద్యాన, ఆక్వా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటును పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యూఏఈకి ప్రతిపాదించారు. దావోస్‌లో ఆ దేశ విదేశీ వాణిజ్య మంత్రి థాని బిన్ అహ్మద్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఏపీలో దుబాయ్ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు ప్రతిపాదనపై ఇరువురు నేతలు చర్చించారు. యూఏఈ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీలో విస్తృతంగా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నా యని సీఎం వివరించారు. అగ్రిటెక్, ఫుడ్ టెక్, ఆక్వా టెక్‌తో పాటు ఫుడ్ పార్కుల అభివృద్ధి, ఆహార భద్రతా చర్యల గురించి ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఆహార ఉత్పత్తులను వేగంగా రవాణా చేసేందుకు వీలుగా ఏపీలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్డు, రైలు నెట్వర్క్ విస్తృతంగా ఉందని యూఏఈ వాణిజ్య మంత్రికి వివరించారు. వీటితో పాటు జాతీయ పారిశ్రామిక కారిడార్లు కూడా రాష్ట్రంతో అనుసంధానమై ఉన్నాయని తెలిపారు.

యూఏఈకి చెందిన డీపీ వరల్డ్, షరాఫ్ గ్రూప్, ట్రాన్స్ వరల్డ్ , ఏడీ పోర్ట్స్, యాడ్ నాక్ లాంటి కంపెనీలు ఏపీలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని సీఎం కోరారు. పునరుత్పాదక ఇంధన రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ఏపీ పనిచేస్తోందని..యూఏఈకి చెందిన టాక్వా, మజ్దార్ లాంటి కంపెనీలతో పాటు ఏడీఐఏ, ముబాద్లా, ఏడీక్యూ లాంటి ఫండింగ్ సంస్థల ద్వారా పెట్టుబడులకు అవకా శాలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని స్పేస్, డ్రోన్ సిటీల్లో లోనూ యూఏఈ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించగా..దీనిపై యూఏఈ విదేశీ వాణిజ్య మంత్రి సాను కూలంగా స్పందించారు.

- ప్రకృతి సాగు చేద్దాం.. భూమిని బాగు చేద్దాం
- సేంద్రీయ సాగుతో ప్రజారోగ్యం- పర్యావరణానికి మేలు
- గ్లోబల్ మార్కెట్‌కు అనుగుణంగా సేద్యంతో ఉత్పత్తులు
- ప్రకృతి వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధి సాధ్యమే
- రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం చంద్రబాబు
- ప్రపంచ ఆర్థిక సదస్సులో రౌండ్ టేబుల్ సమావేశం

## ప్రపంచానికి నమూనాగా
# ఏపీ ప్రకృతి వ్యవసాయం



దావోస్(స్విట్జర్లాండ్): ప్రకృతి సాగు చేయాలని.. భూమిని బాగు చేసేలా వ్యవసాయం, ఆహార ఉత్పత్తులను పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ప్రకృతి సేద్యం, ప్రత్యామ్నాయ ఆహార పంటల ఉత్పత్తులపై హైలెవల్ మీటింగ్... అలాగే రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఏపీలో ప్రకృతి సేద్యానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. అలాగే గ్లోబల్ మార్కెట్‌లో నేచురల్ ఫుడ్ ప్రొడక్ట్స్‌కు ఉన్న డిమాండ్‌కు తగ్గట్టు రాష్ట్రం ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రకృతి ఆధారిత వ్యవసాయం చేసేందుకు పూర్తి స్థాయి సన్నద్ధంగా ఉంది. ప్రకృతి సేద్యం అనేది కేవలం ఒక వ్యవసాయ పద్ధతి మాత్రమే కాదు, వాతావరణ మార్పులను ఎదుర్కొనే ఒక శక్తివంతమైన ఆయుధం. రాష్ట్రంలో ఇప్పటికే 18 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ఎటువంటి ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ప్రకృతి సేద్యానికి సంబంధించి ప్రపంచానికే ఏపీని ఓ నమూనాగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధ చేస్తున్నాం. ఎరువుల వినియోగం.. రసాయనాల వినియోగంతో చేసే వ్యవసాయంతో పోలిస్తే, ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. రైతులకు మొదటి సంవత్సరం నుంచే అధిక నికర ఆదాయం లభిస్తోంది... రైతులు బలోపేతం కావడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ముఖ్యమంత్రి వివరించారు.


### పర్యావరణానికి మేలు చేసేలా.. గ్లోబల్ మార్కెట్‌కు తగ్గట్టుగా సేద్యం

ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమిలో కార్బన్ నిల్వ సామర్థ్యం పెరుగుతుంది.. అలాగే పర్యావరణానికి మేలు జరుగుతుంది. అలాగే నీటి వినియోగం తగ్గడంతో పాటు బయోడైవర్సిటీ పెరిగేలా చూసుకోవచ్చు. అలాగే భూసారం తగ్గకుండా భూమిని మరింత బలంగా పోషకాలు ఉండేలా చేసుకోవచ్చు. ఫార్మర్ టు ఫార్మర్ అనే పద్ధతిలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి గ్రామానికి చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇక ప్రకృతి సేద్యంలో అనుభవజ్ఞులైన రైతులు ఇతర రైతులకు శిక్షణ ఇచ్చేలా వ్యవస్థను రూపొందించాం. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్లలో ఉన్న డిమాండ్‌ను అందిపుచ్చుకోవడానికి వీలుగా సరైన మార్కెటింగ్ వ్యవస్థను, సర్టిఫికేషన్ ప్రక్రియను ప్రభుత్వం వేగవం తం చేస్తోంది. టెక్నాలజీని ఉపయోగించి రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నాం. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని, పర్యావరణాన్ని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం రైతులను సిద్ధం చేస్తోంది. అయితే ప్రకృతి సాగును ప్రోత్సహించేందుకు మెరుగైన పారిశ్రామిక పద్ధతులు, ఆర్థిక ప్రోత్సాహకాలు అవసరం. వ్యాపార సంస్థలు తమ ఆర్థిక లాభాల పరంగానే కాకుండా పర్యావరణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో ఉన్న డిమాండ్‌ను అంచనా వేసుకుంటూ అంతర్జాతీయంగా రాష్ట్ర ఉత్పత్తులను ఎగుమతులు చేసేలా భారీ ప్రణాళికలతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతోందని తెలిపారు. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణాన్ని కాపాడడంతో పాటు ఓ పెద్ద బిజినెస్ ఆపర్చునిటీగా నిరూపించే దిశగా ఏపీలోని రైతులను సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు.

# కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధ్యమని నమ్ముతా

- ఏపీని గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దుతున్నాం
- విశాఖకు గూగుల్.. అభివృద్ధిలో గొప్ప ముందడుగు
- టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా అమరావతి నిర్మాణం
- గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు నా ఆలోచన
- వేగవంతమైన నిర్ణయాలతో అంతర్జాతీయ గుర్తింపు
- ప్రపంచ పారిశ్రామిక రంగం చర్చించుకుంటోంది
- దావోస్‌లో మీడియాతో ఇష్టాగోష్ఠిలో సీఎం చంద్రబాబు

దావోస్/స్విట్జర్లాండ్(చైతన్యరథం): ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడో రోజు బిజీ బిజీగా గడిపారు. ఈ పర్యటనలో భాగంగా చంద్రబాబుతో వివిధ జాతీయ, అంతర్జా తీయ మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాష్ట్రం లో పారిశ్రామికాభివృద్ధి విషయంలో జరుగుతున్న పరిణామాలను, ప్రభుత్వ పాలసీలను వివరించారు. ప్రపంచ ఆర్థిక సదస్సు ద్వారా పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు వివిధ రంగాల్లో నూతన పరిణామాలను గమనించడానికి ఈ సదస్సు అద్భుతమైన వేదికగా ఉందన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను, ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్‌ను బ్రాండింగ్ చేసేందుకు వరల్డ్ ఎకనామిక్ ఫోరంను తాను ఉపయోగించుకున్నానని చెప్పారు. రాష్ట్రానికి బ్రాండింగ్ వస్తే పెట్టుబడులు వస్తాయని, దానివల్ల అభివృద్ధి జరుగుతుందని.. తద్వారా పేదలకు సంక్షేమం అందించవచ్చని సీఎం వివరించారు. నాడు సింగపూర్ మాజీ అధ్యక్షుడు లీ క్వాన్ యూ, మలేషియా మాజీ అధ్యక్షుడు మహతీర్ తనకు స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నా రు. తాను ఆశావాదినని, భారీ లక్ష్యాలు నిర్దేశించుకోవడం, వాటి కోసం నిరంతరం పనిచేయడం తనకు అలవాటని అన్నారు. ముందుచూపుతో వ్యవహరించి, వినూత్నంగా ఆలోచించి, చిత్తశుద్ధితో కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధ్యమని నమ్ముతానని సీఎం చెప్పారు. యువతకు ఇదే విషయాన్ని చెబుతూ ఆ దిశగా ప్రోత్స హిస్తున్నానని తెలిపారు.




### ఫ్రెండ్లీ గవర్నమెంట్..త్వరితగతిన అనుమతులు

తమది పరిశ్రమల ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని పేర్కొన్న ముఖ్య మంత్రి.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం ద్వారా త్వరితగతిన అనుమతులు ఇస్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు ఎస్క్రో ఖాతా ద్వారా ప్రోత్సా హకాలు ఇచ్చే విధానాన్ని అమలు చేస్తున్నామని, వాటి నుంచి పరిశ్రమల స్థాపన వరకు ప్రతి అంశాన్ని రియల్ టైమ్‌లో మానిట ర్ చేస్తున్నామని వివరించారు. పరిశ్రమలకు వేగంగా అనుమ తులు ఇవ్వడంతో పాటు ఉత్పత్తి వేగంగా జరిగేలా చర్యలు తీసు కుంటున్నామన్నారు. విశాఖపట్నానికి గూగుల్ కంపెనీ రావడం ఏపీ అభివృద్ధిలో గొప్ప ముందడుగుగా చంద్రబాబు అభివర్ణించా రు. ఏపీ ఐటీ మంత్రి లోకేశ్ ఈ విషయంలో చూపిన చొరవ, ఫాలో అప్ వల్లే ఆ పెట్టుబడి సాధించామని చెప్పారు. తమ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ పెట్టుబడిపై లోకేశ్ సంప్రదింపులు జరిపారని వివరించారు.

### సంస్కరణలను అందిపుచ్చుకుంటాం...

వ్యవసాయంలో టెక్నాలజీ వినియోగంతో పరిస్థితులు పూర్తిగా మారుతున్నాయని, రాష్ట్రంలో అగ్రిటెక్ విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ అమ్మోనియా గురించి అంతా చర్చిస్తున్న సమయంలోనే ఏపీలో ఉత్పత్తికి అడుగులు వేసి పరిశ్రమ నిర్మిస్తున్నామని చెప్పారు. విదేశాలకు గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి ఎగుమతి చేసేందుకు ఇప్పటికే ఒప్పందాలు జరిగాయని తెలిపారు. టెక్నాలజీ, టెలికాం, విద్యుత్, ఏవియేషన్, నేషనల్ హైవేస్ రంగాల్లో వచ్చిన సంస్కరణలతో దేశ దశ దిశ మారిపో యిందని తెలిపారు. 30 ఏళ్ల క్రితం దేశ అభివృద్ధిలో కీలక అడు గులు పడ్డాయని.. నేడు ప్రతి రంగంలో దేశం అద్భుత పురోగతి సాధిస్తోందని చెప్పారు. అప్పుడు.. ఇప్పుడు సంస్కరణలను అంది పుచ్చుకుంటున్నామని, ఆ సంస్కరణలే తమ రాష్ట్రంలోని యువత కు అవకాశాలు కల్పించాయని వివరించారు.

### టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా అమరావతి నిర్మాణం

రాజధాని నిర్మాణం ఒక అవకాశమని.. అద్భుతమైన ప్రణాళికతో రాజధాని నిర్మాణం జరుగుతోందని చెప్పారు చంద్రబాబు. అమరావతి భవిష్యత్ నగరంగా ఉంటుందని, టెక్నాలజీ, గ్రీన్-బ్లూ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నామని తెలిపారు. టూరిజం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, మా రాష్ట్రంలో అద్భుతమైన పర్యాటక ప్రాంతాలున్నాయని అన్నారు. ఏపీలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఏర్పాటు చేయాలనేది తన ఆలోచనగా పేర్కొన్నారు. ఏపీ అమలు చేస్తున్న విధానాలను, చేస్తున్న ఆలోచన లను, వేగంగా తీసుకుంటున్న నిర్ణయాలను జాతీయ, అంతర్జాతీ య స్థాయిలో గుర్తింపు లభిస్తోందని చెప్పారు. జాతీయ, అంతర్జా తీయ స్థాయిలో పారిశ్రామిక రంగం ఏపీ గురించి చర్చించుం టోందని తెలిపారు.

### భారత్‌కు అదనపు బలం అదే..

చైనా, జపాన్ సహా అనేక దేశాల్లో ఉన్న ఏజింగ్ సమస్య భారతదేశానికి లేదు.. సమర్థ మానవ వనరులు, టెక్నాలజీ ఇండి యా అదనపు బలమని తెలిపారు. ఒకప్పుడు భారత్ ఎలక్ట్రానిక్స్ వస్తువులను దిగుమతి చేసుకునేదని.. అలాంటి పరిస్థితి నుంచి ఆ రంగంలో ఎగుమతులు చేసే స్థాయికి చేరుకుందని చెప్పారు. గతంలో డబుల్ డిజిట్ గ్రోత్ అంటే నమ్మలేదని, ఇప్పుడు అదే నిజమైందని వ్యాఖ్యానించారు.

# ఏపీలో క్రీడల అభివృద్ధికి సహకారం అందించండి




- ఆర్గానిక్ ఫుడ్, ప్యాకేజింగ్ యూనిట్లు ఏర్పాటు చేయండి
- విద్యుత్ ప్రాజెక్టు విస్తరణ పనులను వేగవంతం చేయండి
- ఆర్‌పీ సంజీవ్ గోయెంకా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్‌తో లోకేష్ భేటీ

దావోస్ (స్విట్జర్లాండ్): ఆర్‌పీ సంజీవ్ గోయెంకా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ శశ్వత్ గోయెంకాతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో గోయెంకా గ్రూప్ తలపెట్టిన 349.8 మెగావాట్ల పూర్వా గ్రీన్/సీఈఎస్‌సీ పవన విద్యుత్ ప్రాజెక్టు విస్తరణ పనులను వేగవంతం చేయాలని కోరారు. ఏపీలో హైబ్రిడ్ పునరుత్పాదక విద్యుత్ (పవన, సౌర నిల్వ) అప్షన్లను అన్వేషించండి. పారిశ్రామిక క్లస్టర్లు (ఉక్కు, సిమెంట్, డేటా సెంటర్లు), పోర్ట్ పర్యావరణ వ్యవస్థలకు మద్దతు ఇవ్వడానికి విశ్వసనీయ గ్రీన్ ఎనర్జీతో ఇప్పటికే ఉన్న ఆమోదాలపై నిర్మాణాలు చేపట్టాలని కోరారు. ఆర్‌పీఎస్‌జీ స్పోర్ట్స్ ఫ్రాంచైజీలను (లక్నో సూపర్ జెయింట్స్, మోహన్ బగన్ ఎస్‌జీ) ఉపయోగించి, ఏపీ యూత్ టాలెంట్ పర్యావరణ వ్యవస్థను గ్రాస్ రూట్ స్థాయిలో క్రీడల అభివృద్ధికి సహకరించండి. పునరుత్పాదక ఇంధనం, డిజిటల్ సేవలు, అధునాతన కార్యకలాపాల కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను రూపొందించండి. స్థిరమైన టాలెంట్ పైప్‌లైన్‌ను నిర్మించడానికి ఫస్ట్ సోర్స్, స్థానిక సంస్థలను అనుసంధానిం చండి. పునరుత్పాదక పరికరాలు, కన్స్యూమర్ ప్రొడక్ట్స్, డిజిటల్ సేవల డెలివరీలకు సంబంధించిన లాజిస్టిక్స్, ఎగుమతుల కోసం ఏపీలోని పోర్ట్ మౌలిక సదుపాయాలను (విశాఖపట్నం, కృష్ణప ట్నం) ఉపయోగించుకోవాలని కోరారు.

### సముద్ర ఉత్పత్తుల యూనిట్లు నెలకొల్పండి

ఫుడ్ పార్కులు, పోర్ట్ నేతృత్వంలోని లాజిస్టిక్స్ మద్దతుతో దేశీ య వినియోగం, ఎగుమతి మార్కెట్ల కోసం జాతీయ, ప్రాంతీయ స్నాక్ ఉత్పత్తులను అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లోని గొప్ప పాక వారసత్వం (జబశ్రీఅఖుతీఎ ప్తవతీఙ్ఖుస్త్రవ), బలమైన వ్యవసా య స్థావరాన్ని (మిరపకాయలు, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు) ఉపయోగించుకోండి. ఎగుమతి ఆధారిత సముద్ర ఆహార ఉత్పత్తు ల ప్రాసెసింగ్, కోల్డ్-చైన్, పోర్ట్ మౌలిక సదుపాయాలతో అనుసం ధానించబడిన వాల్యూయాడెడ్ సముద్ర ఉత్పత్తి యూనిట్లను స్థాపించడానికి రాష్ట్రంలో పొడవైన తీరప్రాంతం, రొయ్యలు, చేపల ఉత్పత్తిలో నాయకత్వాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని ఆర్గానిక్ ఫార్మింగ్ సౌకర్యాలు, సర్టిఫైడ్ క్లస్టర్‌లను ఉపయోగించుకుని ప్రీమియం దేశీయ, అంతర్జాతీయ క్లీన్-లేబుల్ ఫుడ్ మార్కెట్‌లను లక్ష్యంగా చేసుకుని ఆర్గానిక్ ఫుడ్ ప్రాసెసింగ్, ప్యాకేజింగ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

### సానుకూలంగా స్పందించిన శశ్వత్ గోయెంకా

ఆంధ్రప్రదేశ్‌లోని విధాన ప్రోత్సాహకాలు, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తి, ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్‌లను ఉపయోగించుకుని మెగా ఫుడ్ పార్కుల్లో రెడీ టు ఈట్ మీల్స్, ఫ్రోజెన్ ఫుడ్స్, హెల్త్ అండ్ వెల్నెస్ ఉత్పత్తుల తయారీని అన్వేషించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆర్‌పీఎస్ జీ వైస్ ప్రెసిడెంట్ శశ్వత్ గోయెంకా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులు, ఐటీ/బీపీఎం, ఎఫ్ఎంసీజీ, రిటైల్, రియల్ రంగంలో, స్పోర్ట్ రంగాల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న తమ అనుబంధ సంస్థ పూర్వ గ్రీన్/సీఈఎస్‌సీ ఆంధ్రప్రదేశ్‌లో రూ.3,286 కోట్లతో 349.8 మెగా వాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును చేపట్టనుందని చెప్పా రు. తమ గ్రూప్‌నకు చెందిన ఫస్ట్ సోర్స్ సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థ గన్నవరం ఐటీ సెజ్‌లో బీపీఎం డెలివరీ సెంటర్ నిర్వహి స్తోందని తెలిపారు. ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని శశ్వత్ గోయెంకా పేర్కొన్నారు.

## విండ్ టర్బైన్ బ్లేడ్ యూనిట్ ఏర్పాటు చేయండి:

### వెస్టాస్ ప్రతినిధితో మంత్రి లోకేష్ భేటీ



డెన్మార్క్‌కు చెందిన ప్రపంచ ప్రఖ్యాత విండ్ ఎనర్జీ సంస్థ వెస్టాస్ గ్రూప్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మోర్టెన్ హోయ్ డైర్వోమ్‌తో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యా రు. కృష్ణపట్నం పోర్టు సమీపంలోని క్రిస్ సిటీ లేదా ఇఫ్కో సెజ్, కాకినాడ పోర్టు సమీపంలోని కేఎస్‌ఈజడ్‌లో భారీ విండ్ టర్బైన్ బ్లేడ్, నాసెల్లె యూనిట్ల ఆఫ్ షోర్ మ్యానుఫ్యాక్చరింగ్‌ను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించండి. నెల్లూరు సమీపంలో ఇప్పటికే సీమెన్స్ గమేశా టర్బైన్ బ్లేడ్ ఫ్యాక్టరీని ప్రారంభించింది. వెస్టాస్ సంస్థ ఏపీలో తమ యూనిట్ నెలకొల్పినట్లయితే అవసరమైన అనుబంధ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాల సహాయ, సహకారాలు అందిస్తుంది. పవన విద్యుత్ రంగ నైపుణ్య, వృత్తిపరమైన ఆవసరాలను తీర్చడానికి ఆంధ్రా యూనివర్సిటీ లేదా తిరుపతి ఐఐటీలో సెంటర్ ఫర్ విండ్ ఎనర్జీ ఏర్పాటులో భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. వెస్టాస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మోర్టెన్ హోయ్ డైర్వోమ్ స్పందిస్తూ.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తా మని చెప్పారు. వెస్టాస్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 88కి పైగా దేశాల్లో 197 గిగావాట్ల విండ్ ఎనర్జీ ప్రాజెక్టులను నిర్వహిస్తోంది. యూరప్, అమెరికా, ఆసియా-పసిఫిక్, ఇతర అభివృద్ధి చెందుతు న్న మార్కెట్లలో వెస్టాస్ గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్, టెక్నాలజీ, సర్వీస్ హబ్‌లను ఏర్పాటు చేసింది.

# అమరావతిపై అబద్ధాల దాడి చేయడమంటే..

- యువత భవిత.. రాష్ట్ర ప్రగతిపై దాడి చేయడమే
- ఎన్టీఆర్ విగ్రహంపై అబద్ధాలతో కుల చిచ్చుకు కుట్ర
- నాడు ట్యాంక్‌బండ్‌పై తెలుగు తేజాల విగ్రహాలు
- నేడు శాతవాహనుల నుంచి నేటి వరకు తెలుగు చరిత్ర మ్యూజియం
- గత చరిత్రను మరచేవారు భవిష్యత్తును నిర్మించలేరు
- తెలుగు మ్యూజియం పెద్ద టూరిస్ట్ అట్రాక్షన్‌గా నిలుస్తుంది
- స్టాచ్యూ ఆఫ్ శాక్రిఫైజ్‌గా పొట్టి శ్రీరాములు విగ్రహం
- స్టాచ్యూ ఆఫ్ తెలుగు ప్రైడ్‌గా ఎన్టీఆర్ విగ్రహం
- ఒక్క ఎన్టీఆర్ విగ్రహానికే ప్రభుత్వ నిధులు అనే సైకోల ప్రచారం పచ్చి అబద్ధం
- విరాళాలు.. పీపీపీ విధానంలో మ్యూజియం ఏర్పాటుకు ఆలోచనలు

నాడు ట్యాంక్‌బండ్‌పై తెలుగు తేజాల విగ్రహాలు ఏర్పాటు చేస్తుంటే జగన్ తండ్రి ముఠా అనుచిత వ్యాఖ్యలు చేశారు. హుసేన్ సాగర్‌లో బుద్ధ విగ్రహం ఏర్పాటు, లుంబినీ పార్కు ఏర్పాటు వల్ల అది నేడు పెద్ద టూరిస్టచవతీతీచట్రాక్షన్‌గా మారింది. ఉపాధి కల్పిస్తోంది. స్టాచ్యూ ఆఫ్ యూనిటీగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని గుజరాత్ ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

అది గుజరాత్ ప్రైడ్‌తోపాటు పెద్ద టూరిస్ట#errచట్రాక్షన్ అయింది. ఫ్యూచర్ దుబాయ్ మ్యూజియం టూరిస్ట్ అట్రాక్షన్ అయింది. దుబాయ్ ప్రభుత్వ ఆదాయంలో 40 శాతం టూరిజం ద్వారా వస్తోంది.

ప్రభుత్వ ఆదాయం పెంచుకోవడంతోపాటు తెలుగు వారి ఉజ్వల చరిత్రను ప్రపంచానికి, భావితరాలకు అందించాలనే సత్సంకల్పాన్ని వక్రీకరించి అబద్ధపు ప్రచారం చేయడం సైకోతత్వం కాక మరేమిటి? స్వార్థ రాజకీయం కోసం త్యాగనిరతుల విగ్రహాలపై కులచిచ్చు రెచ్చగొట్టే సైకో ముఠా చేష్టల్ని, వికృత రాతల్ని తెలుగు బిడ్డలు తిప్పికొడతారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 సాధించుకుంటారు.. 2047 నాటికి ప్రతి కుటుంబం తలసరి ఆదాయం రూ.55 లక్షలకు పెంచుకుంటారు.

# సత్వర స్పందనతో విపత్తుల నివారణ



- యంత్రాంగం స్పందించిన తీరే నిదర్శనం
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

ఒంగోలు(చైతన్యరథం): సమన్వయం, సత్వర స్పందనతో ఎలాంటి సమస్యనైనా సమర్థంగా ఎదుర్కోవచ్చని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి చెప్పారు. మొంథా తుఫాన్ సమయంలో ప్రాణనష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం స్పందించిన తీరే దీనికి నిదర్శనమన్నారు. ఈ తుఫాన్ సమయంలో ఎదురైన పరిస్థితులను, వాటిని అధిగమిం చిన అనుభవాలను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు డాక్యుమెంటేషన్ చేయించారు. ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దనరావు, బి.ఎన్. విజయకుమార్‌తో కలసి బుధవారం ప్రకాశం భవనంలో మంత్రి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ విపత్తులను ఎదుర్కొనేం దుకు తన అనుభవంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గించుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రస్థాయి నుంచి దిశ నిర్దేశం చేశారన్నారు. రాష్ట్రస్థాయి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో కలెక్టర్ నేతృత్వంలో అధికార యంత్రాంగం సమన్వ యంతో స్పందించిందని మంత్రి అభినందించారు. ఈ తుఫాన్ సమయంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ఆస్తి నష్టాన్ని కూడా సాధ్యమైనంతవరకు అధికారులు తగ్గించగలిగారని కొని యాడారు. విద్యుత్ సరఫరా,ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రోడ్లపై కూలిన చెట్లను గంటల వ్యవధిలోనే తొలగించి సమస్యను పరిష్కరించారని మంత్రి చెప్పారు. అధికంగా వచ్చిన నీటిని చెరువులను నింపేందుకు మళ్లించడం ద్వారావాటర్‌మేనేజ్‌మెంట్ కూడా అద్భుతంగా చేశారనిగుర్తుచేశారు. జిల్లా చరిత్రలోనే కనీవినీ ఎరుగని స్థాయిలో విరుచుకుపడిన తుఫాన్‌ను సమర్థంగా ఎదుర్కొ న్న అనుభవాలను పుస్తక రూపంలో అందుబాటులో ఉంచడం ద్వారా భావితరాలకు ఒక మార్గ నిర్దేశంగా ఉంటుందని చెప్పారు.

# నైపుణ్య యువత కూటమి ప్రభుత్వ లక్ష్యం

- విద్యారంగంలో సంస్కరణలతో సమూల మార్పులు
- నైపుణ్యం, కౌశలంలో 4 లక్షల మందికి శిక్షణ
- ఆర్థిక వ్యవస్థ వృద్ధికి మహిళలు, యువతే చోదక శక్తులు
- యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరంలో లోకేష్
- దేశ సాంకేతిక పురోగతి, సామాజిక సమానత్వంపై చర్చ




దావోస్(స్విట్జర్లాండ్): నైపుణ్యం కలిగిన యువతను తయారు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. దావోస్‌లో యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరం(ఖూ×ూాఖీ), వరల్డ్ ఉమెన్ ఫౌండేషన్(ఔఔఖీ) ఆధ్వర్యంలో దేశ సాంకేతిక పురోగతి, సామాజిక సమానత్వం(విద్య, మహిళా సాధికారత, వనరుల పంపిణీ) (×అఎఖు జునఖుశ్రీ‌ప్ఎ వీశీశీఅంష్ట్రశీ) అంశంపై జరిగిన చర్చలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏపీలో భవిష్యత్ అవసరాలకు తగ్గ నైపుణ్యం కలిగిన యువతను తయారుచేయడమే ప్రభుత్వం ప్రధాన లక్ష్యం. తద్వారా ఉద్యోగాల కల్పన, పోటీతత్వం, జీడీపీ వృద్ధికి దోహదపడుతుంది. రాబోయే సాంకేతిక మార్పులకు అనుగుణంగా యువతలో నైపుణ్యాలను పెంపొందించాల్సిన అవస రం ఉంది. అప్పుడే అత్యధిక జనాభా గల భారతదేశం ప్రయోజనం పొందగలుగుతుంది. భవిష్యత్ మార్పులను ముందుగానే గుర్తించి ఏపీలో అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాం. ఈ మేరకు ఉపాధి, ఆవిష్కరణల ఫలితాలను లక్ష్యంగా చేసుకుని సమన్వ యంతో విద్య, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ మౌలిక వసతుల రంగాల్లో సంస్కరణలు తీసుకురావడం జరిగింది. ఆశయం అవకాశాన్ని కలిసే దశ నైపుణ్యాభివృద్ధే కాబట్టి మేం మొదట స్కిల్లింగ్‌తో ప్రారంభించాం.

## నైపుణ్యం, కౌశలంలో 4 లక్షల మంది యువత, మహిళలకు శిక్షణ

'నైపుణ్యం' దేశంలోనే అత్యంత సమగ్ర ఏఐ ఆధారిత నైపుణ్యాభివృద్ధి, ఉపాధి వేదికలలో ఒకటి. ఇది శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాలు, సర్టిఫికేషన్లు, నియామకాలు, పరిశ్రమల తక్షణ అవసరాలను ట్రాక్ చేస్తుంది. నిరుద్యోగ యువత కోసం ప్రారంభించిన 'కౌశలం' కార్యక్రమం ద్వారా విద్యార్థులు, గ్రామీణ యువత కోసం డిమాండ్ ఆధారిత నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించడం జరిగింది. తద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పన జరుగుతుంది. ఈ రెండు కార్యక్రమాల ద్వారా ఇప్పటివరకు 4 లక్షల మందికి పైగా యువత, మహిళలకు నైపుణ్య శిక్షణ అందివ్వడం జరిగింది.

## విద్యారంగంలో సంస్కరణల ద్వారా సమూల మార్పులు

విద్యా సంస్కరణలు పునాది వంటివి. అందుకే మేం కేవలం సిలబస్‌లనే కాదు, నేర్చుకునే విధానాన్నే సంస్కరిస్తున్నాం. 45కు పైగా విద్యా యాప్‌లను ఒకే డిజిటల్ వేదికగా ఏకీకృతం చేసి.. ఉపాధ్యాయులు, విద్యార్థులు, నిర్వాహకులను అనుసంధానించాం. భవిష్యత్తు నైపుణ్యాలు అందరికీ అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ, రోబోటిక్స్, స్టెమ్‌ను ప్రవేశపెడుతున్నాం. అమెరికా, యూకే, యూరప్, సింగపూర్, ఆస్ట్రేలియాలోని విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యాల ద్వారా గ్లోబల్ ఎక్స్‌పోజర్‌ను నిర్మిస్తు న్నాం. ఒరాకిల్, సామ్‌సంగ్, సిస్కో, ష్నైడర్ ఎలక్ట్రిక్ వంటి సంస్థలతో భాగస్వామ్యం ద్వారా పరిశ్రమకు అనుగుణమైన సర్టిఫికేషన్లను అందిస్తున్నాం. ఒరాకిల్ భాగస్వామ్యం ద్వారా ఇప్పటికే దాదాపు నాలుగు లక్షల మంది విద్యార్థులు గ్లోబల్ స్టాండర్డ్ ఏఐ, క్లౌడ్, డేటా సైన్స్ విద్యను అభ్యసిస్తున్నారు.

## ఏపీలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సెంటర్

సరైన విధానాలు, పాలన, సాంకేతిక మౌలిక వసతులు రూపొందిస్తే.. సమగ్రత, సహనశీలత, స్థిరత్వం వంటి లక్ష్యాలను సాధించ గలుగుతాం. అన్ని రంగాల్లో ఇప్పుడు నిర్ణయాలను పేపర్ వర్క్ కాదు, డేటానే నడిపిస్తోంది. రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ ద్వారా సమస్యలకు ప్రతిస్పందించడమే కాకుండా ముందుగానే పరిష్కరించగలుగుతున్నాం. విపత్తు నిర్వహణలో, తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో ప్రాణనష్టాన్ని నివారించేందుకు ఆర్టీజీఎస్ తోడ్పాటు అందించింది. మరోవైపు నాలుగో తరం పారిశ్రామిక విప్లవం కోసం ఏపీలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం సెంటర్‌ను ప్రారంభించడం జరిగింది. తద్వారా ఏపీ కేవలం సాంకేతికతను ఉపయోగించుకునే రాష్ట్రం గా కాకుండా సాంకేతిక విధానాలను రూపొందించే దేశాల సరసన నిలవనుంది.

అభివృద్ధి వికేంద్రీకరణకు సాంకేతికత దోహదప డుతుంది. టైర్-2, టైర్-3 పట్టణాల్లో స్టార్టప్‌లను శక్తివంతం చేస్తోంది. ఏఐ సిటీ, డ్రోన్ సిటీలు సమగ్ర ఆవిష్కరణ ఎకోసిస్టమ్‌లుగా అభివృద్ధి చెందుతున్నాయి. సైబర్ భద్రత, సహనశీలత, ఎథికల్ ఏఐ.. మా పాలన రూపకల్పనల్లో నిక్షిప్తమై ఉన్నాయి. పెట్టుబడి దారుల కు ఇది దీర్ఘకాలిక స్థిరత్వం, అంచనా వేయగలిగే విధానం, సంస్థాగత పరిపక్వతను సూచిస్తుంది.

## స్టార్టప్‌లకు ఊతమిచ్చేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

యువ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లకు ఊతమిచ్చేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పనిచేస్తోంది. వ్యాపారాలకు విధాన స్థిరత్వం, వేగం, స్పష్టత అవసరం. ప్రభుత్వం అవి అందించాలి. ప్రైవేట్ మూలధనం, నైపుణ్యాలను వినియోగించడం ద్వారా ఫలితాలు చూపే సమయాన్ని తగ్గించి నాణ్యతను మెరుగుపరుస్తున్నాం. రూ.1.16 లక్షల కోట్ల విలువైన 270 ప్రాజెక్టులతో ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోనే అతిపెద్ద పీపీపీ పైప్‌లైన్‌కు నాయకత్వం వహిస్తోంది. ఇది రాష్ట్ర పాలనా సామర్థ్యంపై పెట్టుబడిదారుల బలమైన నమ్మకానికి నిదర్శనం. పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నాం.

## ఆర్థిక వ్యవస్థ వృద్ధికి మహిళలు, యువతే చోదక శక్తులు

ఆర్థిక వ్యవస్థలో మార్పు, వృద్ధికి మహిళలు, యువతే చోదక శక్తులు. మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తోంది. లీప్ ద్వారా ప్రతి ఇంట్లో ఒక మహిళా వ్యాపారవేత్త ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. జాతీయ పట్టణ జీవనోపాధి మిష న్ కింద పట్టణ పేదరికం, అస్థిరతను తగ్గించేందుకు మహిళా స్వయం సహాయక సంఘాలకు విస్తృతస్థాయిలో రుణ సహాయక వ్యవస్థను నిర్మించడం జరిగింది. ఇది ఆర్థిక స్వావలంబన, వ్యాపార వృద్ధి, జీవన భద్రతను బలోపేతం చేస్తుంది. మహిళలు, యువత కలిసి రాష్ట్ర భవిష్యత్ కార్మికశక్తిగా నిలుస్తున్నారు.

## 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

పాలనలోనూ అనేక మార్పులు తీసుకువచ్చాం. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 36 విభాగాల్లో 700కు పైగా సేవలను అందించడం జరుగుతోంది. వాట్సాప్ గవర్నెన్స్ బెస్ట్ ప్రాక్టీసెస్‌గా కేంద్ర ప్రభుత్వం సైతం గుర్తించింది. ఫిన్‌టెక్ వ్యాలీ విశాఖపట్నం.. రీజనల్ ఎకోసిస్టమ్‌ను గ్లోబల్ ఫిన్‌టెక్, డిజిటల్ మార్కెట్లతో అనుసంధానిస్తోంది. 2047 నాటికి ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందుకు డీప్ టెక్, లాజిస్టిక్స్, పునరుత్పాదక శక్తి, సుస్థిరత దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ ఉమెన్ ఫౌండేషన్ సీఈవో రూపదాష్, యూఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గౌరవ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.




దావోస్ లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి నారా లోకేష్.




దావోస్‌లో మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి నారా లోకేష్.

# ఏపీ లిక్కర్ కేసు.. సుప్రీంకోర్టులో నిందితులకు ఎదురుదెబ్బ

న్యూఢిలీ: ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో నిందితు లకు సుప్రీంకోర్టులో గట్టి షాక్ తగిలింది. ట్రయల్ కోర్టు మంజూ రు చేసిన డీఫాల్ట్ బెయిల్‌ను రద్దుచేస్తూ.. హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సుప్రీం న్యాయస్థానం సమర్థించింది. నిందితులు దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ, రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని స్పష్టం చేసింది. ఈ కేసు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. నిందితులు కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయరెడ్డి, బాలాజీ గోవిందప్ప హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు ఇచ్చిన తీర్పులో తాము జోక్యం చేసుకోలేమని ఈ మేరకు ధర్మాసనం స్పష్టం చేసింది. నిందితులు తమకు బెయిల్ కావాలంటే సంబంధిత ట్రయల్ కోర్టులోనే రెగ్యులర్ బెయిల్ పిటిషన్ వేసుకోవాలని ఆదేశించింది. అయితే.. ఈ కేసులో నిందితులకు తక్షణమే అరెస్ట్ ముప్పు లేకుండా కొంత ఉపశమనం కలిగించింది. గతంలో (నవంబర్ 26న) సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర రక్షణ ఉత్తర్వులు ప్రస్తుతం కొనసాగుతాయని తెలిపిం ది. ఒకవేళ ట్రయల్ కోర్టులో బెయిల్ రాకపోతే.. తిరిగి హైకోర్టు ను ఆశ్రయించేందుకు వీలుగా నిందితులకు నాలుగు వారాల పాటు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అంటే వచ్చే నెలరోజుల వరకు వారికి అరెస్ట్ నుంచి రక్షణ ఉంటుంది.

## అసలు వివాదం ఏమిటి?

ఏపీ లిక్కర్ కేసులో దర్యాప్తు సంస్థలు సకాలంలో ఛార్జ్?షీట్ దాఖలు చేయలేదని పేర్కొంటూ ట్రయల్ కోర్టు నిందితులకు 'డీఫాల్ట్ బెయిల్' మంజూరు



చేసింది. అయితే.. దీనిపై ఏపీ ప్రభు త్వం(సిట్) హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని హైకోర్టు ఆ డీఫాల్ట్ బెయిల్?ను రద్దు చేసింది. నిందితులు దీనిని సవాల్ చేసినప్పటికీ.. సుప్రీంకోర్టు, హైకోర్టు నిర్ణయమే సరైనదని అభిప్రాయపడింది.

చైతన్యరథం

# గ్రీన్ అమ్మోనియా తయారీలో పెట్టుబడులు పెట్టండి

## జెరా గ్లోబల్ సీఈవో కానితో భేటీలో లోకేష్




దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): జపాన్‌కు చెందిన ప్రముఖ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ జెరా గ్లోబల్ సీఈవో యుకియో కానితో మంత్రి నారా లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యారు. జపాన్, ఇతర ఆసియా మార్కెట్లకులో కార్బన్ అమ్మోనియాను సరఫరా చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లోని మూల పేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగిం చుకుని సమీపంలోని గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టు బడులు పెట్టాలని కోరారు. పారిశ్రామిక వినియోగదారులకు దృఢమైన క్లీన్ ఎనర్జీ (భవిష్యత్తులో సంభావ్యంగా అమ్మోనియా ఎనేబుల్ చేయబడిన) సరఫరా చేయడానికి రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని కోరారు. విశాఖ పట్నం, కాకినాడ, కృష్ణపట్నం వంటి ఓడరేవుల నేతృత్వంలోని పారిశ్రామిక నోడ్‌లు పునరుత్పాదక ఇంధన వనరులు, ఎల్ఎన్‌జీలో కార్బన్ అమ్మోనియా మౌలిక సదుపాయాలు, తయారీని సహ-స్థాపనకు అనుమతి స్తాయి..ఇక్కడ జెరా యాంకర్ పరిశ్రమల కోసం ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ ప్లాట్ ఫారమ్‌లను రూపొందించే అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. గ్రిడ్ విశ్వసనీ యతను కొనసాగిస్తూనే ఆంధ్రప్రదేశ్‌లో ఉద్గారాలను తగ్గించడం లో సహాయపడటానికి, కాలక్రమేణా అమ్మోనియా కో ఫైరింగ్‌ను పరీక్షించడానికి, థర్మల్ ప్లాంట్లలో పైలెట్ ప్రాజెక్టులను అంచనా వేయడం, రూపొందించడంలో ఏపీ జెన్కో, ఎన్‌టీపీసీ వంటి సంస్థలతో భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. యుకియో కాని మాట్లాడుతూ జపాన్ భవిష్యత్తు క్లీన్ ఇంధన దిగుమతులకు మద్దతు ఇవ్వడానికి భారతదేశంలో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్లను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రెన్యూ ఎనర్జీ గ్లోబల్‌తో భాగస్వామ్యం ద్వారా యుటిలిటీ-స్కేల్ పునరు త్పాదక శక్తి తయారీలో భాగస్వామ్యం వహిస్తున్న ట్లు చెప్పారు. పునరుత్పాదక శక్తితో పాటు ఎల్ఎన్‌జీ ఆధారిత విద్యుత్ పరి వర్తన, గ్రిడ్-బ్యాలెన్సింగ్ పరిష్కారాలపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని యుకియో కాని పేర్కొన్నారు.

# టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయండి


## జెరోధా ఫౌండర్ నిఖిల్ కామత్‌తో సమావేశం



దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ జెరోధా ఫౌండర్ నిఖిల్ కామత్‌తో మంత్రి నారా లోకేష్ దావోస్‌లో సమావేశమ య్యారు. ప్లాట్ ఫామ్ ఇంజనీరింగ్, బ్యాకెండ్ సిస్టమ్స్, ట్రేడింగ్ అల్గోరిథం లు, డేటా అనలిటిక్స్, ఫిన్‌టెక్ ఆర్అండ్‌డీపై దృష్టి సారిస్తూ విశాఖ పట్నంలో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను నెలకొల్పాలని, ఫిన్‌టెక్ స్టార్టప్‌లను ప్రోత్సహించడం, రాష్ట్ర ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ ఎకో సిస్టమ్‌ను బలోపేతం చేయడానికి లీడ్ మెంటర్‌గా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో భాగస్వామ్యం వహించాలని కోరారు. భారతదేశంలో మొట్టమొదటిగా మల్టిపుల్ డెలివరీ ఛానెళ్ల ద్వారా పాఠశాల నుంచి కళాశాల స్థాయి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఫైనాన్సి యల్ లిటరసీ కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేయడానికి ప్రభుత్వంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జెరోధా ఫౌండర్ నిఖిల్ కామత్ సానుకూలంగా స్పందిస్తూ ఏపీ ప్రభుత్వ ప్రతిపాద నలను పరిశీలిస్తామని తెలిపారు.

# విశాఖలో స్కేల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

## ఎండీ ట్రెవర్ థాంప్సన్‌ను కోరిన లోకేష్




దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): స్కేల్ ఏఐ గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్ ట్రెవర్ థాంప్సన్‌తోనూ మంత్రి నారా లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యారు. స్కేల్ ఏఐ భాగ స్వామ్యంతో ఆర్‌టీఐహెచ్‌లో ఏఐ భద్రత, ఎవాల్యుయేషన్/ గవర్నె న్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడంలో చేయూత అందించాలని కోరారు. పబ్లిక్ డేటాసెట్‌లు, ప్రభుత్వ ఏఐ అప్లికేషన్‌ల కోసం ఎల్ఎల్ ఎం బెంచ్ మార్కింగ్, రెడ్-టీమింగ్, ఏఐ గవర్నెన్స్‌పై దృష్టి సారించడానికి స్కేల్ ఏఐ సీల్ ప్లాట్‌ఫామ్‌ను అందించండి. విశా ఖపట్నంలో స్కేల్ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయండి. అప్లైడ్ ఏఐ డెలివరీ, అడ్వాన్స్‌డ్ టాలెంట్ డెవలప్‌మెంట్, విద్యా సహకారాన్ని సమగ్రపరచడంలో సహకారం అందించండి. రాష్ట్రంలో ఏఐ లిటరసీ, జియోస్పేషియల్ ఏఐ, కంప్యూటర్-విజన్ టాలెంట్ పైప్‌లైన్‌లను ప్రోత్సహించేందుకు భాగస్వామ్యం వహించాలని విజ్ఞప్తి చేశారు. ట్రెవర్ థాంప్సన్ స్పందిస్తూ ప్రపంచంలో అతి ముఖ్యమైన నిర్ణయాల కోసం నమ్మకమైన ఏఐ వ్యవస్థలను అభివృద్ధి చేయడమే మా లక్ష్యం. ఏఐ డేటా మౌలిక సదుపాయాలు, మోడల్ ఎవాల్యుయేషన్, అప్లైడ్ ఏఐ సాఫ్ట్‌వేర్‌పై దృష్టి సారిస్తు న్నట్లు చెప్పారు. స్కేల్ ఏఐ ప్రధానంగా అమెరికా నుంచి అంతర్జాతీయంగా ప్రభుత్వ సంస్థలు, వ్యాపార సంస్థల క్లయింట్లతో కార్యకలాపాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఎంటర్‌ప్రైజ్/గవర్నమెంట్ ఏఐ అడాప్షన్, పబ్లిక్ సెక్టార్/ఏఐ సేఫ్టీ, ఎకోసిస్టమ్ పార్టనర్ షిప్‌లపై తాము సేవలందిస్తున్నట్లు చెప్పారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు. శాన్ ఫ్రాన్సిస్కో(యూఎస్ఏ) కేంద్రంగా పనిచేస్తున్న స్కేల్ ఏఐ సంస్థ 29 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ కలిగి ఉంది. యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్, యూఎస్ ఆర్మీ, ఇతర ఫెడరల్ ఏజన్సీలకు స్కేల్ ఏఐ సేవలు అందిస్తోంది. స్కేల్ ఏఐ కస్టమర్లలో అంతర్జాతీయంగా పేరొందిన మెటా, మైక్రోసాఫ్ట్, ఓపెన్ ఏఐ, గూగుల్, ఎన్ విడియా వంటి టెక్ సంస్థలు, ఏఐ ల్యాబ్‌లు ఉన్నాయి. ఆటోమోటివ్, టెక్, లాజిస్టిక్స్, ఆర్థిక సేవల రంగాల్లోని ఫార్చ్యూన్ 500 సంస్థలకు స్కేల్ ఏఐ సేవలు అందిస్తోంది.

# మెటా వైస్ ప్రెసిడెంట్‌తో భేటీ

## విశాఖలో స్కేలబుల్ డేటా సెంటర్‌కు విజ్ఞప్తి

దావోస్/స్విట్జర్లాండ్ (చైతన్యరథం): మెటా వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ పాలసీ హెడ్ కెల్విన్ మార్టిన్‌తో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ మెటా ప్రపంచ మౌలిక సదుపాయాల అవసరాలు, ఏపీ డిజిటల్ పర్యావరణ వ్యవ స్థకు అనుగుణంగా విశాఖపట్నంలో స్కేలబుల్ డేటా-సెంటర్ సామర్థ్య అభివృద్ధికి చొరవచూపండి. ఇమ్మెన్సివ్ టెక్నాలజీస్, ఏఐ, నెక్స్ట్ జెన్ డిజిటల్ ఉత్పత్తుల్లో స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం చేయడంపై దృష్టిసారించిన రియాలిటీ ల్యాబ్‌ల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను స్థాపించడానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్)తో భాగస్వామ్యం వహించాలని కోరారు. వాట్సాప్ ఆధారి త డిజిటల్ గవర్నెన్స్, పౌరసేవల కోసం నిర్మాణాత్మక వినియోగ కేసులను విస్తరించడం, ఫిర్యాదుల పరిష్కారం, అధికారిక రాష్ట్ర కమ్యూనికేషన్‌లపై సహకారాన్ని బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశా రు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై కెల్విన్ మార్టిన్ సానుకూలంగా స్పందించారు. సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.



# వసంతరాయలు కుటుంబానికి పవన్ పరామర్శ

- **విషాదంలోనూ అవయవదానం చేశారని ప్రశంసలు**
- **రూ.5 లక్షల బీమా చెక్కు అందజేత**

విజయవాడ(చైతన్యరథం): పార్టీ కోసం కష్టపడిన ప్రతిఒక్కరికీ అండగా నిలుస్తాం. కష్టంలో వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం పెడన నియోజకవర్గం, కృత్తివెన్ను మండల పరిధిలోని పెదచందాల గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు చందు వీర వెంకట వసంతరాయలు కుటుంబాన్ని పరామర్శించారు. గత ఏడాది జూలైలో వసంతరాయలు బ్రెయిన్ డెడ్ కాగా అవయవదానానికి కుటుంబసభ్యులు ముందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న పవన్‌కళ్యాణ్ ఆ కుటుంబాన్ని బుధవారం ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను ఓదార్చారు. కుటుంబ స్థితిగతులపై ఆరా తీశారు. తండ్రి మరణానంతరం ఉద్యోగం వదిలి కుటుంబ బాధ్యతలు చూసుకుంటున్న సీతారామరాజుని అభినందించి, అతని వివరాలు తెలుసుకున్నారు. కుమార్తె జాహ్నవికి వినికిడి లోపం, మాటలు రావని తెలుసుకుని టీటీడీ శ్రవణం ప్రాజెక్టు ద్వారా సాయం చేయాలని అధికారులకు సూచించారు. సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ స్కీం కింద ఉపాధి కల్పించే ఏర్పాటు చేయాలన్నారు. మీ కష్టంలో మేము తోడుంటామంటూ భరోసా ఇచ్చారు. జనసేన క్రియాశీలక సభ్యులకు ఇచ్చే రూ.5 లక్షల బీమా చెక్కుని కుటుంబసభ్యులకు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వసంత రాయలు కుటుంబం అవయవదానం కదిలించిందని తెలిపారు. ఆయన వెంట పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ప్రభుత్వ విప్ బొమ్మడి నాయకర్, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు, జనసేన ఎన్టీఆర్, కృష్ణా, జిల్లాల అధ్యక్షులు సామినేని ఉదయభాను, బండ్రెడ్డి రామకృష్ణ, నియోజకవర్గాల పీఓసీలు పాల్గొన్నారు.



చైతన్యరథం

# భవిష్యత్ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటాం

- బలమైన వ్యవస్థల నిర్మాణం అవసరం
- లాజిస్టిక్స్, కనెక్టివిటీతో పెట్టుబడుల ఆకర్షణ
- సమగ్రాభివృద్ధి, పేదరిక నిర్మూలన ప్రధాన లక్ష్యాలు
- అందుకే పీ4 వ్యవస్థను తీసుకొచ్చాం
- ఉద్యోగాలు, ఉపాధికి నైపుణ్యాలు అవసరం
- పరిశ్రమల భాగస్వామ్యంతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు
- వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి లోకేష్

దావోస్ (స్విట్జర్లాండ్): ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయాల్లో వస్తున్న మార్పులు సప్లయ్ చైన్‌ను విచ్ఛిన్నం చేస్తూ వాతా వరణం, నీరు, ఆహార వ్యవస్థలకు అంతరాయం కలిగిస్తున్నాయి.. మరోవైపు కృత్రిమ మేధ సమాజం స్వీకరించగల దానికంటే వేగంగా పని విధానాన్ని పునర్నిర్మిస్తోంది.. ఈ పరిస్థితుల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఏకకాలంలో సామాజిక శ్రేయస్సు, సుస్థిరతలను బ్యాలెన్స్ చేయడం సంక్లిష్టంగా మారిందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. దావోస్ వరల్డ్ఎకనమిక్ ఫోరమ్ కాంగ్రెస్ సెషన్‌లో "భవిష్యత్ సవాళ్లు, అవకాశాలను ప్రభుత్వాలు ఎలా ఆవిష్కరించాలి? (Horizon scan: how can governments innovate?)" అనే అంశంపై జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. సదస్సులో లోకేష్ మాట్లాడుతూ భవిష్యత్ సవాళ్లను అంచనా వేస్తూ కొత్త అవకాశాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించి, పెట్టుబడిదారు లకు భరోసా కల్పిస్తూ స్థిరమైన అభివృద్ధిని అందించే వ్యవస్థలను నిర్మించుకోవడం అత్యవసరమని తెలిపారు.

## సమగ్రాభివృద్ధి, పేదరిక నిర్మూలన ప్రధాన లక్ష్యాలు

సమగ్రాభివృద్ధి, పేదరికనిర్మూలన మారాష్ట్ర ప్రధాన లక్ష్యాలు. సమాన అవకాశాలలేమి, నైపుణ్యాల లోటు, గ్రామ-నగర, డిజిటల్, ఆర్థిక, లింగ అసమానతలు కలిసి పేదలను మరింత పేదరికం అంచులకు నెడుతున్నాయి. 2025 గ్లోబల్ ఎంపీఐ ప్రకారం భారతదేశంలో దాదాపు 99% పేదలు వాతావరణ ప్రమాద ప్రాంతాల్లో నివసిస్తూ, తీవ్రమైన ఉష్ణోగ్రతలు, వరదలు, కాలుష్యం వంటి బహుళ కష్టాలను ఎదుర్కొంటున్నారు. సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (ఎస్‌డీజీఎస్), విజన్ ఇండియాఏ2047 వంటి జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా, అన్ని రాష్ట్ర ముఖ్యమంత్రులు ఉన్న నేషనల్ గవర్నింగ్ కౌన్సిల్ ద్వారా దేశ-రాష్ట్ర ప్రాధాన్యతలను సమన్వయం చేస్తున్నాం. సహకార ఫెడరలిజం భావనలో భాగంగా, మేము పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్‌నర్‌షిప్) మోడల్‌ను అవలంబించి టాప్ 10% ధనికులను బాటమ్ 20% అత్యంత పేద కుటుంబాలతో లింక్ చేసి కుటుంబ ప్రాతిపదికన పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చే వ్యవస్థను సిద్ధం చేశాం. గ్రామీణ పేదరిక నిర్మూలన సమితి (SERP), మునిసిపల్ పేదరిక నిర్మూలన మిషన్ (MEPMA)లను "ఒక కుటుంబం - ఒక వ్యాపారవేత్త" దృక్పథంతో ఏకీకృతం చేసి ప్రతి కుటుంబం నుంచి ఒక ఔత్సాహికుని తయారు చేసి ఆ కుటుంబాన్ని పేదరికం నుంచి బయటకు తేవడంలో మేము దృష్టి పెట్టామని తెలిపారు.

## పీఎం గతిశక్తి, జాతీయ లాజిస్టిక్స్ పాలసీతో సంస్కరణలు

ఓడరేవులు, బ్రాడ్‌బ్యాండ్, విద్యుత్, లాజిస్టిక్స్ వంటి స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, గ్లోబల్ కనెక్టివిటీ లేని ప్రాంతాలు గ్లోబల్ ఆర్థిక వ్యవస్థతో పోటీపడలేవు. ఇది దేశ సామాజిక-ఆర్థిక సామర్థ్యాన్ని పరిమితం చేస్తుంది. మెరుగైన అవకాశాల కోసం ప్రజలు నగరాల వైపు మారు తూ గ్రామ-పట్టణ విభజన తీవ్రమవుతుంది. సామాజిక అసమానతలు పెరుగు తాయి. ఈ విభజన తగ్గించేందుకు భారత్ పీఎం గతి శక్తి, జాతీయ లాజిస్టిక్స్ పాలసీ(2022) ద్వారా సమన్విత సంస్కరణ లు అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లాజిస్టిక్స్ పాలసీని ప్రకటించింది. ఓడరేవులు, విమానాశ్రయాలు, రోడ్లు, రైలు, అంతర్గత జలమార్గాలు, లాజిస్టిక్స్ పార్కులను మల్టీ-మోడల్ ఇంటిగ్రేషన్‌తో అనుసంధానం చేస్తోంది. ఆరు ఆపరేషనల్, 4 గ్రీన్ ఫీల్డ్ పోర్టులు, 1053 కి.మీ సువిశాల తీర ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌ను తూర్పుతీర గేట్ వేగా మారుస్తోంది. భారతదేశ తూర్పుతీర మారిటైమ్ వ్యాపారంలో 40 శాతం ఏపీ నుంచే కొన సాగు తోంది. రాష్ట్రవ్యాప్తంగా 1.6 లక్షల కి.మీ రోడ్లు, 9 వేల కి.మీ రైలు మార్గం, విమానాశ్రయాలతో ఆంధ్రప్రదేశ్ బలమైన కనెక్టి విటీని కలిగి ఉంది. 3 ఇండస్ట్రియల్ కారిడార్లు (VCIC, CBIC, HBIC), 3 పారిశ్రామిక నోడ్స్, 20 క్లస్టర్లు, 14 మెగా పార్కులు లాజిస్టిక్స్‌ను మాన్యుఫాక్చరింగ్, ఎగుమతులతో అనుసంధానం చేస్తున్నాయి. ఈ కారణంగా ఏపీలోకి పెద్దఎత్తున పరిశ్రమలు రావడంతో స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతమై యువతకు స్థానికంగానే మెరుగైన అవకాశాలు లభిస్తున్నాయని తెలిపారు.

## నైపుణ్యాలే పెట్టుబడి.. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లు

భవిష్యత్తు ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యాలు మారుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో సాంప్రదాయ విద్యా వ్యవస్థల కంటే వేగంగా స్పందించాల్సిన ఆవశ్యకత ప్రభుత్వాలపై ఉంది. ఉమ్మడి పెరుగుదల, నైపుణ్యాలు, ఉపాధి సవాళ్లు భారీగా ఉన్నాయి. భారత్‌లో ఇందుకోసం జాతీయ-రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేస్తున్నాయి. నాణ్యమైన విద్య, డిజిటల్ సాధనాలు, ప్రపంచ నెట్‌వర్కులు కొన్ని పట్టణ-ఎలైట్ వ్యవస్థల్లో మాత్రమే వృద్ధి చెందుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలు, మహిళలు, మొదటి తరం విద్యార్థులు కొత్త ఆర్థిక వ్యవస్థకు చేరువకాలేకపోతున్నారు. జాతీయ-రాష్ట్ర స్థాయిల్లో నైపుణ్యాలు ఆర్థిక మౌలిక సదుపాయంగా పెట్టుబడి పెడుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల భాగస్వామ్యంతో సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్‌లు ఏర్పాటు చేశాం. ఆచరణాత్మక, పరిశ్రమ-సర్టిఫైడ్ శిక్షణ అందిస్తున్నాం. క్వాంటమ్ ఎడ్యుకేషన్ ఇనీషియేటివ్ మా కీలక భవిష్యత్తు చర్యకు నిదర్శనం. క్వాంటమ్ కంప్యూటింగ్, మోడరన్ ఫిజిక్స్, తదుపరి తరం పరిశోధన నైపుణ్యాలకు విద్యార్థులు, ఫ్యాకల్టీని సిద్ధం చేస్తున్నాం. నైపుణ్యం ఫ్లాగ్‌షిప్ అడ్వాన్స్‌డ్ స్కిల్లింగ్ ప్రోగ్రాం ద్వారా ఎలక్ట్రానిక్స్, ఐటీ, మాన్యుఫాక్చరింగ్, కొత్త టెక్నాలజీల్లో పరిశ్రమలకు అవసరమైన ఉద్యోగ సిద్ధ నైపుణ్యాలపై దృష్టి సారించాం. కౌశలం పోర్టల్ పెద్ద స్థాయి వర్క్‌ఫోర్స్ సన్నద్ధానికి సహకరిస్తుంది. పట్టణ, సెమీ-అర్బన్ ప్రజల్లో ఉపాధి సామర్థ్యాలను నిర్ధారిస్తుందని పేర్కొన్నారు.

## డీప్ టెక్, ఇంటెలిజెంట్ గవర్నెన్స్, సెక్యూర్ డేటా గవర్నెన్స్

మా ప్రయత్నాలు డీప్ టెక్, ఇంటెలిజెంట్ గవర్నెన్స్ అడాప్ట్ చేయకుండా సాకారం కావు. దీన్ని సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పనిచేస్తున్నాయి. భారత్‌లో డీప్-టెక్ శరవేగంగా విస్తరిస్తోంది. ఇండియా ఏఐ మిషన్, నేషనల్ క్వాంటమ్ మిషన్, దేశవ్యాప్త 5జీ రోల్ అవుట్, ఏఐ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, క్వాంటమ్, సెమీకండక్టర్లు, డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మా జాతీయ వృద్ధి ఇంజన్లు. వీటిపై భారత ప్రభుత్వం 1.1 బిలియన్ డాలర్లు వెచ్చిస్తోంది. నేషనల్ ఏఐ మిషన్‌కు సమాంతరంగా ఎథికల్ ఏఐ పాలసీ, సెక్యూర్ డేటా గవర్నెన్స్, వేగవంతమైన ఎగ్జిక్యూషన్‌తో మేం అమలు చేస్తున్నాం. భారత్‌లో మొట్టమొదటి డెడికేటెడ్ క్వాంటమ్ ఇన్నోవేషన్ డిస్ట్రిక్ట్ ఏపీలో ఆవిష్కరించబోతున్నాం. గవర్నెన్స్, వ్యవసాయం, హ్యూమన్ క్యాపిటల్, డిజాస్టర్ రిలీఫ్, గ్రీన్ ఇనీషియేటివ్స్‌లో డీప్ టెక్, ఏఐ ఇంటిగ్రేట్ చేస్తున్నాం. ఎన్విడియా, ఇంటెల్, గూగుల్ క్లౌడ్, సిస్కో, ఎల్ అండ్ టీ టెక్నాలజీ సర్వీసెస్ వంటి గ్లోబల్ సంస్థల భాగస్వామ్యంతో ఏఐ, డిజిటల్ ట్విన్స్, హెచ్ పీసీని ఇండస్ట్రీ, ఎడ్యుకేషన్, మాన్యుఫాక్చరింగ్, గవర్నెన్స్‌లో ప్రవేశపెడుతున్నాం. మా చొరవ కారణంగా విశాఖలో 26 బిలియన్లకు పైగా డేటా సెంటర్ ఇన్వెస్ట్‌మెంట్స్ వచ్చాయి. హైపర్ స్కేల్ కంప్యూట్, క్లౌడ్, ఏఐ వర్క్ లోడ్‌లకు గ్లోబల్ ఏఐ ఇన్‌ఫ్రా నోడ్‌గా ఎదుగుతున్నాం. ప్రభుత్వాలు, బిజినెస్, అకాడమియా సమష్టి కృషి, సమన్వయంతో భవిష్యత్ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ అభివృద్ధికి బాటలు వేస్తామని ఉద్ఘాటించారు.

---

# అందరికీ లేని చలి జగన్‌రెడ్డికే వచ్చిందా?

- దావోస్ అందుకే వెళ్లలేదనడం అమర్నాథ్ అవివేకం
- 2019-24 మధ్య వాటాల కోసం బెదిరించి
- కంపెనీలను తరిమేసిన మీకు ప్రశ్నించే హక్కు లేదు
- రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు చంద్రబాబు ట్రాక్ రికార్డ్
- వచ్చినవి, కంపెనీల జాబితాలు మీ ముందుంచుతాం
- దమ్ముంటే అసెంబ్లీ సమావేశాలకు వచ్చి మాట్లాడాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాస్‌రెడ్డి

మంగళగిరి(చైతన్యరథం): పెట్టుబడులంటే కోడి గుడ్డు కథలు కాదు అమర్నాథ్, రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడమే అసలు అర్థమని పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాస్‌రెడ్డి మండి పడ్డారు. బుధవారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన ఘాటుగా స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ కృషి కలిసి రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతు న్నాయి. కేవలం ఒకటిన్నర సంవత్సరాల పాలనలోనే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే కాదు, ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించే స్థాయికి చేరుకుంది. ఇటీవల జరిగిన దావోస్ పర్యటన దీనికి ప్రత్యక్ష నిదర్శనం. రెండురోజుల వ్యవధిలోనే దాదాపు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలు జరగడం అంటే ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని నిరూపిస్తోందని స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం జనవరిలో దావోస్‌లో ప్రపంచ పెట్టుబడుల సదస్సు జరుగుతుంది. ప్రపంచం నలుమూలల నుంచి పెట్టుబడిదారులు వచ్చి ఏ రాష్ట్రం తమకు ఉత్తమ అవకాశాలు, నమ్మకం, సౌలభ్యం ఇస్తుందో ఆ రాష్ట్రానికి క్యూ కడతారు. ఈసా రి ఆ క్యూ మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపే ఉంది. దీనికి కారణం చంద్రబాబు ఫేస్ వాల్యూ, ఆయన ట్రాక్ రికార్డు, అలాగే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో తీసుకువచ్చిన విప్లవాత్మక మార్పులు. ప్రభు త్వం మీద విశ్వాసం పెరిగింది కాబట్టే ఇంత భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. ఇది చూస్తుంటే ప్రతిపక్షాల పరిస్థితి జాలిగా అనిపి స్తోంది. ఐదేళ్లు అధికారంలో ఉండి 2019 నుంచి 2024 మధ్య పెట్టుబడిదారులను తరిమేసిన వాళ్లే ఈరోజు విమర్శలు చేస్తు న్నారు. వాటాలు అడిగి, బెదిరింపులకు పాల్పడి పరిశ్రమలను రాష్ట్రం నుంచి పారిపోయేలా చేసిన చరిత్ర వైసీపీది. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 20 నెలల్లోనే దాదాపు 20 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం ఒక చరిత్రాత్మక విషయం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం చంద్రబాబు పరిపాలనా దక్షతను బహిరంగంగా ప్రశంసిస్తున్నారు. దావోస్ పర్యటనపై గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు. "దావోస్‌లో చలి ఎక్కువగా ఉంటుంది కాబట్టి మేము వెళ్లలేదు" అని చెప్పడం ఎంత అర్థరహితమో ప్రజలే నిర్ణయించాలి. ప్రతి సంవత్సరం



జనవరిలో దావోస్‌లో మైనస్ 5 నుంచి మైనస్ 10 డిగ్రీల చలి ఉంటుందన్నది ప్రపంచానికి తెలిసిందే. అదే చలిలో ప్రపంచ దేశాల ప్రతినిధులు వేల సంఖ్యలో పాల్గొంటారు. మరి అందరికీ లేని చలి జగన్‌రెడ్డి, అమర్నాథ్‌కే వచ్చిందా? విశాఖ పట్నాన్ని కేంద్రంగా చేసుకుని పరిశ్రమలు రావాల్సిన సమయంలో భూ కబ్జాలు, బెదిరింపులు, రియల్ ఎస్టేట్ దందాలతో ఆ నగరా న్ని నాశనం చేసిన వాళ్లే ఈరోజు అభివృద్ధిపై మాట్లాడుతున్నారు. ఈరోజు విశాఖపట్నానికి డేటా సెంటర్లు, అంతర్జాతీయ కంపెనీలు వస్తున్నాయంటే అది పూర్తిగా కూటమి ప్రభుత్వ ఘనత. విదేశా లకు వెళితే "ఎక్కడికి వెళు తున్నారో చెప్పాలి" అని మాట్లాడే నాయ కులు తమ వ్యక్తిగత ప్రయాణాల గురించి ఎప్పుడూ సమాధానం ఇవ్వరు. రాష్ట్ర అభివృద్ధి కోసం వెళ్లే పర్యటనలకు, వ్యక్తిగత ఆర్థిక వ్యవహారాల కోసం చేసే విదేశీ టూర్లకు తేడా ప్రజలకు బాగా తెలుసు. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీగా పని చేస్తున్న నాయకులను ప్రశ్నించే నైతిక హక్కు అక్రమ కేసులు, ఈడీ-సీబీఐ విచారణలతో కాలం వెళ్లదీస్తున్న వాళ్లకు లేదని హితవుపలికారు.

## వైసీపీకి ఎన్నో క్రెడిట్లు ఉన్నాయి..

మేము చేసిన పనులకే మేము క్రెడిట్ తీసుకుంటాం. చేయని పనులకు క్రెడిట్ చోరీ చేయడం మా అలవాటు కాదు అని స్పష్టం చేశారు. కానీ వైసీపీకి చాలా క్రెడిట్లు ఉన్నాయి..మూడు రాజధా నుల పేరుతో రాష్ట్రాన్ని ముక్కలు చేసిన క్రెడిట్, పెట్టుబడులను తరిమేసిన క్రెడిట్, నిరుద్యోగాన్ని పెంచిన క్రెడిట్ ఇవన్నీ వాళ్లవే. చంద్రబాబు డెవలప్‌మెంట్ ట్రాక్ రికార్డు ఒక తెరిచిన పుస్తకం. జగన్‌రెడ్డి ట్రాక్ రికార్డు మాత్రం ప్రజలకు ఇప్పటికే తెలిసిపో యింది. ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో ఒకవైపు దేశంలో ఎక్కడా లేని సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయి. మరోవైపు లక్షల కోట్ల పెట్టుబడులతో పరిశ్రమలు వస్తున్నాయి. విశాఖపట్నం నుంచి అమరావతి వరకు, రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు సమ గ్రాభివృద్ధి జరుగుతోంది. తిరుపతి, కొప్పర్తి, ఓర్వకల్లులో ఎంఎస్ఎంఈ యూనిట్ల వరకు ప్రతి ప్రాంతం అభివృద్ధి బాటలో నడు స్తోంది. ఈ విజయాలను ఓర్చలేక కుళ్లు రాజకీయాలు చేస్తున్నారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం పూర్తి వివరాలు, పెట్టుబడుల లిస్టులు, కంపెనీల పేర్లు అన్నీ టేబుల్ మీద పెడు తుంది..చదువుకుని మాట్లాడాలని హితవుపలికారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాబోయే సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే కాదు.. ప్రపంచంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టబోతోందని స్పష్టం చేశారు.

# రాష్ట్రాభివృద్ధిలో లోకేష్ డబుల్ సెంచరీ



- యువత భవిష్యత్తుకు బాటలు
- విద్యా, ఐటీ రంగంలో విశేష కృషి
- జగన్‌రెడ్డి రాక్షస పాలనను మర్చిపోవద్దు
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్
- ముగిసిన మంగళగిరి ప్రీమియర్ లీగ్ పోటీలు

మంగళగిరి(చైతన్యరథం): విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళగిరిలో నిర్వహించిన మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ముగింపు సభకు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. ఆయనతో పాటు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, యార్లగడ్డ వెంకట్రా వు, అశోక్‌రెడ్డి, మాజీ ఇండియన్ క్రికెటర్ వెంకటపతిరాజు కూడా హాజరయ్యారు. మంగళగిరి ప్రీమియ్ లీగ్ సీజన్ 4 విజేతగా వల్లభ నేని వెంకట్రావు యూత్ జట్టు నిలిచింది. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను మంత్రి అనగానితో పాటు మిగిలిన అతిథులం దరూ వీక్షించారు. ఫైనల్స్‌లో ఓడిన సీకే వారియర్స్ జట్టు రెండో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడు తూ ఉల్లాసంగా, ఉత్సాహంగా క్రికెట్ పోటీలను నెలరోజుల పాటు నిర్వహించడం అనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వ పాలన లో రాష్ట్రమంతా ఉత్సాహం, ఉల్లాసం కనిపిస్తోందన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబుతో పాటు నారా లోకేష్ అహర్నిశలు కష్టపడు తూ రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు పంచుతున్నారన్నారు. రాష్ట్రా భివృద్ధి సాధనలో లోకేష్ డబుల్ సెంచరీ సాధించారన్నారు. ఒక వైపు తన శాఖలైన విద్య, ఐటీ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తూనే..రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టేందుకు దేశాదేశాలు తిరు గుతున్నారని ప్రశంసించారు. యువకుల భవిష్యత్తుకు లోకేష్ భరోసా ఇస్తున్నారని కొనియాడారు. మంగళగిరి ప్రజలకు ఇప్పుడు లోకేష్ నియోజకవర్గ ప్రజలకు ఆశాదీపంలా మారారని పేర్కొన్నా రు. అయితే గత ప్రభుత్వ హయాంలో జగన్‌రెడ్డి అనే రాక్షసుడు సాగించిన విధ్వంసాన్ని మర్చిపోకూడదన్నారు. చంద్రబాబు నాయ కత్వంలోని కూటమి ప్రభుత్వం దశాబ్దాల కాలం పాటు అధికారం లో కొనసాగేలా అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు.

## 28న పిన్నెల్లిలో ఎస్సీ కమిషన్ పర్యటన

- నిజానిజాలు ప్రజలకు తెలియజేయడమే లక్ష్యం
- రాజకీయ హత్యగా చిత్రీకరించడం సరికాదు
- ప్రభుత్వానికి పూర్తి నివేదిక అందజేస్తాం
- బాధిత కుటుంబానికి అండగా నిలుస్తాం
- ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో జరిగిన ప్రతి ఘటనపై యథార్ధ పరిస్థితులను ప్రజలకు తెలియజేయడం తమ బాధ్యత అని ఎస్సీ కమిషన్ చైర్మన్ జవహర్ తెలిపారు. ఆ ఉద్దేశంతోనే గురజాల నియోజకవర్గం పిన్నెలి గ్రామంలో జరిగిన ఘటనపై పూర్తి వివరాలను తెలుసుకున్నాం. ఇద్దరు దళితుల మధ్య జరిగిన వ్యక్తిగత వివాదంలో మంద సాల్మన్ మృతిచెందడం అత్యంత విచా రకరం. ఈ ఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. ఈ దుర్ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే ఈ ఘటనను కొన్ని పార్టీలు రాజకీయ హత్యగా చిత్రీకరించడం దారుణం. ఇది రాజకీయానికి, కులానికి, మతానికి సంబంధించిన ఘటన కాదు. ఇది పూర్తిగా వ్యక్తిగత కక్షతో జరిగిన ఘటన మాత్రమే. ఈ విషయాన్ని వక్రీకరించి రాజకీయ ప్రయోజనాల కోసం ప్రచారం చేయడం దురదృష్టకరం. పిన్నెలి ప్రాంతం గతంలోనూ ఫ్యాక్షన్ నేపథ్యంలో అనేక ఘర్షణలు జరిగాయి. ఆ చారిత్రక వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. ఇలాంటి ఘటనలపై ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన బాధ్యత అందరి పై ఉంది. ఈ ఘటనపై ఈ నెల 28న ఎస్సీ కమిషన్ సభ్యులు పిన్నెల్లి గ్రామంలో పర్యటించి పూర్తి నివేదిక అందజేస్తారు. ఎస్సీ కమిషన్ సభ్యులకు సహకరించాల్సిందిగా పోలీసు శాఖ, జిల్లా కలెక్టర్‌ను కోరారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తాం. వారి కి న్యాయం జరిగేలా సహకరిస్తామని తెలిపారు. దళితులపై జరిగే హత్యలను స్వార్ధ రాజకీయాలకు వాడుకోవడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. ప్రజలకు నిజాలు తెలియజేయడమే మా లక్ష్యం. రాజకీయ ప్రయోజనాల కోసం ఈ ఘటనను వాడుకోవద్దని రాజకీ య పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

# పెద్దిరెడ్డి అనుచరుడిగా ఉంటూ నిధులు బొక్కారు

- పక్కదారి పట్టించిన డ్వామా పీడీపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు
- గోరంట్ల మాధవ్ వర్గీయుల భూ ఆక్రమణ
- ప్రభుత్వ పాఠశాల భూమి ఆక్రమించిన వైసీపీ నేతలు
- అర్జీలు స్వీకరించిన మంత్రి సవిత, గురుమూర్తి



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డ్వామా ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి.వి.శ్రీనివాస్ ప్రసాద్ గత ప్రభుత్వ హయాంలో భారీగా అధికార దుర్వినియోగానికి అవినీతికి పాల్పడ్డారని ఫిర్యాదు అందింది. తిరుపతి జిల్లా చిట్టమూరుకు చెందిన వెంకటేష్ అర్జీలో వివరాలను వెల్లడించారు. ముఖ్యంగా పుంగనూరు నియోజకవర్గ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి ముఖ్య అనుచరుడిగా ఉంటూ ఉపాధి హామీ నిధులను పక్కదారి పట్టించారు. జగనన్న కాలనీల లేవలింగ్ పనులు చేయకుండానే నకిలీ బిల్లుల ద్వారా సుమారు రూ.60 కోట్లు మాజీ మంత్రి అనుచరులకు కట్టబె ట్టారు. గతంలో వాటర్ షెడ్ పీవోగా ఉన్నప్పు డు 11 మండలాల్లో రూ.2 కోట్లకు పైగా అక్రమాలు జరిగినట్లు సోషల్ ఆడిట్‌లో తేలిన ప్పటికీ రాజకీయ బలంతో చర్యలు తీసుకోకుండా మేనేజ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా గత తొమ్మిదేళ్లుగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే వివిధ హోదాల్లో కొనసాగుతూ పెద్దిరెడ్డికి ముఖ్య అనుచరుడిగా వ్యవహరించారు. ఉపాధి హామీ నిబంధనలను తుంగలో తొక్కి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే నిధులను ఖర్చు చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత, ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి అర్జీలు స్వీకరించారు.

### గోరంట్ల మాధవ్ అనుచరుల దౌర్జన్యం

కర్నూలు జిల్లా పి.రుద్రవరం గ్రామానికి చెందిన చిన్న తిప్పమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామ పరిధిలోని సర్వే నెం. 399/బి/బి1, 398/4బి, 398/1బి, 397 లలో ప్రభుత్వం తమకు 2 సెంట్ల చొప్పున రెండు ప్లాట్లు (ప్లాట్ నెం.130) మంజూరు చేసింది. ఈ మేరకు 2022 జూన్ 16న పొజిషన్ సర్టిఫికేట్లు కూడా అందజేశారు. యువగళం పాదయాత్రలో పాల్గొనడంపై తమ కక్ష పెంచుకున్న వైసీపీ నాయకులు దాడి చేశారు. మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అనుచరులు కె.వెంకటేశ్, బలిజ ఎల్లారెడ్డి, లక్ష్మిరెడ్డి, బలిజ రామ్, జనార్ధన్ కలిసి అక్టోబర్ 29, 2019న దాడికి దిగారు. బండలతో వేసుకున్న గుడిసెను పీకివేసి దౌర్జన్యం చేశారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసినా వారి ఆగడాలు ఆగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### పాఠశాల స్థలాన్ని ఆక్రమించుకున్నారు

వైఎస్సార్ కడప జిల్లా కమలాపురం మండలం నసంతపురం గ్రామానికి చెందిన సురేష్ కుమార్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో 5వ తరగతి వరకు ఉన్న ప్రభుత్వ ఎలిమెంటరీ స్కూల్ (ఓల్డ్ స్కూల్) అభివృద్ధి కోసం కేటాయించిన ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని వైసీపీకి చెందిన మునగపాటి చంద్రశేఖర్, మునగపాటి సుబ్బారావు అక్రమంగా ఆక్రమించుకున్నారు. పాఠశాల అవసరాల కోసం కేటాయించిన 10 సెంట్ల స్థలంలో ఒకరు రేకుల ఇల్లు, మరొకరు రేకుల షెడ్ నిర్మించుకుని ఆ స్థలాన్ని స్వామిత్వ పథకం పేరుతో స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల భవనం కోసం కేటాయించిన స్థలాన్ని ఆక్రమించిన వారిపై తక్షణ చర్య లు తీసుకుని, ఆ స్థలాన్ని తిరిగి స్వాధీనం చేసుకొని ప్రజాప్రయోజనానికి, పాఠశాల అభివృద్ధికి ఉపయోగించాల్సిందిగా కోరాడు.

### అనుమతి లేకుండా రోడ్డు వేసి ఆక్రమించేశారు

కృష్ణా జిల్లా కంకిపాడు మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన చిట్టిబాబు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. బండారుగూడెం గ్రామంలో తమ మామ పావులూరి సుబ్బారావు గారికి 1980వ సంవత్సరంలో ప్రభుత్వంసర్వే నెం. 39-1 నందు 0.59 సెంట్ల వ్యవసాయ భూమిని మంజూరు చేసింది. అప్పటి నుండి ఆయన సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే పక్కనే పొలం ఉన్న తేలప్రోలు గ్రామానికి చెందిన వింతా శంకర రెడ్డి (అలియాస్ నాగిరెడ్డి) అనే వ్యక్తి, తన పొలం నుండి జిల్లా పరిషత్ రోడ్డుకు వెళ్లడానికి సుబ్బారావు అనుమతి లేకుండా మార్చి 2022లో దౌర్జన్యంగా రోడ్డు వేశారు. మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రాజకీయ అండదండలతో శంకర రెడ్డి తమ మామ భూమిని ఆక్రమించి పక్కనే ఉన్న గుంటక శ్వాసబిందు పొలంలో కలిపేశారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమి అక్రమ రిజిస్ట్రేషన్‌కు ప్రయత్నాలు

మార్కాపురం జిల్లా కొనకనమిట్ల మండలం సిద్ధవరం గ్రామానికి చెందిన వెంకటరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నంబర్లు 605/2, 606, 607/1లలో ఉన్న 9.37 ఎకరాల భూమి ఉంది. తమ నాయనమ్మ పరిమి సుబ్బమ్మ గారికి ఆమె తండ్రి మన్నం సుబ్బయ్య నుంచి వారసత్వంగా వచ్చిన ఈ భూమికి సంబంధించి 509 ఖాతా నంబర్‌తో పాసుబుక్ ఉంది. 2018 లో మన్నం కుటుంబసభ్యులు వారసురాలైన సుబ్బమ్మకు తెలియకుండా అక్రమంగా 'విభజన పత్రం' రాసుకుని, ఆర్డీవో కోర్టులో ఆర్.ఓ.ఆర్ అప్పీల్ వేశారు. ఆ సమయంలో గ్రామ వీఆర్వో జానయ్య, ఆర్ఐ పుల్లారెడ్డి కలిసి అనుకూల రిపోర్టు ఇవ్వడం కోసం రూ.4 లక్షల రూపాయల లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వకపోవడంతో, కక్షపూరితంగా తమకు వారసత్వ హక్కు లేదని తప్పుడు నివేది కలు పంపారు. ప్రస్తుతం ఈ వ్యవహారం హైకోర్టులో విచారణలో ఉంది. అయినప్పటికీ కొందరు అధికారులు, వ్యక్తులు కలిసి ఈ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# చట్టసభలకు రాని వారికి 'నో వర్క్..నో పే'

- అవసరమైతే 'రైట్ టు రీకాల్'కు యోచన
- ఉత్తరప్రదేశ్ వేదికగా స్పీకర్ అయ్యన్న ప్రతిపాదన
- అనైతిక ప్రవర్తన వల్ల ప్రజల దృష్టిలో చులకన
- అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేల తీరుపై తీవ్ర ఆవేదన
- సభాపతుల 86వ అఖిల భారత మహాసభకు హాజరు



లక్నో/అమరావతి(చైతన్యరథం): చట్టసభలకు హాజరుకాని ప్రజాప్రతినిధులకు "నో వర్క్ – నో పే"..పని లేకపోతే జీతం లేదు నిబంధనను వర్తింపజేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రతిపాదన చేశారు. ఒకవేళ అప్పటికీ తీరు మార్చుకోకపోతే ప్రజలే వారిని వెనక్కి పిలిపించేలా "రైట్ టు రీకాల్" హక్కును కల్పించాలని లోక్‌సభ స్పీకర్‌ను కోరారు. ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న చట్ట సభల సభాపతుల 86వ అఖిల భారత మహాసభలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా "ప్రజలపట్ల శాసనవ్యవస్థ జవాబుదారీతనం" అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నెలకొన్న పరిస్థితులను ఉదహరిస్తూ గౌరవ స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 జూన్‌లో ఎన్నికైనప్పటి నుంచి కొంతమంది సభ్యులు ఇప్పటివరకు ఒక్క రోజు కూడా సభకు హాజరుకాలేదని, కనీసం చర్చల్లో కూడా పాల్గొనలేదని తెలిపారు. సభకు రాని సభ్యుల్లో ఎక్కువ మంది క్రమం తప్పకుండా వేతనాలు, భత్యాలు మాత్రం తీసుకుంటున్నారని, ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. ఇలాంటి అనైతిక ప్రవర్తన వల్ల ప్రజల దృష్టిలో చులకన అవుతామని పేర్కొన్నారు. సభకు హాజరుకాని వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రస్తుతం స్పష్టమైన నిబం ధనలు లేనందున లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా దీనికి మార్గం చూపాలని కోరారు. ఆయన ఈ సందర్భంగా రెండు ప్రధాన సూచనలు చేశారు. ఉద్యోగులు విధులకు రాకపోతే జీతాలు కోత విధించినట్లే.. సభకు రాని ప్రజాప్రతినిధులకు కూడా "నో వర్క్ – నో పే" నిబంధన అమలు చేయాలి. ప్రజాప్రతినిధులు తమ బాధ్యతను విస్మరిస్తే..రాజ్యాంగాన్ని లేదా ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరించి అయినా సరే..వారిని వెనక్కి పిలిపించే "రైట్ టు రీకాల్" హక్కును ఓటర్లకు కల్పించాలి. దురదృష్టవశాత్తూ చట్టసభల పనిదినాలు ఏటికాయేడు తగ్గిపోతున్నాయని, ఇది వ్యవస్థ అనారోగ్యానికి సూచిక అని ఆందోళన వ్యక్తం చేశారు. ఏటా కనీసం 60 రోజులైనా చట్టసభలు పని చేయాలని, అప్పుడే ప్రశ్నోత్తరాలు, ఇతర చర్చల ద్వారా ప్రభుత్వాన్ని నిలదీసి ప్రజలకు జవాబుదారీగా ఉండగలమని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధుల పట్ల ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోందని, ఆత్మవిమర్శ చేసుకుని వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని సభ్యులకు హితవు పలికారు. ఈ కాన్ఫరెన్స్‌లో ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

# పన్నుల రాబడిని పెంచి రికార్డులు తిరగరాయాలి

- ఆటో అప్రూవల్ (14ఏ) కచ్చితంగా ఉండేలా చూడాలి
- 90 శాతం రిటర్న్ ఫైలింగ్‌ను 100 శాతానికి చేర్చాలి
- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్




అమరావతి(చైతన్యరథం): వ్యాపారస్తులపై స్నేహభావంతో వ్యవహరిస్తూ రాష్ట్రంలో పన్నుల రాబడిని పెంచి రాష్ట్ర పురోభి వృద్ధికి వాణిజ్య పన్నుల శాఖ అధికారులు కృషి చేయాల్సిన అవస రం ఎంతైనా ఉందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ ఆధ్వర్యంలో స్థానిక తాడేపల్లిలోని వాణిజ్య పన్నుల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం రేంజ్ ఆఫీసర్లు (ఆర్వోలు), జాయింట్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లతో మంత్రి రెవెన్యూ వర్క్ షాప్ నిర్వహించారు. అధికారులకు స్పష్ట మైన మార్గదర్శకాలు నిర్దేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన సంస్కరణలు రాజకీయంగా సరైనవే కాక ప్రజల కు, వ్యాపారులకు అనుకూలమైనవని తెలిపారు. డిసెంబర్ నాటికి నిర్దేశించుకున్న వాణిజ్య పన్నుల వసూళ్ల లక్ష్యాలను పూర్తి చేయా లని గుర్తుచేశారు. ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో పన్ను వసూళ్ల వృద్ధి రేటు మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని గణాంకాలతో సహా వివరించారు.రాష్ట్ర పాలన సజావుగా సాగేందుకు రాబోయే మూడు నెలల్లో అవసరమైన నిధు ల సమీకరణలో వాణిజ్య పన్నుల శాఖ పాత్ర కీలకమని స్పష్టం చేశారు. సంస్కరణల పేరుతో అధికారులు బాధ్యతల నుంచి రిలా క్స్ కావద్దని, ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పరిస్థితిని గమ నిస్తున్నారని తెలిపారు. ఎక్సైజ్ శాఖ పనితీరును స్ఫూర్తిగా తీసు కుని, వాణిజ్య పన్నుల శాఖ కూడా పన్ను పరిధి (ఖఇ ధీఅంవ) పెంచి లక్ష్యాలను చేరుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్యాక్స్ బేస్ పరంగా చూస్తే వృద్ధి చాలా స్వల్పంగా ఉందని, పన్ను సంస్కరణలకన్నా అధికారుల పనితీరు, సామర్థ్యమే ట్యాక్స్ బేస్ పెరుగుదలకు కీలకమని అన్నారు. పొరుగు రాష్ట్రాలతో వాణిజ్య పన్నుల శాఖ పనితీరును పోల్చి విశ్లేషించాలని సూచించారు. ఆటో అప్రూవల్ (14ఏ) సౌకర్యాన్ని తప్పుడు మార్గాల్లో ఎవరైనా ఉప యోగిస్తున్నారా అనే విషయాన్ని నిశితంగా అధికారులు పరిశీలిం చాలని ఆదేశించారు. ప్రస్తుతం 90 శాతం రిటర్న్ ఫైలింగ్ జరు గుతోందని, అధికారుల కృషితో దీన్ని 100 శాతానికి తీసుకెళ్లేలా లక్ష్యాన్ని నిర్దేశించారు. నిర్దేశిత గడువు లోగా ఆడిట్ కేసులకు పరిష్కారం చూపాలని, క్షేత్రస్థాయి అధికారు లు అంకితభావంతో పనిచేసి పన్ను ఎగవేతను అరికట్టాలని మంత్రి స్పష్టం చేశారు. నివేదికల ఆధారంగా పనిచేస్తూనే, డీలర్ల పట్ల సానుకూల దృక్ప థంతో, మానవీయ కోణంలో వ్యవహరించాలని సూచించారు. పనితీరును మెరుగుపరుచుకునేందుకు ప్రతి అధికారి డైలీ లేదా వీక్లీ డైరీ నిర్వహించాలని సూచించారు. శాఖలో కొత్త పోస్టుల సృష్టి ద్వారా పదోన్నతులు లభిస్తాయని, ఇది శాఖ చరిత్రలోనే ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. పని ఒత్తిడి పేరుతో బాధ్య తల నుంచి తప్పుకోవడం సరికాదని, తమ పనిని ఆస్వాదించని వారే ఒత్తిడిని సాకుగా చూపుతారని అభిప్రాయపడ్డారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ముఖ్యంగా ఈ త్రైమాసికంలో అద్భుతమైన ఫలి తాలు సాధించి పాత రికార్డులను తిరగరాయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అధికారులు అవార్డులు, మెడల్స్ అందు కుంటే తాను ఎంతో సంతోషిస్తానని తెలిపారు. ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి పీయూష్‌కుమార్ మాట్లాడుతూ 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంలో భాగంగా రాబోయే ఐదేళ్లలో రూ.40 లక్షల కోట్ల పెట్టు బడులను ఆశిస్తున్నామని, పరిశ్రమల రంగంలో ఇప్పటికే రూ.16 లక్షల కోట్లు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్స రంలో 29 శాతానికి పైగా రెవెన్యూ వృద్ధి సాధించ డమే లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్‌బాబు. ఎ మాట్లాడుతూ జీఎస్టీ 2.0 విధా నాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమాల ద్వారా పన్ను చెల్లింపు దారుల సందేహాలను నివృత్తి చేయడంలో రాష్ట్రం ముందుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, నెక్స్ట్ జనరేషన్ పోర్టల్స్ వంటి ఆధునిక సాంకేతికతతో పన్ను ఎగవేతలను అరికడుతున్నామని, పారదర్శకత పెరిగి అవినీతికి తావులేకుండా చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఈ–వే బిల్లుల సంఖ్యలో గతేడాది తో పోలిస్తే 9.5లక్షల పెరుగుదల ఉండటం రాష్ట్రంలో వ్యాపార కార్యకలాపాలు పుంజుకుం టున్నాయనేందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మార్చి నాటికి ఆదాయ వృద్ధిని 10 శాతానికి తీసుకెళ్లాలని సూచించారు.

# సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతర కృషి



## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

నిమ్మాడ (చైతన్యరథం): ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. బుధవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా కొన్ని సమస్యలను అక్కడికక్కడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను సంబంధిత శాఖలకు పంపించి తక్షణమే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన తెలిపారు. ప్రజలు తమ సమస్యలను వివరించగా, మంత్రి సావధానంగా విని సానుకూలంగా స్పందించారు. ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. "ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకుని, వాటిని క్షేత్రస్థాయిలోపరిష్కరించడమే మా లక్ష్యం. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా ఉంటుంది" అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల గుండెల్లో సజీవుడు ఎన్టీఆర్

- విగ్రహ ఏర్పాటుపై విషప్రచారం ఆత్మగౌరవంపై దాడే
- నిర్మాణానికి ప్రజాధనాన్ని దుర్వినియోగపర్చటం లేదు
- ప్రజల సహకారం, స్వచ్ఛంద విరాళాలతో విగ్రహం
- ఫేక్ అకౌంట్స్‌తో కుల,మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారు
- వైసీపీ నాయకులు దిగజారి నీచంగా వ్యవహరిస్తున్నారు
- దేశం మొత్తం రాష్ట్రం వైపు చూస్తుంటే..
- జగన్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని తట్టుకోలేకపోతున్నాడు
- ప్రజల డబ్బుతో ప్యాలెస్‌లు ఆయనకు అలవాటే
- వారి కుట్రలు, కుతంత్రాలు ప్రజలు గమనిస్తున్నారు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): సూర్యచంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ చరిత్ర నిలిచే ఉంటుందని, మకుటంలేని మహారాజు అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని నిర్మించడానికి ప్రజాధనాన్ని దుర్విని యోగప ర్చటం లేదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ధ్వజం స్పష్టం చేశారు. మంగళగిరి టీడీపీ జాతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ చలనచిత్ర రంగంలో మకుటం లేని మహారాజుగా గుర్తింపు పొందిన ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడిన మహోన్నత వ్యక్తి. తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడిన నాయకుడిగా, మహిళలకు ఆస్తిలో హక్కులు కల్పించి అన్ని రంగాల్లో వారు ముందుకు రావాలనే దిశగా పనిచేసిన మహిళా పక్షపాతి అని గుర్తు చేశారు. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు ప్రజా ధనాన్ని దుర్వినియోగపర్చటం లేదని, దీనిపై విషప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులు తెలుసుకోవాలని హెచ్చ రించారు. స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చి ట్రస్ట్ ద్వారా విగ్రహ ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తున్నారని, ప్రజల సహకా రంతో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచి స్తోందని తెలిపారు. ఫేక్ అకౌంట్ల ద్వారా కులమతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ దిగజారిన రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రజావేదికను కూల్చడం, ప్రజల డబ్బుతో ప్యాలెస్‌లు కట్టుకోవడం, పాసుబుక్స్ నుంచి పిల్లల స్కూల్ బ్యాగుల వరకూ ఫొటోలు వేయించుకో వడం జగన్మోహన్‌రెడ్డి అలవాటు...కానీ ప్రజల సొమ్మును ప్రజల కోసమే ఖర్చు పెట్టడం కూటమి ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.

**చంద్రబాబు సారథ్యంలో అభివృద్ధి పథం**

చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు బాగుం టుందనే నమ్మకంతో ప్రజలు సంపూర్ణ మెజార్టీతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని తెలిపారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు పెన్షన్ పెంపు అమలు చేశారని తెలిపారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇస్తున్నామని వివరించారు. ఆరోగ్య రంగంలో 108 సేవలను ఆధునికీకరించి 731 అంబులెన్సులను అందుబాటులోకి తీసుకు వచ్చామని తెలిపారు. పట్టణాల్లో 18 నిమిషాలు, గ్రామీణ ప్రాంతాల్లో 22 నిమిషాలు, గిరిజన ప్రాంతాల్లో 33 నిమిషాల్లో అంబులెన్స్ చేరేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. గోల్డెన్ అవర్‌పై దృష్టి పెట్టి ప్రజల ప్రాణాలు కాపాడుతున్నామని, అంబులె న్సుల్లో కెమెరాలు ఏర్పాటు చేసి ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థను మెరుగుపరిచామని వివరించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆగిపోయిన ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నా మని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను నిరాటంకంగా అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఎన్నికల హామీ మేరకు మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 ఉద్యోగాలు భర్తీ చేశామని, ఐదు వేల కానిస్టేబుల్ పోస్టులు ఇచ్చామని తెలిపారు. జగన్ తెచ్చిన భూ చట్టంతో ప్రజలపై భారం మోపారని, ఆ చట్టాన్ని ఎన్నికల హామీ మేరకు రద్దు చేసి పాస్‌బుక్స్ అందజేశామని తెలిపారు. ఉచిత ఇసుక విధానం, కొత్త ఎక్సైజ్ పాలసీ ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ఎయిర్, పోర్ట్స్, రైలు కనెక్టివిటీని విస్తరిస్తున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు 88 శాతం పూర్త యిందని, అమ రావతి నిర్మాణాన్ని తిరిగి ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు. టూరిజం అభివృద్ధికి రూ.19 వేల కోట్లు మంజూరు చేసి జోన్ల వారీగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తు న్నామని తెలిపారు. గండికోట ఉత్సవాలు నిర్వహించి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించామని చెప్పారు. అన్న ఎన్టీఆర్ పేరుతో ప్రారంభించిన అన్న క్యాంటీన్లు నేడు 204 కేంద్రాల్లో కొనసాగుతున్నాయని, మరిన్ని త్వరలో ప్రారంభించనున్నామని తెలిపారు. 19 నెలల్లోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించామని, పెట్టుబడులు, పరిశ్రమలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామని తెలి పారు. రాయలసీమకు కృష్ణా జలాలు అందిస్తూ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. దేశం మొత్తం రాష్ట్రం వైపు చూస్తోందని, రాష్ట్ర గౌరవాన్ని పెంచింది చంద్రబాబేనని స్పష్టం చేశారు.

**రాయలసీమ ద్రోహి జగన్‌రెడ్డి**

కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని తట్టుకోలేక జగన్మోహన్‌రెడ్డి కులాల మధ్య, మతాల మధ్య విభేదాలు సృష్టిస్తూ రాజకీయ లాభాలు పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఓదార్పు యాత్రల పేరుతో ప్రజలను మభ్యపెట్టే యత్నం చేస్తున్నా, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని గుర్తించాలన్నారు. తాను, తన పార్టీ మనుగడ కోసమే జగన్‌రెడ్డి బస్సు యాత్రలు చేపడుతున్నారని పేర్కొన్నారు. రాయలసీమను రత్నాల సీమగా మార్చిన ఘనత టీడీపీదేనని, అన్న ఎన్టీఆర్ నుంచి నేటి చంద్రబా బు వరకు ఆ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. మచ్చుమర్రి ప్రాజెక్టును ఎవరు ఆపారో, పట్టిసీమను ఎవరు అడ్డుకున్నారో ప్రజలకు తెలుసునని హితవుపలికారు. ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య డ్యామ్ దెబ్బతినడానికి ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. ఈ అంశాలన్నింటికీ జగన్‌రెడ్డే కారణమని పేర్కొంటూ ఆయనను రాయలసీమ ద్రోహిగా అభి వర్ణించారు. గత ఐదేళ్లుగా అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణ నాయకత్వంతో సన్నిహితంగా వ్యవహరించారు. రాయలసీమ ఇరిగేషన్‌ను ఆపింది తామేనని హరీష్‌రావు అన్న ప్పుడు వైసీపీ మౌనం వహించిందని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు వైసీపీ పాలనలో ఎంత పెట్టుబడి పెట్టారో చెప్పాలని సవాల్ విసిరారు. నీళ్లు ఇచ్చామని సినిమా సెట్టింగుల్లా ప్రచారం చేసి ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తా రు. రాయలసీమలో పరిశ్రమలన్నీ చంద్రబాబు తీసుకొచ్చిన వేనని తెలిపారు. 720 కిలోమీటర్ల మేర కృష్ణా జలాలను కుప్పం కు తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. పోలవరం పూర్తయితే రాయలసీమలోని ప్రతి ఎకరాకు నీరు అందించా లన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. హార్టికల్చర్, ఇండస్ట్రియల్ రంగాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతోందన్నారు. దమ్ముంటే జగన్‌రెడ్డి అసెంబ్లీకి రావాలని సవాల్ చేశారు. మైక్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, అసభ్యకరమైన భాష లేకుండా మాట్లాడేందుకు పూర్తి అవకాశం ఇస్తామని తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి, గత 19 నెలల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై అసెంబ్లీలో చర్చించగలరా అని ప్రశ్నించారు. అభివృద్ధిని చూసి అసహ నంతో విష ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. వారి కుట్రలు, కుతంత్రాలు ఫలించవని హితవుపలికారు. మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. దేశ విదేశాల్లో తిరిగి పరిశ్రమలు తీసుకొస్తుంటే వాటిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు...ఎన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు.

# మాతా శిశు మరణాల నివారణకు ప్రణాళిక

- ప్రస్తుత సేవల నాణ్యతపై జిల్లాల్లో అధ్యయనం
- ముగ్గురు వైద్యులతో పరిశీలక బృందాలు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్




అమరావతి(చైతన్యరథం): మాతా, శిశు మరణాలను తగ్గిం చేందుకు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'కార్యాచరణ ప్రణాళిక'ను రూపొందిస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రస్తుతం మాత, పుట్టిన ఏడాది లోపు శిశు మరణాలకు దారితీస్తున్న కారణా లు, వైద్యులు, సిబ్బంది అనుసరిస్తున్న విధానాల్లో ఉన్న చిన్న లోపాలు సైతం గుర్తించి వాటిని పునరావృతం కాకుండా చూసేలా తగిన సలహాలు, సూచనలతో కార్యాచరణ ప్రణాళికను అధికా రులు సిద్ధం చేస్తారన్నారు. ఇందుకోసం జిల్లాల వారీగా ముగ్గురు వైద్యులతో పరిశీలక బృందాలను ఏర్పాటు చేసినట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**ప్రతి వెయ్యి మంది శిశువుల్లో 19 మంది మృతి**

శిశువుల్లో ప్రతి వెయ్యి మందిలో 19 మంది ప్రాణాలు కోల్పో తున్నారు. జాతీయ స్థాయిలో ప్రతి వెయ్యి మందిలో 25 మంది ప్రాణాలు విడుస్తున్నారు. దీంతో పోల్చితే రాష్ట్రంలో శిశు మరణా లు తక్కువగానే ఉన్నాయి. రాష్ట్రంలో ప్రతి వెయ్యి మంది శిశువుల్లో ప్రాణాలు విడుస్తున్న 19 మందిలో 16 మంది పుట్టిన 28 రోజు ల్లోపు కన్ను మూస్తున్నారు. ఇదే విధంగా జాతీయ స్థాయిలో పరిశీ లించినట్లయితే ప్రతి వెయ్యి మంది శిశువుల్లో 19 మంది ప్రాణా లు కోల్పోతున్నారు.

**28 రోజుల్లో జరిగే మరణాలపై స్పెషల్ ఫోకస్**

రకరకాల కారణాలతో ప్రసవం ముందు, ఆ తర్వాత కొందరు, కొన్ని రోజులు గడిచిన అనంతరం ఇంకొందరు శిశువులు ప్రాణాలు విడుస్తున్నారు. ఏడాది లోపు వయసు కలిగి జరిగే శిశు మరణాల్లో... పుట్టిన 28 రోజుల్లో జరిగే నవజాత శిశు మరణాలు ఎక్కువగా ఉంటున్నాయి. వీటిపై కూడా రాష్ట్రశీలో స్టడీ చేయను న్నారు. ఇందుకు సంబంధించిన రిపోర్టింగ్ సిస్టంలో మార్పు జరిగేలా యాక్షన్ ప్లాన్‌లో ప్రతిపాదించనున్నారు.

**యునిసెఫ్, డబ్ల్యూహెచ్ఓ సహకారం**

నవజాత శిశు మరణాలను నియంత్రించే చర్యల్లో భాగంగా ప్రస్తుతం ఆసుపత్రుల్లో గర్భిణులు, మాతా, నవజాత శిశువులకు అందుతున్న వైద్యం, ప్రసవ సమయంలో అనుసరిస్తున్న విధానాల్లో లోపాలను (గ్యాప్ అసెస్మెంట్) గుర్తిస్తున్నారు. యునిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు, ఇతర అంశాలను ఎలా పరిశీలించాలన్న దానిపై కేంద్ర ప్రభుత్వం పంపించిన 'ఇండియా న్యూబార్న్ యాక్షన్ ప్లాన్' ఫ్రేమ్ వర్క్‌ను అధికారులు అనుసరిస్తున్నారు.

**ప్రభుత్వాసుపత్రుల సందర్శన**

ఈ క్రమంలో జిల్లాల వారీగా ముగ్గురు సీనియర్ వైద్యులతో ప్రత్యేక పరిశీలక బృందాలను వైద్య ఆరోగ్య శాఖ నియమించింది. ఈ బృందంలో చిన్న పిల్లల వైద్యులు, గైనకాలజిస్టు, సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ వైద్యులు ఉన్నారు. ఈ బృందాలు సదరు జిల్లాల్లోని అన్ని రకాల ప్రభుత్వాసుపత్రులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని సందర్శించి గర్భిణులకు అందుతున్న వైద్య సేవలు, ఐదేళ్లలోపు వయసు కలిగిన చిన్నారుల వరకు వివిధ దశల్లో అందుతున్న వైద్యసేవల గురించి పూర్తి సమాచారాన్ని సేకరిస్తాయి. నవజాత శిశు మరణాల వివరాలు కూడా సేకరిస్తా రు. అదేవిధంగా గర్భిణులు, తల్లుల నుంచి కూడా వారికి అందు తున్న క్లినికల్ కేర్‌కు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకుంటా యి. వీటి ఆధారంగా ప్రతి జిల్లా నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయానికి యథాస్థితి నివేదికలు అందుతాయి. వీటిని క్రోడీకరించి 'రాష్ట్ర కార్యాచరణ ప్రణాళిక'ను రూపొందిస్తామని మంత్రి వివరించారు. డిస్ట్రిక్ట్ లెవెల్ లో కూడా యాక్షన్ ప్లాన్ తయారు చేస్తామని వెల్లడించారు.

**పరిశీలక బృందాలకు ప్రత్యేక కార్యశాల**

ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ ఆదేశాల మేరకు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనలో భాగంగా జిల్లాల్లో ఏ విధంగా సమాచారాన్ని సేకరించాలన్న దానిపై పరి శీలక బందాల్లోని సభ్యులకు విజయవాడలో ప్రత్యేకంగా కార్యశాల (సదస్సు)ను బుధవారం నిర్వహించారు. దృష్టిపెట్టాల్సిన అంశా లపై పరిశీలక బృందాలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు అనిల్‌కుమార్ (మెటర్నల్ చైల్డ్ హెల్త్), సంయుక్త సంచాలకులు ఎల్పీవస్ హెచ్ దేవి అలాగే యునిసెఫ్ ముఖ్య ప్రతినిధులు, వైద్యులు శ్రీధర్, సలీమా (హెల్త్ స్పెషలిస్టులు), నాగేంద్ర (ఎంసీహెచ్ కన్సల్టెంట్), డబ్ల్యూహెచ్ఓ ఢిల్లీ ప్రతినిధులు దీపాంకర్, వికాస్ పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు తీపి కబురు

**• రెండో విడత పారిశ్రామిక ప్రోత్సాహకాలు**
**• విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు**
**• దళిత, గిరిజన పారిశ్రామికవేత్తలకు మేలు**
**• ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

అమరావతి(చైతన్యరథం): దళిత గిరిజన పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవ త్సరంలో ఇప్పటివరకు 11451 మంది పారిశ్రామికవేత్తలకు రూ.269.9 కోట్లను పారిశ్రామిక ప్రోత్సాహకాలు అందించిన ట్టు సూక్ష్మ, చిన్న మధ్యతరహ పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో దళిత గిరిజన పారిశ్రామికవేత్తలను ఈరంగంలో మరింతగా వృద్ధిలోకి తీసుకెళ్లేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో దళిత గిరిజన పారిశ్రామి కవేత్తలకు



రెండు దశలలో ఈ ప్రోత్సాహకాలు అందించామని మంత్రి తెలిపారు. మొదటి విడతగా 2025 అక్టోబర్ నెలలో 6675 మంది ఎస్సీ పారిశ్రామికవేత్తలకు రూ.178.75 కోట్లు, 1,159 మంది ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.30.94 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు, ఆమోదం పొందిన యూనిట్లను కవర్ చేయడానికి, బడ్జెట్ లభ్యత ఆధారం గా.. ప్రభుత్వం ఇప్పుడు రెండో విడతగా అదనంగా నిధులను విడుదల చేసిందని తెలిపారు. ఈ విడతలో మంగళవారం 3,122 మంది ఎస్సీ పారిశ్రామికవేత్తలకు రూ.53.05 కోట్లు, 495 మంది ఎస్టీ పారిశ్రామికవేత్తలకు రూ.7.16 కోట్లు విడుదల చేయటం జరిగిందని మంత్రి వివరిం చారు. ఈ విధంగా 2025--26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు, రెండు విడతలలో కలిపి రూ.231.80 కోట్లు 9,797 మంది ఎస్సీ పారిశ్రామికవేత్తలకు, అలాగే రూ.38.10 కోట్లు 1,654 మంది ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో ప్రస్తుతం అనేక ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ, పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహక నిధుల చెల్లింపుల కోసం ప్రభుత్వం దశలవారీ విధానంలో ఈ నిధులను విడుదల చేసిందని వివరించారు. ఎస్సీ/ఎస్టీ పారిశ్రామికవేత్తల ఆర్థిక సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చూపిస్తున్న దృఢమైన నిబద్ధతకు ఈ నిధుల విడుదలే నిదర్శనమని పేర్కొన్నారు. వారి సంస్థలు తక్షణ అవసరాలు, దీర్ఘకాలిక వృద్ధి లక్ష్యాలను సాధిం చడానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతగానో దోహదపడుతుందని వివరించారు.

## బంగారయ్య హత్య కేసు..
## 12 మంది నిందితుల అరెస్ట్
### - అందరూ వైసీపీ నాయకులే

కాకినాడ(చైతన్యరథం): కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామంలో టీడీపీ నేత బంగారయ్య హత్య కేసులో ఏపీ పోలీసులు వేగంగా స్పంంచారు. రాజకీయ కక్షల నేపథ్యంలో జరిగిన ఈ దారుణ హత్యకు సంబంధించి 12 మం నింతులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ హత్యకు పాత కక్షలే ప్రధాన కారణమని వెల్లడించారు. 12 మంది నిందితులు అధికారికంగా వైసీపీకి చెందిన నేతలుగా గుర్తించారు. నిందితులను తుని పట్టణంలోని ప్రధాన రహదారిపై పోలీసులు నడిపించారు.

## భావితరాలకు అన్నమయ్య పద సంపద
### - అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి మోహన్

తిరుపతి(చైతన్యరథం): శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యులు తెలుగు పద సాహిత్యానికి ఆద్యుడని, ఆయన పద సంపదను భావి తరాలకు అందించడంలో శ్రీమాన్ గౌరి పెద్ది రామసుబ్బశర్మ చేసిన కృషి చిరస్మరణీయమని టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి మేడసాని మోహన్ చెప్పారు. తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో బుధవారం గౌరి పెద్ది రామసుబ్బశర్మ 35వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో తిరుపతి ఎస్వీ ప్రాచ్య పరిశోధనా సంస్థ విశ్రాంత ఆచార్యులు ఆచార్య గోవిందరాజు, హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సాహితీవేత్త శంకర్‌రావు, గౌరిపెద్ది వేంకట శంకర భగవాన్, గౌరిపెద్ది శంకర భగవాన్, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు లత, ప్రోగ్రాం అసిస్టెంట్ కోకిల పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ విగ్రహం..
## వాస్తవాలు

తెలుగువారికి ఆత్మగౌరవం, స్వాతంత్ర్యం, రాజకీయ చైతన్యం అనే విలువలను అందించిన నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు. అలాంటి నేతకు నీరుకొండలో విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించడంలో విశేషం ఏమిటంటే ఈ ప్రక్రియను ముందుకు తీసుకువెళ్లింది ప్రభుత్వం కాదు ప్రజలే.. గ్రామస్థులు కూడా. ఒకవైపు భావోద్వేగం, మరోవైపు బాధ్యత కలిసొచ్చిన అరుదైన సందర్భం ఇది. అయితే వైసీపీ నాయకులు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న "ప్రభుత్వం రూ.1750 కోట్లు ఖర్చు చేస్తోంది" అన్న వార్తలు వాస్తవానికి పొంతనలేదు. ఈ ప్రచారంలో ఒక్క శాతం నిజం కూడా లేదు. ప్రజలే స్వచ్ఛందం గా ముందకు వస్తున్న విషయం వారి ప్రకటనల ద్వారా స్పష్టమైంది.

**ఎన్టీఆర్ రాజకీయ నాయకుడే కాదు..**
**సాంస్కృతిక ప్రతీక**

విగ్రహం కేవలం ఒక నాయకుడి జ్ఞాపకం మాత్రమే కాదు.. అది ఒక సమాజం తన ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే మాధ్యమం. స్వర్గీయ నందమూరి తారక రామారావు రాజకీయ వేదికలోనే కాకుండా తెలుగు సమాజ ఆత్మగౌరవానికి, భాష, సంస్కృతి, వ్యక్తిత్వ గుర్తింపుకు ప్రతీక. ఆయన నాయకత్వం తెలుగు ప్రజలకు గుర్తింపు తెచ్చింది. ఆయన కృషి, ధైర్యం, సాంస్కృతిక చైతన్యం తర్వాతి తరాలకు ప్రేరణగా నిలుస్తుంది. విగ్రహం చూస్తే, ప్రతి తెలుగు వ్యక్తి తన పూర్వీకుల గొప్పతనాన్ని, సాంప్రదా యాలను గౌరవిస్తాడని గుర్తిస్తుంది. ఇది ఆత్మగౌరవంతో కూడిన చరిత్రను, సమాజానికి తన ప్రత్యేక గుర్తింపును ప్రతిబింబిస్తుంది.

**ప్రపంచ వ్యాప్తంగా విగ్రహ సముదాయాలు**

ప్రపంచ దేశాలు మహనీయుల విగ్రహాలను నిర్మించడం ద్వారా కేవలం శిల్పకళను మాత్రమే కాదు..ఆ దేశ ఆ ప్రాంత జాతీయ భావాన్ని, గౌరవాన్ని, చరిత్రను కూడా నిలబెడతున్నాయి. ఈ సందర్భంలో భారతదేశం గుజరాత్‌లో నిర్మించిన



స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ప్రత్యేక ప్రస్తావనకు అర్హం. 182 మీటర్ల ఎత్తుతో నిలిచే ఈ శిల్పం స్వాతంత్ర్య సమరానికి అస్తిపంజరంలా నిలిచిన సర్దార్ వల్లభాయి పటేల్‌కు అంకితం. 2018లో ప్రజలకు అందుబాటులోకి వచ్చిన ఈ విగ్రహం భారత జాతీయ గౌరవాన్ని ప్రపంచ పటంపై మరింత పెంచింది. ఇది కేవలం విగ్రహం మాత్రమే కాదు.. గుజరాత్‌ను గ్లోబల్ టూరిజం నెట్‌వర్క్‌లో నిలబెట్టిన మల్టీ-లెవెల్ ప్రాజెక్ట్. ఈ విగ్రహం నిర్మాణానికి ముందు ప్రపంచ రికార్డులు ఆసియా దేశాలకే సొంతం. చైనాలోని హెనాన్‌లో నిర్మించిన స్ప్రింగ్ టెంపుల్ బుద్ధ (208 మీటర్లు) వైరొచన బుద్ధుని ప్రతిబింబిస్తుంది. మయాన్మార్‌లోని లైక్ యున్ సెక్యా (129.2 మీటర్లు) మరో పెద్ద బౌద్ధ విగ్ర హం. జపాన్‌లోని ఉషికు దైబత్సు (100 మీటర్లు) 15 సంవత్సరాల పాటు ప్రపంచ రికార్డు నిలబెట్టింది. ఫిలిప్పీన్స్‌లోని మదర్ ఆఫ్ ఆల్ ఏషియా -టవర్ ఆఫ్ పీస్ సుమారు 98.15 మీటర్ల ఎత్తుతో బ్లెస్డ్ విర్జిన్ మేరీకి అంకితం. ఈ అన్ని ఉదాహరణ లు స్పష్టంగా చెబుతున్నాయి..విగ్రహాలు రాజకీ యాలు కాదు..అవి జాతీయ గౌరవాల ప్రతీకలు. అవి దేశాల ఆర్థిక, సాంస్కృతిక, మత, చారిత్రక, సామాజిక గుర్తింపులను ప్రతిబింబిస్తాయి.

**అమరావతి-సాంస్కృతిక రాజధాని**

ప్రభుత్వం అమరావతిని ఒక కల్చరల్ హెరిటేజ్ జోన్‌గా అభివృద్ధి చేస్తోంది. నదీ పర్యాటనం, బీచ్ పర్యాటనం, హిల్-ఎకో టూరిజం, మ్యూజియం-కల్చరల్ హబ్ ప్రాజెక్టులు సమగ్రంగా తీసుకెళ్లబడుతున్నాయి. ఈ పరిసరంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం, నీరుకొండలో ఎన్టీఆర్ విగ్రహం సాంకేతిక, సాంస్కృతిక, ప్రజా భాగస్వామ్యం కలిపి ఒక సమగ్ర టూరిజం-సాంస్కృ తిక హబ్‌గా అభివృద్ధి చెందుతుంది. ఇది ప్రభుత్వ నిధులతో కాకుండా ప్రజల స్వచ్ఛంద కృషితో ముందుకువెళుతున్న ప్రాజెక్ట్. ఇక్కడ ముఖ్యమైన అంశం ఏమిటంటే విగ్రహ నిర్మాణం కోసం ఖర్చు, ప్రాజెక్ట్ వాస్తవం, ప్రజల భాగస్వామ్యం అన్నీ స్పష్టంగా ఉండటం. వైసీపీ నేతలు ప్రచారం చేస్తున్న ప్రభుత్వం ఖర్చు పెడుతోంది అనే వాదనలో ఒక్క శాతం కూడా నిజం లేదు. నిజానికి గ్రామస్తులు స్వయానా ముందుకు వచ్చి తమ స్వచ్ఛంద నిధులతో విగ్రహాన్ని, ప్రాంగణ అభివృద్ధిని, ల్యాండ్ స్కేప్ పనులను చేయాలని ప్రకటించడం, భావోద్వేగం ..బాధ్యత కలిసొచ్చిన అరుదైన సందర్భం.

**విగ్రహం ఒక రాజకీయ ప్రదర్శన కాదు..**

**తెలుగుజాతి ఆత్మగౌరవం**

ఎన్టీఆర్ విగ్రహం నిర్మాణం కేవలం ఒక శిల్పం ఏర్పాటుకు పరిమితం కాదు. ఇది తెలుగు సమాజం తన ఆత్మగౌరవాన్ని, చరిత్రను, భవిష్యత్ తరాలకు ఇచ్చే గుర్తింపును ప్రతిబింబించే అద్భుతమైన ప్రయత్నం. ప్రజల స్వచ్ఛంద భాగస్వామ్యం, రాజకీయ అపోహలకు విరుద్ధంగా నిలిచిన ఈ ప్రాజెక్ట్, ప్రపంచంలో ఉన్న ఇతర విగ్రహాల ప్రామాణికతకు సరిగ్గా సరిపోతుంది. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్ విగ్ర హం.. తెలుగు మనిషి ఉన్నాడు, అతనికి గౌరవం ఉంది, అతనికి చరిత్ర ఉంది అన్న దానికి గుర్తుగా నిలిచిపోతుంది.

**- పి.నరసింహారావు,**
**సామాజిక కార్యకర్త**

# వివక్ష లేని కులరహిత సమాజమే ఎస్సీ కమిషన్ లక్ష్యం

**- అసమానతలు రూపుమాపేందుకు పోరాడాలి**
**- కూటమి ప్రభుత్వం అవకాశాలను అందిపుచ్చుకోవాలి**
**- ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్**

విజయవాడ(చైతన్యరథం): షెడ్యూల్డ్ కులాల హక్కుల కోసం పనిచేస్తూనే, వివక్ష లేని కులరహిత సమాజమే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేస్తుందని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్. జవహర్ అన్నారు. స్థానిక జింఖానా గ్రౌండ్స్ లోని కందుకూరి కళ్యాణ మండపంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సీ కమిషన్ సభ్యుల ప్రమాణ స్వీకారమహోత్సం బుధవారం ఘనంగా నిర్వ హించారు. ముందుగా సభ్యులు మేకల బిక్షం (బాబు), ఎస్టీ రామాంజినమ్మ, రావాడ సీతారామ్, పి.గౌతమ్ రాజ్, డాక్టర్ శ్రీపతిబాబులతో జవహర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ అణగారిన కులాల గొంతుకగా ఎస్సీ కమిషన్ నిలవా లని సూచించారు. ఎస్సీ ల్లోని 59 కులాలకు పక్షపాత దోరణి లేకండా నిష్పక్షపాతంగా సేవలు అందించాలని కోరారు. ముఖ్య మంత్రి చంద్రబాబు మనపై ఉంచిన నమ్మకాన్ని అంతే బాధ్యతగా నిర్వహిద్దామని



పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా కమిషన్ పనిచేస్తుందని, బాధితులకు న్యాయం చేయటమే కమిషన్ లక్ష్యమన్నారు.

**దళితుల సమస్యలపై కమిషన్ దృష్టిసారించాలి**

మాజీ మంత్రి, వినియోగదారుల రక్షణ మండలి ఛైర్ పర్సన్ పీతల సుజాత మాట్లాడుతూ దళితుల సమస్యల కోసం నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు, నాయకులు తమ కోసం కాకుండా సమాజంలోని అసమానతలను తొలగించడానికి పోరా డితే చరిత్రలో నిలిచిపోతారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా ఎస్సీ కమిషన్ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ దళితులకు రక్షణ, ఆత్మగౌరవం, సంక్షేమం కూటమి పాలనలోనే దక్కాయ న్నారు. ఎస్సీలకు న్యాయం జరిగేలా రక్షణ హక్కుల కోసం ఎస్సీ కమిషన్ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువ లతో పదవీబాధ్యతలు నిర్వహించే ఛైర్మన్ కేఎస్ జవహర్ ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌గా ఉండటం రాష్ట్రంలో ఎస్సీలకు రాజకీయాలకు అతీతంగా ఖచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. గత ఐదేళ్లలో ఎస్సీలపై అఘాయిత్యాలు, దాడులు పెరిగిపోయాయని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ఎస్సీలకు సంపూర్ణ న్యాయం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్, శాసనసభ స్పీకర్‌లుగా బాలయోగి, ప్రతిభాభారతిలను ఎన్నుకున్న చరిత్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. పల్నాడు జిల్లా పిన్నెల్లిలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన గొడవను పార్టీలకు చుట్టి రాజకీయం చేయాలని చూస్తున్న సంఘటనపై నిజ నిర్ధారణ కమిటీ వేయాలని కోరారు.

## సముద్రపునాచు సాగు విధానంతో మత్స్యకార మహిళకు ఆర్థిక భరోసా

**●భీమునిపట్నంలోని మంగమారిపేటలో సముద్రపునాచు సాగు విధానాన్ని ప్రారంభించిన విశాఖపట్నం ఎం.పి.శ్రీభరత్**



విశాఖపట్నం (చైతన్యరథం): సముద్రపు నాచు సాగు మత్స్యకార మహిళలకు మంచి ఆదాయవనరుగా దోహదపడుతుందని, కమ్యూనిటీ ఫార్మింగ్ పద్ధతుల్లో దీన్ని పెద్దెత్తున చేపట్టగలిగితే లాభసాటిగా మార్చుకోవచ్చని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీ భరత్ పిలుపునిచ్చారు. విశాఖ జిల్లా భీమునిపట్నంలోని మంగమారిపేట సముద్రంలో మత్స్యకార మహిళలకు సముద్రపు నాచుసాగు కార్యక్రమాన్ని ఎం.పి.శ్రీభరత్ బుధవారం ప్రారంభించారు. లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో, సివిస్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్, మత్స్యశాఖ పర్యవేక్షణలో సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సాంకేతిక సహకారంతో ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్ కింద ఈకార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత మత్స్యకార మహిళలతో కలిసి గంగమ్మకు పూజలు నిర్వహించి సీ వీడ్ ఫార్మింగ్‌కు ఉపయోగించే హెచ్‌డీపీఈ రాఫ్ట్‌లను ఎం.పి.శ్రీభరత్ పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో వారిని ఉద్దేశించి శ్రీభరత్ మాట్లాడుతూ... సముద్రపు నాచుసాగు విధానం(సివిడ్ ఫార్మింగ్)తక్కువ పెట్టుబడితో స్థిరమైన ఆదాయం సంపాదించేందుకు అనువైన విధానమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీరప్రాంత మత్స్యకార మహిళల ఉపాధికి భరోసానిస్తూ పెద్ద ఎత్తున ఈవిధానాన్ని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. మత్స్యకార మహిళలు తమ భర్తల సంపాదనకు దన్నుగా ఆర్థికపురోగతి సాధించేందుకు ఇదొక మంచి విధానమన్నారు. సముద్రపునాచుకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ వుందని ఫార్మాస్యూటికల్, పెయింట్స్, ఫుడ్, కెమికల్ ఉత్పత్తుల్లో వీటిని ఉపయోగిస్తున్నారన్నారు. అలాగే సముద్రకాలుష్యాన్ని నివారిస్తూ పర్యావరణ సమతుల్యతకోసం కూడా నాచుసాగు ఎంతో దోహదం చేస్తోందన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద సముద్రపునాచు సాగును ప్రోత్సహించేందుకు యూనిట్ కాస్ట్ 1500 రూపాయలైతే కేంద్రం దానిపై 900 రూపాయలు సబ్సిడీ ఇస్తోందని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు..అలాగే మహిళల ఆర్థిక సాధికారత కోసం అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా చేస్తోన్న (ఎలీప్)చేస్తున్న కృషిని అభినందించారు....దివిస్ లాబరేటరీ సహకారంతో 30 రాఫ్ట్ లపై పాక్షింగా సాగు చేసిన సముద్రపు నాచును అమ్మగా చేయగా వచ్చిన ఆదాయం 15 వేల రూపాల చెక్కు, 4 వేలరూపాయల నగదును మత్స్యకారమహిళలకు శ్రీభరత్ అందజేశారు..

**లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ సీఈవో సాంబశివరావు మాట్లాడుతూ...**

మత్స్యకార మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణతో పాటు చిన్న వ్యాపారాల నుంచి పెద్ద వ్యాపారాల దాకా ఎలా ఎదగవచ్చో మార్గనిర్దేశం చేశారు.సివిడ్ సాగుకు అవసరమైన నిధుల సమీకరణతో పాటు భవిష్యత్తులో మత్స్యకార మహిళల ఆదాయం పెరిగేలా కొత్త అవకాశాలను అన్వేషిస్తూ అన్ని విధాలా అండగా నిలుస్తామని తెలిపారు.

సివిస్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ... సముద్రపునాచుకు సంబంధించిన వివిధ ఉత్పత్తులపై హైదరాబాద్‌లోని తమ ప్రయోగశాలల్లో గత మూడు సంవత్సరాలుగా పరిశోధనలు కొనసాగుతున్నాయని తెలిపారు. సివిడ్ సాగుతో పాటు సివిడ్ ఆధారిత ఉత్పత్తులకు దేశీయంగా, అంతర్జాతీయంగా మంచి మార్కెట్ అవకాశాలు ఉన్నాయని వివరించారు.

CMFRI శాస్త్రవేత్త డాక్టర్ శేఖర్ మేఘరాజ్ మాట్లాడుతూ... ప్రస్తుతం వారు అభివృద్ధి చేసిన సివిడ్ సాగు విధానం మన తీర ప్రాంత పరిస్థితులకు పూర్తిగా అనుకూలంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ లక్ష్మణరావు సివిడ్ పైలట్ ప్రాజెక్ట్ వివరాలను తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో ఈ సాగును మరింత విస్తృతంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలిఫ్ ఉపాధ్యక్షురాలు ఎన్.స్వరూపరాణి, దసపల్లా హోటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాఘవేంద్రరావు, ప్రస్తుతం సివిడ్ సాగు చేస్తున్న అయోధ్య రామ గ్రూప్ ప్రెసిడెంట్ పరదేశమ్మ మత్స్యకార మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాకుళంలో పర్యటించిన హోంమంత్రి అనిత

శ్రీకాకుళం (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా శ్రీకాకుళం పోలీస్ ప్రధాన కార్యాలయాన్ని హోంమంత్రి అనిత సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లాకు విచ్చేసిన హోంమంత్రికి జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయంలో శ్రీకాకుళం ఎస్పీ, కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేతో సమావేశం నిర్వహించారు. అరసవల్లి సూర్యనారాయణ స్వామి రథసప్తమి వేడుకలు నేపథ్యంలో ఏర్పాట్లపై అధికారులతో పలు అంశాలపై చర్చించారు. ట్రాఫిక్, భక్తుల భద్రతపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

**●నందిగాం మండలంలో రూ.1.70 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం**

**●రూ.600 కోట్ల రూపాయలతో హిరమండలం రిజర్వాయర్ నుంచి ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరుఅందిస్తాం**

**●నందిగాం మండలంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**



నందిగాం/టెక్కలి (చైతన్యరథం): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. బుధవారం టెక్కలి నియోజకవర్గంలోని నందిగాం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి, సుమారు రూ.1.70 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ఉపాధి హామీ పథకం నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే మార్పు కనిపిస్తోందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ.600 కోట్లతో బృహత్తర పథకాన్ని అమలు చేస్తున్నామని, దీనికి తొలి విడతగా రూ.100 కోట్లు మంజూరయ్యాయని వెల్లడించారు. గొట్టా బ్యారేజీ నుంచి ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చిన తర్వాతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**గ్రామాల్లో పండుగ వాతావరణం**

నందిగాం మండలంలోని కణితి ఉరు గ్రామం నుంచి కృష్ణరాయపురం మీదుగా హరిదాసుపురం వరకు రూ.1 కోటి 37 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రహదారి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే స్వామిపేట గ్రామం వరకు రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రహదారిని ప్రారంభించారు. అదేవిధంగా ఎస్సీ కాలనీలో రూ.12.50 లక్షలతో నిర్మించిన సీసీ రహదారి, నందిగాం గ్రామంలో శివాలయం వరకు రూ.12.50 లక్షలతో నిర్మించిన సీసీ రహదారిని కూడా మంత్రి ప్రారంభించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఎన్నికల హామీ ప్రకారం నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి స్వచ్ఛమైన తాగునీరు, మెరుగైన రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సవాళ్లతో కూడినప్పటికీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రజల తరపున, తన తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

**ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు**

నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇందుకోసం మొత్తం రూ.600కోట్ల వ్యయంతో తాగునీటి సరఫరా పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ పథకానికి తొలి విడతగా ఇప్పటికే రూ.100కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని మంత్రి స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో అభివృద్ధి, సంక్షేమం అనే మాటే కనిపించలేదని మంత్రి విమర్శించారు. అన్ని శాఖల్లో అప్పులు, కేసులు తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని ఆయన అన్నారు.

**రైతులకు 50 శాతం రాయితీపై పశు దాణా పంపిణీ**

రైతుల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం రాయితీపై పశు దాణా పంపిణీ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పశుపోషక రైతులపై ఆర్థిక భారం తగ్గించి పశుపోషణను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, పంచాయతీ రాజ్ శాఖ, అధికారులు పెద్ద ఎత్తున ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రచారపిచ్చితోనే సర్వేరాళ్లు, పాసు పుస్తకాలపై జగన్ తన బొమ్మలు వేయించుకున్నాడు

**● ప్రపంచంలో ఒంగోలు జాతికి ఎదురులేదు... చిలకలూరిపేటలో ప్రత్తిపాటికి తిరుగులేదు**

చిలకలూరిపేట (చైతన్యరథం): రాచరికపు పోకడలతో పాటు.. తనలోని ప్రచారపిచ్చివల్లే జగన్ భూహద్దులు నిర్ణయించే సర్వే రాళ్లు, రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలపై తన బొమ్మలేసుకున్నాడని అనగాని తెలిపారు. తవ్వకాల్లోని పురావస్తు విశేషాల్లో రాజుల చరిత్ర బయటపడినట్లు.. భవిష్యత్‌లో తన గురించి ముందు తరాలు చెప్పుకోవాలన్న కాంక్షతోనే జగన్ పిచ్చిచర్యలకు పాల్పడ్డాడన్నారు. రాష్ట్రంలోని భూ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామని, 2027 నాటికి భూముల రీసర్వే తప్పకుండా పూర్తిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో చిలకలూరిపేటలో జరుగుతున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో భాగంగా నాలుగోరోజు సాయంత్రం పోటీలకు ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజులు విచ్చేశారు. ఈ సందర్భంగా వారిని సాదరంగా ఆహ్వానించి మాజీమంత్రి ప్రత్తిపాటి.. ఎడ్ల పందేల నిర్వాహకులు.. ప్రత్తిపాటి ఫౌండేషన్ సభ్యులు అతిథులను ఘనంగా సన్మానించారు. సన్మానం అనంతరం అనగాని, ముత్తుముల, ముళ్లపూడి ఎడ్లపందేలకు విచ్చేసిన రైతులు.. ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

**రాజకీయాలపై నాకున్నఆసక్తి గమనించి ప్రత్తిపాటి ప్రోత్సహించారు**

ఆరుగాలం శ్రమించే రైతుల కష్టాన్ని మరిపించేవి ఇలాంటి ఎడ్ల పందేలేనని, అలాంటి పోటీల నిర్వహణకు పూనుకున్న ప్రత్తిపాటి పుల్లారావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు అనగాని తెలిపారు. తాను హైదరాబాద్‌లో వ్యాపారం చేసేటప్పుడు.. పుల్లారావును కలిసి, రాజకీయాలపై నాకున్న ఆసక్తిని తెలియచేస్తే, ఆయన ఎంతగానో ప్రోత్సహించారని సత్యప్రసాద్ నాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులుగా 4సార్లు, సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా, వ్యవసాయమంత్రిగా పనిచేసిన ఆయన అనుభవం.. తమకెంతో ఉపయోగపడిందన్నారు. ఒంగోలు గిత్తలు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుప్రఖ్యాతులు పొందాయని, ఆ జాతికి ఎదురులేదని, అలానే చిలకలూరిపేటలో ప్రత్తిపాటికి తిరుగులేదని అనగాని స్పష్టంచేశారు.

**రాష్ట్రం.. ప్రజలకోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ల కష్టం**

ఈ క్షణం కూడా దావోస్ పర్యటనలో పెట్టుబడుల కోసం ముఖ్యమంత్రి శ్రమిస్తున్నది మనందరి కోసం, రాష్ట్రం కోసమని, గత పాలకులు రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కు తీసుకెళితే, తిరిగి అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు చంద్రబాబు, లోకేశ్ పనిచేస్తున్నారని సత్యప్రసాద్ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, వాటికి కొనసాగింపుగా ప్రత్తిపాటి జాతీయస్థాయి ఎడ్ల పందేలు నిర్వహించడం నిజంగా అభినందనీయమన్నారు.

# అమరజీవి జలధార పథకానికి రూ.1400 కోట్లు మంజూరు

- గ్రామీణ ప్రాంతాలకు సురక్షిత తాగునీరందించడమే లక్ష్యం
- పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రాజెక్టు పనులపై అధికారులతో సమీక్ష
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు (చైతన్యరథం): పశ్చిమ గోదావరి జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి సురక్షిత తాగునీరు అందించేందుకు అమరజీవి జలధార పథకం కింద రూ 1400 కోట్లు మంజూరైనట్లు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. పాలకొల్లులోని మంత్రి కార్యాలయంలో బుధవారం జిల్లాలో పథకం అమలకు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్, ఏజెన్సీల ప్రతినిధులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ... డెల్టా ప్రాంతంలో ప్రజల ఆరోగ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా అమరజీవి జలధార పథకం పనులు చేపట్టామన్నారు. గోదావరి నది ఉన్న డెల్టా ప్రాంతంలో భూగర్భ జలాలు ఉప్పగా, నీరు కలుషితం అవడంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ సురక్షిత తాగునీరు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో తొలిదశలో ఐదు జిల్లాలు ఈ పథకాన్ని అమలు చేయనున్నారని అందులో పశ్చిమగోదావరి జిల్లా ఒకటున్నారు. గోదావరి జలాలను పైపులైన్ ద్వారా నేరుగా ఇళ్లకు అందించడమే ప్రధాన ఉద్దేశమని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ పథకానికి సంబంధించి విజ్జేశ్వరం దగ్గర 155 mld ర్యాపిడ్ శాండ్ ఫిల్టర్, ఇంటెక్ వెల్, ohbr, ఫిల్టర్ బెడ్స్, సంపులు, పైప్ లైన్ వంటి నిర్మాణాలు 1000 కోట్లతో చేపడుతున్నామన్నారు. విజ్జేశ్వరం వద్ద గోదావరి నీరును తీసుకొని శుద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఆరోగ్యవంతంగా సుఖసంతోషాలుగా వండాలి అన్నదే చంద్రబాబు పవన్ కళ్యాణ్ ల ఆశయం అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలల్లో ప్రజలకు సురక్షిత తాగునీటిని కూడా అందించలేకపోయారన్నారు. జల జీవన పథకం కింద కేంద్రం నుండి వచ్చిన నిధులను కూడా సరిగా ఖర్చు పెట్టకపోగా రాష్ట్ర వాటాను కూడా ఇవ్వలేకపోయింది అన్నారు. డెల్టా తాగునీరు అవసరాలను గుర్తించి ముగిసిన జలజీవన గడువు 20 27 వరకు పొడిగించినందుకు ప్రధాన మోడీ చంద్రబాబు పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలను మంత్రి రామానాయుడు తెలిపారు.

# పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా దావోస్ పర్యటన

- ప్రపంచ వేదికలపై ఏపీ గొంతు వినిపిస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్



పెదకూరపాడు (చైతన్యరథం): పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా సీఎం నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌ల దావోస్ పర్యటన సాగుతుందని నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటి శాఖ మంత్రి లోకేష్ దావోస్ పర్యటన ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుకు కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టడం, పెట్టుబడులు–ఉపాధి లక్ష్యంగా ప్రపంచ వేదికలపై ఆంధ్రప్రదేశ్ గొంతు వినిపిస్తున్న ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడేనన్నారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం చంద్రబాబునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అంతర్జాతీయ పెట్టుబడిదారులతో జరుపుతున్న చర్చలు, గత వైసీపీ ప్రభుత్వ పాలనలో నాశనం చేసిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరి పోస్తున్నాయని ఆయన అన్నారు. మాటలకే పరిమితమైన గత ప్రభుత్వానికి భిన్నంగా, కార్యాచరణతో పెట్టుబడులు తెచ్చే నాయకత్వం టీడీపీ కూటమి ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. గతంలో హైదరాబాద్‌ను ప్రపంచ ఐటీ మ్యాప్‌పై నిలిపిన చంద్రబాబునాయుడు, నేడు ఆంధ్రప్రదేశ్‌ను కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేసే దిశగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, స్టార్టప్ రంగాల్లో పెట్టుబడుల ద్వారా యువతకు ఐదు లక్షల ఉద్యోగాలు సృష్టించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గత వైసీపీ పాలనలో పెట్టుబడిదారులను భయపెట్టిన పరిస్థితులు ఉన్నాయని, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో పడేశారని విమర్శించారు. ఇప్పుడు చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి తిరిగి విశ్వసనీయత, పెట్టుబడిదారుల నమ్మకం వస్తోందని అన్నారు. మంత్రి లోకేష్ విజన్‌తో ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్ కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ, యువతకు ఉద్యోగాలు, ప్రజలకు అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు చేపట్టిన దావోస్ పర్యటనకు పెదకూరపాడు ప్రజల తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా రూ.22 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులు

గుడివాడ (చైతన్యరథం): గుడివాడ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో 70శాతం... ఎనర్జీఎస్ అభివృద్ధి పనులు పూర్తి చేశామని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడించారు. వార్షిక ఏడాదిలోపు మిగిలిన 30% పనులు పూర్తిచేసి, గుత్తేదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని ఆయన చెప్పారు. గుడ్లవల్లేరు, గుడివాడ రూరల్, నందివాడ మండలాల పరిధిలోని గ్రామాల్లో రూ.22 కోట్ల ఎనర్జీఎస్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులపై పంచాయితీరాజ్ శాఖ అధికారులతో గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో.... ఎమ్మెల్యే రాము బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు పూర్తి చేసుకున్న అభివృద్ధి పనులు, నిర్మాణ దశలో ఉన్న వాటి వివరాలను అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. సాంకేతిక కారణాలతో కొన్ని పనులు ఆలస్యం అయ్యాయనీ అధికారులు తెలపడంతో.... వేగవంతంగా అభివృద్ధి పనులు జరగాలని, ఆటంకాలు తలెత్తిన, సమస్యలు ఎదురైన నేరుగా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. ఉన్నత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము...అభివృద్ధి పనుల ఆటంకాలను పరిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ.... రూ.22 కోట్ల ఎనర్జీఎస్ నిధులతో గ్రామాల్లో 3వందల వర్కులు మొదలుపెట్టామని, రూ.14కోట్లతో 70 శాతం అభివృద్ధి పనులు పూర్తిచేసి, గుత్తేదారుల ఖాతాలో నగదు జమ చేసినట్లు చెప్పారు. వార్షిక ఏడాది మార్చి లోపు మిగిలిన అభివృద్ధి పనులు కూడా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులపై, ప్రజలు తమ సహకారం అందించాలని ఎమ్మెల్యే రాము సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆయుర్వేద ఆసుపత్రికి ఎమ్మెల్యే ముప్పిడి శంకుస్థాపన



కొవ్వూరు (చైతన్యరథం): ప్రభుత్వ ఆసుపత్రిలో నేషనల్ ఆయుష్ మిషన్ ద్వారా రూ.30 లక్షల నిధులతో మంజూరైన ఆయుష్ ఆసుపత్రికి కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, మద్దిపట్ల శివరామ కృష్ణ, సూరపని చిన్ని, ఆళ్ళ హరిబాబు, నాదెళ్ల శ్రీరామ్, ఛైర్పర్సన్ భావన రత్నకుమారి, అర్జిల్లి రామకృష్ణ, పిక్కి నాగేంద్ర, వేమగిరి వెంకట్రావు, సుంకర సత్తిబాబు, బొల్లిన నాగేంద్ర, పొట్రూ మురళి, పెనుమాక జయరాజు, ముత్యాలరావు, కొప్పాక జవహర్, బర్ల శ్రీను, వరిగేటి కాంతరాజు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా గురజాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం

- ప్రజలకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పిలుపు



గురజాల (చైతన్యరథం): “2019–24 మధ్య 5 సంవత్సరాల వైసీపీ పరిపాలనలో అరాచకానికి పరాకాష్టగా మార్చిన గురజాల నియోజవర్గంపై తెలుగుదేశం వర్గీయులపై దాడులు దాదాపు పెద్దవాళ్లు పిల్లలు కలిపి 20 మందికి పైగా చనిపోవడం, 50 మందికి పైగా కాళ్లు చేతులు విరగొట్టడం, మహిళలపై అత్యాచారాలు చేయడం, భూములు ఆక్రమించుకోవడం ఇవన్నీ చేశారు. ముఖ్యంగా రామాపురంలో అప్పుడు వేముల రాఘవరెడ్డి అనే తెలుగుదేశం పార్టీ కార్యకర్తని తీవ్రంగా గాయపరిచి, చావు దగ్గరికి వెళ్లి వచ్చే పరిస్థితి చెయ్యటం, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వినోద్ రెడ్డిని, ఆయన భార్యని, చెల్లెల్ని కొట్టి 15 మందిపై 307 కేసు పెట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరన్నర అయినాకానీ నియోజవర్గంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కూడా మనకి పరస్పర దాడులు వద్దని కూడా మనం నియంత్రించాం. జగన్మోహన్‌రెడ్డి చేసిన రప్ప రప్ప అంటే తప్పేంటి? నరికితే తప్పేంటి? చంపితే తప్పేంటి? అనేది కింద కార్యకర్తలు కూడా అలవాటు చేసుకుని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నా, ప్రశాంతంగా ఉన్నా రెచ్చగొట్టే పద్ధతులు చేయడం జరిగింది. ఉదయం జరిగిన సంఘటన కూడా రెచ్చగొట్టే, మేము అధికారంలోకి వస్తే మిమ్మల్ని నరుకుతాం అనే విధంగా రెచ్చగొట్టడం వల్ల జరిగిన సంఘటన అది. ఏది ఏమైనా నేను గురజాల నియోజవర్గంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఒకటే చెబుతున్నాను, 2019–24 మధ్య జరిగిన సంఘటనలు కొన్ని కేసులు కూడా సరిగ్గా కట్టలేదు. ఆ బాధ మీకు ఉండొచ్చు. ఖచ్చితంగా వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అవన్నీ కూడా రీ ఇన్వెస్టిగేషన్ చేయించి, మీకు న్యాయం జరిగే విధంగా కూడా నేను, ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అన్నీ కూడా ముఖ్యమంత్రి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్లాం. వైసీపీ వాళ్లు రెచ్చగొట్టినా ఎవరూ కూడా మీరు దయచేసి ఎటువంటి దీనికి పాల్పడవద్దు. మీరు రెచ్చిపోవద్దు. శాంతియుతంగా మనం గురజాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామనుకుంటున్నాము. వాళ్లు చేసిన తప్పులే మనతో చేయించాలని చెప్పి ఈ కాసు మహేష్‌రెడ్డి లాంటి వ్యక్తులు ప్రయత్నం చేస్తారు. మనం అందుకనే ఎక్కడ కూడా తొందరపడకుండా, తొందరపాటు చర్యలు తీసుకోకుండా, వాళ్లు రెచ్చగొట్టినా రెచ్చిపోకుండా సమనయనం పాటించండి. చట్టపకారం చర్యలు ఉంటాయి. వైసీపీ వాళ్లు ఎంత రెచ్చగొట్టినా పోలీసు అధికారుల దృష్టికి తీసుకువెళ్లండి గానీ, మీరు ఎక్కడ కూడా తొందరపడవద్దు.” అని యరపతినేని శ్రీనివాసరావు కోరారు.

# తాగునీటి ట్యాంక్ నిర్మాణ పనులకు భూమి పూజ



నరసాపురం (చైతన్యరథం): ప్రజలకు శుద్ధ జలాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం రూ.1400 కోట్లతో వాటర్ గ్రిడ్ పథకం పనులు చేపట్టిందని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. జల్ జీవన్ మిషన్లో భాగంగా చేపట్టిన వాటర్ గ్రిడ్ పనుల్లో మొగల్తూరు మండలం కోమటితిప్పలో నిర్మించనున్న తాగునీటి సరఫరా ట్యాంక్ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. విజ్జేశ్వరం నుంచి నేరుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధి జలాలు అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పులుపర్తి సూర్యనారాయణ, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం

**◆ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ చేపట్టిన ప్రజాదర్బార్‌కు వినతుల వెల్లువ**



వినుకొండ (చైతన్యరథం): ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసం చీఫ్ విప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజాదర్బార్‌కు హాజరై వారి సమస్యలను చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు విన్నవించుకున్నారు. ప్రతిఒక్కరి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని చీఫ్ విప్ జీవి పేర్కొన్నారు. 32 అర్జీలు వచ్చాయి వినుకొండ పట్టణముతోపాటు గ్రామాల్లో పింఛన్లు, సైడ్ డ్రైన్స్, సిసి రోడ్స్, భూసమస్యలు, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వివిధ వర్గాల ప్రజలు విన్నవించారు. ఫిర్యాదులను పరిశీలించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కూటమి పాలనలో ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని వివరించారు. సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వంగా ప్రజల మన్ననలు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యం

**◆ బాల్య వివాహ విముక్తి ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): తిరుపతి కలెక్టరేట్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాల్య వివాహాలను నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన బాల్య వివాహ విముక్తి ప్రచార రథంను ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మహిళా, శిశు, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ సభ్యులు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి సహచర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్రమైన ప్రభావం చూపుతాయని, వాటి నిర్మూలనకు ప్రభుత్వంతో పాటు సమాజమంతా బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలను చైతన్యపరిచేలా ఈ ప్రచార రథం విస్తృతంగా తిరుగుతూ అవగాహన కల్పించనుందని తెలిపారు. అనంతరం తిరుపతి కలెక్టరేట్‌లో తిరుపతి జిల్లాలో మహిళలు, పిల్లలు, వికలాంగులు మరియు వృద్ధులకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ చైర్‌పర్సన్ అండ్ కమిటీ సభ్యుల అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో కమిటీ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొన్నారు. ఈ సమావేశంలో పథకాల అమలు తీరు, లబ్ధిదారులకు చేరువయ్యే విధానం, పెండింగ్ అంశాలు, మెరుగుదల చర్యలపై అధికారులతో సవివరంగా చర్చించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా, సమర్థవంతంగా చేరేలా అధికార యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. మహిళలు, పిల్లలు, వికలాంగులు మరియు వృద్ధుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా శాసనసభ కమిటీలు కట్టుదిట్టంగా పనిచేస్తున్నాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# ఆర్వోబీపై గుంటూరు నగర మేయర్ సమీక్ష



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగరాన్ని తూర్పు మరియు పశ్చిమ నియోజకవర్గాలకు అనుసంధానం చేసే ప్రధాన రహదారి అయిన శంకర్ విలాస్ ఆర్వోబీ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి సంబంధించి, సదరు ప్రాంతంలో భూములు మరియు షాపులు కోల్పోతున్న భవన యజమానులతో నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి భవన యజమానుల సూచనలు సలహాలు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తీసుకున్నారు.

# అభివృద్ధికి చిరునామా గుంటూరు ఈస్ట్ : ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (చైతన్యరథం): నగరంలో గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తి నిర్లక్ష్యానికి గురైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులను వేగవంతం చేపడుతున్నామని, గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గురువారం స్థానిక గుంటూరు నగరంలోని ఎల్ బీ నగర్‌లోల సీసీ రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణానికి రూ. 1.50 కోట్లతో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని పూర్తిగా నాశనం చేశారని మండిపడ్డారు. అభివృద్ధి ఆనవాళ్లు లేకుండా ధ్వంసం చేశారన్నారు. యూజీడీ పనులను పక్కన పడేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కనీసం పాదచారులు కూడా తిరిగే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి ప్రాంతాన్ని వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు కలెక్టర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో గుంటూరు నగర అభివృద్ధిపై ప్రధానంగా ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. 20 ఏళ్లుగా మొండిగేటు విస్తరణ లేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ క్రమంలో రైల్వే అధికారులతో చర్చించి రూ. 8కోట్ల నిధులు విడుదల చేయించామని తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. వీటితోపాటు ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా నియోజకవర్గంలో యువతను చైతన్యం చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, సయ్యద్ అన్వర్, కోటా పిచ్చిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ముప్ప శైలజ, నజీర్, దాసరి శ్రీనివాస్, షరీఫ్, రత్నం తదితరులు పాల్గొన్నారు

# వినుకొండలో రైల్వే ఓవర్ బ్రిడ్జి(ROB) నిర్మించాలి

**◆వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైళ్లకు వినుకొండలో స్టాప్ ఇవ్వాలి**

**◆శావల్యాపురంలో రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్టాప్ కల్పించండి**

**◆చీఫ్ విప్ జీవి ఆదేశాలతో రైల్వే జీఎంను కలిసి విన్నవించిన ఓఎస్డి, టీడీపీ నాయకులు**



వినుకొండ (చైతన్యరథం): వినుకొండ పట్టణం ఏనుగుపాలెం రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి (ROB), నిర్మించాలని కోరుతూ ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశాలతో చీఫ్ విప్ కార్యాలయ నిర్వహణ అధికారి (OSD) సుబ్బారావు, టిడిపి నాయకులు దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజీవ్ కుమార్ శ్రీవత్సన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రైల్వే స్టేషన్ల పరిశీలనలో భాగంగా బుధవారం వినుకొండకుకు వచ్చిన రైల్వే జీఎంను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. చీఫ్ విప్ జీవి సూచన మేరకు వినుకొండ పరిధిలో నెలకొన్న రైల్వే సమస్యలను జీఎం దృష్టికి తీసుకువెళ్లారు. వినుకొండ నుండి అద్దంకి ఒంగోలు వెళ్ళు ప్రధాన రహదారి ఏనుగుపాలెం రోడ్డులో రైల్వే గేట్ వద్ద ప్రయాణికులు నిత్యం ఇబ్బంది పడుతున్నారని, వెంటనే రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైళ్లకు వినుకొండ స్టేషన్లో స్టాప్ ఇవ్వాలని, సోమ, బుధ, శుక్రవారం వయా వినుకొండ స్టేషన్ నుండి వెళ్ళు కొండవీడు, ప్రతి శనివారం వెళ్లే గరీబ్ రథ్, గురువారం వెళ్ళు హౌరా పుట్టపర్తి ఎక్స్‌ప్రెస్ ప్రత్యేక రైళ్లకు వినుకొండ స్టేషన్లో స్టాప్ ఇవ్వటం వలన బెంగళూరు వైపు వెళ్లే ప్రయాణికులకు సౌకర్యార్థంగా ఉంటుందని వివరించారు. అలాగే వినుకొండ నుండి ఉదయం 11:30 నుండి సాయంత్రం 6:00 వరకు గుంటూరు వైపు వెళ్లేందుకు రైలు సర్వీస్ సదుపాయం లేదని, 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వినుకొండ నుండి నంద్యాల వైపు వెళ్లేందుకు రైలు సర్వీస్ లేకపోవడంతో ప్రయాణికులు నిత్యం ఇబ్బంది పడుతున్నారని వెంటనే రైల్వే సర్వీసులు ఏర్పాటు చేయవలసిందిగా విన్నవించారు. అలాగే వినుకొండ నుండి గుంటూరు వైపు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు శావల్యాపురం స్టేషన్లో నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఓఎస్‌డి, టీడీపీ నాయకులు విన్నవించారు.

# పెమ్మసానిని కలిసిన జీఎంసి కమిషనర్ మయూర్ అశోక్



గుంటూరు (చైతన్యరథం): నగర కార్పొరేషన్ కమిషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలను స్వీకరించిన కే.మయూర్ అశోక్ బుధవారం నాడు గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన మౌలిక సదుపాయాల అభివృద్ధి, పట్టణ సౌకర్యాల మెరుగుదల వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. నగరాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో కీలకమని కమిషనర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. గుంటూరు నగర అభివృద్ధికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని ఈ సందర్భంగా పెమ్మసాని భరోసా ఇచ్చారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని తెలిపారు. ఈ మర్యాదపూర్వక సమావేశం గుంటూరు నగర అభివృద్ధికి మరింత ఊతమివ్వనుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు... సంచారపు వైద్య సేవలకు శ్రీకారం



నందిగామ (చైతన్యరథం): పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పోస్టర్ల ఆవిష్కరణ, సంచారపు ఆరోగ్య సేవ వాహనాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. బుధవారం నాడు పశుసంవర్ధక శాఖ అధికారులు మరియు కూటమి నేతలతో కలిసి ఉచిత పశు ఆరోగ్య శిబిరాల పోస్టర్‌ను, సంచారపు పశు ఆరోగ్య సేవ వాహనం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంచారపు ఆరోగ్య సేవ వాహనాన్ని జెండా ఊపి అధికారికంగా ప్రారంభించారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... పశుపోషణ రైతుల జీవనాధారమని, పశువుల ఆరోగ్యం కాపాడితేనే రైతుల ఆర్థిక భద్రత సాధ్యమవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పశు పోషకులకు సులభంగా, ఉచితంగా వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. సంచారపు ఆరోగ్య సేవ వాహనం ద్వారా గ్రామ గ్రామానికి వెళ్లి పశువులకు పరీక్షలు, చికిత్సలు, టీకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రభుత్వ చర్యలను అభినందించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# రూ. 8.70 కోట్లతో వేదగిరి ఆలయాభివృద్ధి

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడి

నెల్లూరు, (చైతన్యరథం): ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 8.70 కోట్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. బుధవారం ఆయన వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఇన్ చార్జ్ మేయర్ రూప్ కుమార్, కమిషనర్ నందన్ తో ఆలయ అభివృద్ధిపై సమీక్షించారు. స్థానిక ప్రజాప్రతినిధులు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి ప్రత్యేక విజ్ఞప్తి మేరకు ఆలయ అభివృద్ధికి దేవాదాయ శాఖ నుంచి నిధులను మంజూరు చేస్తున్నామని మంత్రి ఆనం వెల్లడించారు. పురాతన ఆలయాల పునర్నిర్మాణాలతో నెల్లూరు జిల్లాను ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లాలో 57 ఆలయాలను సుమారు 80 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సూచనల మేరకు నరసింహకొండ ప్రాంతంలో సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు దేవాదాయ శాఖ భూములు 100 ఎకరాలు లీజుకు ఇచ్చేలా ప్రతిపాదనలు రూపొందించామన్నారు. అడిగిన వెంటనే నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి 8.70 కోట్లు నిధులు మంజూరు చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి నెల్లూరు రూరల్ ప్రజలు, నెల్లూరు రూరల్ శాసనసభ్యుల పక్షాన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు నెల్లూరు కార్పొరేషన్ కు 100 ఎకరాల దేవాదాయ శాఖ భూములు లీజుకు కేటాయించేందుకు అంగీకరించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## గిద్దలూరు రైల్వేస్టేషన్ తనిఖీ

గిద్దలూరు, (చైతన్యరథం): గిద్దలూరు రైల్వే స్టేషన్ను సికింద్రాబాద్ రైల్వే జనరల్ మేనేజర్ సంజీవ్ కుమార్ శ్రీవాత్స గుంటూరు డీఆర్ఎం సుదేష్ణ సేన్ తనిఖీ చేశారు. రైల్వే స్టేషన్ ముందు ఆధునికీకరణ మ్యాప్లను పరిశీలించారు. అనంతరం పాములపల్లె గేటును పరిశీలించి లెవల్ క్రాసింగ్పై అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయనకు గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిశోర్ రెడ్డి, తెదేపా, భాజపా నాయకులు అదనపు రైళ్లు, మౌలిక వసతులు మెరుగు పరచాలని వినతి పత్రం అందజేశారు.



# స్మారకచిహ్నంగా షాహీ మసీదు

## ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ వెల్లడి



నెల్లూరు, (చైతన్యరథం): నగరంలోని బారాషహీద్ ప్రాంగణంలో నిర్మించదలచిన షాహి మసీదు రీ ఇంజనీరింగ్ పనుల్లో భాగంగా ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ నిర్మాణ స్థలాన్ని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత టీడీపీ హయాంలో ఈ మసీదు నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు మంజూరు చేశామని వైసీపీ ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేసిందని తెలిపారు. మంత్రి నారాయణ రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తాను అద్భుతంగా నిర్మించదలిచామని అందుకే ఆలస్యమైందని తెలిపారు. రంజాన్, బక్రీద్, రొట్టెల పండుగకు దీనిని ఎక్కువగా ఉపయోగిస్తామని తెలిపారు. గతంలో షెడ్డు వేయదలచి నిర్మాణం ప్రారంభించారని, ఇప్పుడు దానిని స్లాబ్ కింద మార్చేందుకు రీ ఇంజనీరింగ్ చేస్తున్నామని తెలిపారు. టూరిజం అభివృద్ధి చేసేందుకు, దీనిని అద్భుతమైన స్మారక చిహ్నంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పదికాలాలపాటు నిలబడాలని, ఉపయోగపడాలని ప్రతి విషయాన్ని సూక్ష్మంగా గమనించి చేస్తున్నామని అందుకే ఆలస్యం అయిందని తెలిపారు. మసీదు నిర్మాణానికి జీఎస్టీతో కలిపి 16.5 కోట్లు అవుతుందని దీనిని త్వరలో ప్రారంభిస్తామని గతంలో లాగా నిర్మాణం ఆగదని మాక్సిమం ఒక నెలలోపు టెండర్లు పిలుస్తామని తెలిపారు. స్ట్రక్చరల్ డిజైన్ల వల్ల ఆలస్యమైందని పరితగతిన పూర్తి చేసి అద్భుతమైన స్మారక చిహ్నంగా మార్చి ప్రజలకు అంకితం చేస్తామని తెలిపారు. వారితో పాటు జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొయినుద్దీన్, ఇంతియాజ్ ఉన్నారు.



# వైభవంగా రథసప్తమి వేడుకలు

## అధికారులకు టీటీడీ ఈవో అనిల్ సింఘాల్ ఆదేశాలు

తిరుమల, (చైతన్యరథం): ఈ నెల 25న రథ సప్తమిని వైభవంగా నిర్వహించాలని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్లో బుధవారం తితిదే అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి జిల్లా, తితిదే అధికారులతో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాలు, అద్దాలు, రద్దీ నిర్వహణ, స్వచ్ఛ కార్యక్రమాలు, అత్యవసర సేవల విషయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, గ్యాలరీల్లో, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎస్?డీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.రథసప్తమి రోజున వాహన సేవల వివరాలు వెల్లడించారు. తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు సూర్యప్రభ వాహనం, ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం, ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం, లి మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం, మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం, సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం, సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనం, రథ సప్తమి నేపథ్యంలో స్వామివారి ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు చేశారు. చంటి బిడ్డల. తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల ప్రివిలేజ్ దర్శనాలూ నిలిపివేస్తున్నట్లు తితిదే వెల్లడించింది. తిరుపతిలో జనవరి 24 నుంచి 26 వరకు స్లాటెడ్ దర్శనం టోకెన్ల జారీని రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతోపాటు బ్రేక్ దర్శనాలకు సంబంధించి జనవరి 24న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తితిదే తెలిపింది.



**తిరుపతి, (చైతన్యరథం): తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయానికి తిరుపతికి చెందిన భక్తుడు మురళి రూ.18 లక్షలు విలువైన వంట పాత్రలను విరాళంగా అందించారు. శ్రీ గోవిందరాజస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు అందించే ప్రసాదాల తయారీకి వీటిని ఉపయోగించనున్నారు. ఈ మేరకు బుధవారం తితిదే ఎప్పి అండ్ సీఏవో బాలాజీకి అందజేశారు. ఈ సందర్భంగా దాతను తితిదే అధికారులు అభినందించారు.**



**"బాల్య వివాహ విముక్తి ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న "ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మహిళా, శిశు,వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ కమిటీ సభ్యురాలు ఎమ్మెల్యే సింధూర రెడ్డి**

# అరకు కాఫీని అంతా ప్రోత్సహించాలి

## మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పిలుపు



నంద్యాల గాంధీచౌక్: అరకు కాఫీని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లో కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తిక్లతో కలిసి అరకు కాఫీ స్టాల్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అరకు కాఫీకి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సహిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రతి కలెక్టర్ కార్యాలయంలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందన్నారు. డ్వాక్రా గ్రూపు సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతోనే కలెక్టరేట్లో స్థలం ఇచ్చి అరకు టీ స్టాల్ కోసం లోన్ మంజూరు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రామునాయక్, డీఆర్డీఏ పీడీ శ్రీధర్ రెడ్డి, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి కలెక్టరేట్ నందు తిరుపతి జిల్లాలో మహిళలు, పిల్లలు, వికలాంగులు డ వృద్ధులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీ సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

# చిల్లర వేషాలేస్తే పోలీసులు తాట తీస్తారు

## వైసీపీ మూకలకు పరిటాల శ్రీరామ్ హెచ్చరిక



ధర్మవరం, (చైతన్యరథం): శాంతియుతంగా ఉన్న ధర్మవరంలో వైషమ్యాలు సృష్టించాలని చూస్తే ఊరుకోమని తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండల పరిధిలోని పోతుకుంటలో చర్చిపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. చర్చిపై దాడి సంఘటనను తెలుసుకుని బుధవారం ఆయన అక్కడికి వెళ్లారు. చర్చిని పరిశీలించి ఘటన ఎలా జరిగిందన్నది ఆరా తీశారు. అధైర్యపడవద్దని.. ఈ దాడి చేసిన వారిని కచ్చితంగా పోలీసులు పట్టుకుంటారన్నారు. చర్చిలో దెబ్బతిన్న వస్తువుల కొనుగోలుకు శ్రీరామ్ రూ.30వేల ఆర్థిక సాయం చేశారు. భవిష్యత్‌లో కూడా ఇలాంటివి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గత 15ఏళ్లుగా ఇక్కడ చర్చి ఉందని, చుట్టుప్రక్కల ప్రాంతాల వారు కూడా ఇక్కడికి వచ్చి ప్రార్థనలు చేస్తుంటారన్నారు. ఎవరికీ ఇబ్బంది కల్గించని వాతావరణం ఉండేదన్నారు. కానీ కొందరు ఆకతాయిలు చర్చిపై దాడి చేసి సామగ్రిని ధ్వంసం చేయడం, నిప్పు పెట్టడం వంటివి హేయమైన చర్యలంటూ శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

వారి చిల్లర పనుల వలన ఇక్కడ ప్రజల మధ్య వైషమ్యాలు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ఒకరికొకరు స్నేహపూర్వక వాతావరణంలో ఉన్నవారు పెడార్థాలు తీసుకునే అవకాశం ఉందన్నారు. అందుకే ఈ సంఘటనలో బాధ్యులను పట్టుకుని కఠిన చర్యలు తీసుకునే విధంగా చూడాలని పోలీసులను కోరామన్నారు. డీఎస్పీ సహా మొత్తం సిబ్బంది దీనిపై విచారణ చేస్తున్నారన్నారు. ధర్మవరంలో ఇలాంటి చర్యలను సహించేది లేదని.. ప్రభుత్వం ఎవర్నీ ఉపేక్షించదని పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు.





# రైతు కష్టాన్ని వృథా కానివ్వం : బీటెక్ రవి

పులివెందుల, (చైతన్యరథం): మండల పరిధిలోని మోటున్నతలపల్లె గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా నష్టపోయిన అరటి తోటలను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన దగ్ధమైన పంటను, కాలిపోయిన వ్యవసాయ పరికరాలను స్వయంగా చూసి చలించిపోయారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ చేతికి అందే దశలో ఉన్న అరటి పంట అగ్నికి ఆహుతి కావడం అత్యంత బాధాకరమన్నారు. కేవలం పంట మాత్రమే కాకుండా, లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసుకున్న డ్రిప్ పరికరాలు, బోర్ మోటర్లు పూర్తిగా కాలిపోవడంతో రైతు కోలుకోలేని దెబ్బ తిన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు కష్టాన్ని వృథా పోనివ్వమని ఆయన హామీ ఇచ్చారు. అగ్నిప్రమాద నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలని సంబంధిత ఉద్యానవన రెవెన్యూ శాఖ అధికారులను కోరారు. బాధిత రైతులకు ప్రభుత్వం తరపున పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతుల పక్షపాతి అని, ఆపదలో ఉన్న ప్రతి రైతును ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్, పులివెందుల మండల సింగిల్ విండో అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, పుష్పనాథ రెడ్డి,పుష్పగిరి స్కూల్ కరస్పాండెంట్ ఓబుల్ రెడ్డి,గంగాధర్ యాదవ్,ప్రసాద్ యాదవ్, జయకుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

## కలెక్టర్ డాక్టర్ ఏ సిరి ఆదేశం



ఆదోని, (చైతన్యరథం): జిల్లాలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ఉగాది నాటికి 14 వేల ఇంటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆదోని మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో డివిజన్లో లో ఇళ్ల నిర్మాణాల పురోగతిపై జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిరంజీవితో కలిసి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఏజెన్సీలతో సమావేశం నిర్వహించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పీఎంఏవై-1, పీఎంఏవై-2తోపాటు ఇప్పటికే ప్రారంభమైన అన్ని గృహ నిర్మాణాలను మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలోమ హౌసింగ్ పీడీ చిరంజీవి, ఇన్చార్జి సబ్ కలెక్టర్ అజయ్కుమార్, ఎంపీడీవోలు, హౌసింగ్ ఇంజినీర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# శ్రీ రాఘవేంద్రుని సన్నిధిలో టీడీపీ నేతలు

మంత్రాలయం, (చైతన్యరథం): మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్ర స్వామిని ఎమ్మెల్సీ బీటీ.నాయుడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొని,ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో వారితో పాటు ముఖ్యులు డాక్టర్ గురు రాజా, మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి, పి తిక్కా రెడ్డి, వైకుంఠం ప్రసాద్, పల్లెపాడు రామిరెడ్డి, సురేష్ నాయుడు, మారుతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# అంతరిక్షయానం నా దృక్పథాన్ని మార్చేసింది

## వ్యోమగామి సునీతా విలియమ్స్



అంతరిక్షయానం తనలో ఎంతో మార్పు తీసుకువచ్చిందని భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ పేర్కొన్నారు. అంతరిక్షం నుంచి భూమిని ఓ గ్రహంగా చూసినప్పుడు.. జీవితం పట్ల తన దృక్పథాన్ని మార్చివేసిందన్నారు. పలు అంశాలపై మనుషుల మధ్య విభేదాలు, గొడవలు పడటం చాలా సిల్లీగా అనిపిస్తుందన్నారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, 'ఐస్ ఆన్ స్టార్స్, ఫీట్ ఆన్ ది గ్రౌండ్' అనే అంశంపై మాట్లాడారు. ఈ సందర్భంగా అంతరిక్షయానంలో తన అనుభవాలను పంచుకున్నారు. "మనం అంతరిక్షానికి వెళ్లినప్పుడు ప్రతిఒక్కరూ తమ ఇల్లు ఎక్కడుందని వెతకాలనే అనుకుంటారు. నా తండ్రి భారత్‌కు చెందిన వారు. తల్లి స్లోవేనియా వ్యక్తి. అందుకే మొదట ఈ ప్రదేశాల గురించే చూశా. తొలుత నిర్దిష్ట ప్రదేశం (ఇల్లు) కోసం వెతికినా.. చివరకు భూమి అంతా ఒకటేనని తెలుసుకుంటాం. సముద్రాలు, మారుతున్న కాలాలు, ధృవాలు, ఇలా అంతరిక్షం నుంచి అద్భుతమైన ఈ గ్రహాన్ని చూసినప్పుడు జీవితం పట్ల ఆలోచనా ధోరణి మారుతుంది. వ్యక్తుల మధ్య విభేదాలపై మన అభిప్రాయాన్ని మారుస్తుంది. మనమంతా ఒక్కటే కదా, కలిసి మెలిసి పనిచేయాలనే భావనను కలిగిస్తుంది. అంతేకాదు, ఓ ఇల్లులాగా కుటుంబంలో వాదనల గురించి అర్థం చేసుకుంటా. కానీ, వాస్తవం ఏంటంటే. అంతరిక్షం నుంచి భూమిని చూసినప్పుడు ఇవి సిల్లీగా అనిపిస్తాయి" అని సునీతా విలియమ్స్ పేర్కొన్నారు. ఎప్పుడైనా దేనిగురించైనా భయపడ్డారా? అనే ప్రశ్నకు బదులిస్తూ చాలా విషయాలకు భయపడతానని, తాను నివాసముండే చోట ఎలుగుబంట్లు ఉన్నాయని నవ్వుతూ సమాధానమిచ్చారు. నాసాలో దాదాపు మూడు దశాబ్దాలు పనిచేసిన సునీతా విలియమ్స్, గతేడాది డిసెంబర్ 27న పదవీ విరమణ చేశారు. ఈ క్రమంలో మూడుసార్లు అంతరిక్షయానం చేశారు. ఐఎస్ఎస్‌లో 608 రోజులు ఉండి సుదీర్ఘ కాలం అంతరిక్షయానం చేసిన వ్యోమగాముల జాబితాలో చేరారు. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్నారు.



# యూపీలో కూలిన మిలటరీ విమానం

## విచారణకు ఆదేశించిన అధికారులు

ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మిలిటరీ శిక్షణ విమానం కూలింది. సాధారణ శిక్షణలో ఉండగా స్థానిక కేపీ కాలేజీ సమీపంలోని చెరువులో ఆర్మీ విమానం కూలినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న ఇద్దరు పైలట్లు సురక్షితంగా బయటపడ్డారని తెలిపారు. పౌరుల ఆస్తులకు ఎలాంటి నష్టం వాటిల్లలేదన్నారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. అయితే ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన శిక్షణ విమానాలు తరచూ ప్రమాదానికి గురవుతుండడానికి గల కారణాలపై దర్యాప్తు చేయాలని ఎయిర్ ఫోర్స్ కోర్టు అధికారులను ఆదేశించింది.

# నేనలా అనను.. అన్నానంటే నమ్మొద్దు...!

## ఫేక్ ప్రచారంపై రాజ్యసభ ఎంపీ సుధామూర్తి స్పష్టీకరణ



ప్రస్తుత కృత్రిమమేధ యుగంలో సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు చాలామంది ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్యల్లో డీప్ ఫేక్ కూడా ఒకటి. రాజ్యసభ ఎంపీ సుధామూర్తి పెట్టుబడి స్వీయప్రచారం చేస్తున్నట్లుగా ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. తాజాగా దీనిపై సుధామూర్తి స్పందించారు. అవి నకిలీవని, వాటిని నమ్మొద్దని పేర్కొన్నారు. ఎక్స్ వేదికగా ఆమె ఓ వీడియో విడుదల చేశారు. రూ.20 వేలు పెట్టుబడి పెడితే.. పది రెట్లు రాబడి వస్తోందంటూ తాను చెప్పినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు నకిలీవని సుధామూర్తి పేర్కొన్నారు. ఈ డీప్ ఫేక్ వీడియోలను చూసి ప్రజలు మోసపోవద్దని. కోరారు. వీటిని నమ్మి తనకు తెలిసినవారు డబ్బులు పోగొట్టుకున్నారని వెల్లడించారు. తాను ఎప్పుడూ ఆర్థిక పెట్టుబడుల గురించి మాట్లాడనని, ఇలాంటి వీడియోలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక గత నెలలో కూడా సుధామూర్తి ఇలాంటి హెచ్చరికలే చేశారు. అధిక రాబడులు పొందడానికి తాను సూచించిన సంస్థల్లో పెట్టుబడులు పెట్టాలంటూ ఆమె చెబుతున్నట్లుగా ఉన్న వీడియో వైరల్ అయ్యింది. అవి ఫేక్ అని, వాటిని నమ్మొదని ఆమె పేర్కొన్నారు.

# ముస్లీం నిఖాల్లో శ్రీరాముడి పాటలు

బీహార్‌లోని గయా, ఔరంగాబాద్ సరిహద్దులో గల పీరు, బంతారా గ్రామాలు భారతీయ సంస్కృతిలోని వైవిధ్యానికి సజీవ సాక్ష్యాలు. ఈ గ్రామాల ముస్లింలు ఇస్లాం మతాన్ని అనుసరిస్తున్నప్పటికీ, వారి ఇళ్లలో శుభకార్యాలు హిందూ పద్ధతుల్లోనే జరుగుతాయి. మసీదులో నికాహ్ జరిపాక, ఇంటి వద్ద హిందూ ఆచారాలే పాటిస్తారు. వధువు నుదుట సిందూరం అలంకరిస్తారు. పెళ్లిపందిరిలో నాగలితో భూమిని దున్నుతారు. ఈ రెండు గ్రామాల్లో సుమారు వెయ్యి ముస్లిం కుటుంబాలు ఉన్నాయి. వీరి ఇళ్లలో వివాహ వేడుకలు మొదలైతే శ్రీరాముడి కీర్తనలు వినిపిస్తాయి. హల్దీ వేడుకలో మహిళలు జానపద గీతాలను ఆలపిస్తారు. ఈ ఆచారాల వెనుక 600 ఏళ్ల చరిత్ర ఉందని గ్రామస్థులు చెబుతారు. 14వ శతాబ్దంలోని ఫిరోజ్ షా తుగ్లక్ పాలనలో స్థానిక జమీందార్ల కుటుంబాలు ఇస్లాం మతాన్ని స్వీకరించాయి. మతం మారినా, తమ పూర్వీకుల నుంచి వస్తున్న హిందూ సంప్రదాయాలను కొనసాగించిన వీరు తాము హిందూ భూమిహార్ల వంశస్థులమని చెబుతారు.

# గణతంత్ర దినోత్సవంలో అలజడికి ఉగ్రవాదుల కుట్ర

పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ (జీఎమ్) భారత్‌లో ఉగ్రదాడులకు ప్లాన్ చేస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందుకు గణతంత్ర దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ దేశానికి చెందిన నిఘా సంస్థ ఐఎస్ఐ ఉగ్రవాదులకు సహకరిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో జనవరి 26న భీకరదాడులకు పాల్పడేందుకు "26-26" అనే కోడ్ నేమ్ పెట్టుకున్నట్లు తెలిపాయి. గణతంత్ర వేడుకలకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతో దాడులకు దిగవచ్చని తెలిపాయి. నిఘా వర్గాల సమాచారంతో అప్రమత్తమైన అధికారులు సరిహద్దులు సహా జమ్మూ కశ్మీర్, ఢిల్లీ, పంజాబ్ వంటి కీలక ప్రాంతాల్లో భద్రతా చర్యలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో పలువురు అనుమానితుల ఫొటోలతో ఢిల్లీ పోలీసులు వాంటెడ్ నోటీసులు జారీ చేశారు. వారిని ఎక్కడైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాల్సిందిగా ప్రజలకు పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో ఉగ్రవాద భావజాలాన్ని ప్రచారం చేస్తున్న కొందరు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితులు సామాజిక మాధ్యమాలలో విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూ, జమ్మూ కశ్మీర్, పంజాబ్, ఢిల్లీ, హరియాణాలోని యువకులను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించామన్నారు.




# సాంస్కృతిక వారసత్వ క్షేత్రాల్లో యూపీఐ సేవలు




దేశంలోని అన్ని సాంస్కృతిక వారసత్వ ప్రదేశాల్లో యూపీఐ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకోసం భారత పురావస్తు సర్వే సంస్థతో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) అనుబంధ సంస్థ చర్చలు జరుపుతోంది. అన్ని హెరిటేజ్ సైట్లలోని టికెట్ కౌంటర్ల వద్ద భీమ్ యూపీఐ సేవలను త్వరలో ప్రారంభించనుంది. ప్రస్తుతం ఏఎస్ఐ పోర్టల్ ద్వారా సందర్శకులు ఆన్లైన్లో టికెట్లు బుక్ చేసుకునే వెసులుబాటు ఉంది. ఆఫ్లైన్లో నేరుగా నగదు ద్వారానే టికెట్ల విక్రయాలు జరుగుతున్నాయి. డిజిటల్ పేమెంట్లు అనుమతించడం లేదు. ఈ నేపథ్యంలోనే ఆయా ప్రాంతాల్లో టికెట్ కౌంటర్ల వద్ద డిజిటల్ సేవలను తీసుకురానున్నట్లు సంస్థ ఎండీ, సీఈఓ నటరాజన్ తెలిపారు. పర్యటకులకు సులభంగా ఉండేలా క్యూఆర్ కోడ్‌లను అమర్చుతామన్నారు. ఇలా చెల్లింపులు చేసేటప్పుడు క్యాష్‌బ్యాక్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

# గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేస్తే సైబర్ నేరాలకు ఇట్టే చెక్

## బెంగళూరు నగర పోలీసు కమిషనర్ సీమంత కుమార్ సింగ్




రూ.216 కోట్లను జప్తు చేసి. సంబంధిత వ్యక్తులకు అందజేసినట్లు బెంగళూరు నగర పోలీసు కమిషనర్ సీమంత కుమార్ సింగ్ తెలిపారు. గోల్డెన్ అవర్లో (మోసపోయిన గంటలోపు) ఫిర్యాదు. చేస్తే నిందితుల ఖాతాలోకి నగదు చేరేలోగా అడ్డుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ విధానంలో ఇంత మొత్తంలో నగదును రికవరీ చేయడం దేశంలో ప్రథమమని మంగళవారం ఇక్కడ వెల్లడించారు. సీపీ వివరాల ప్రకారం బెంగళూరులోని గ్రూప్ ఫార్మా అనే కంపెనీ హైదరాబాద్లోని రెడ్డీస్ ల్యాబొరేటరీస్‌తో లావాదేవీలను నిర్వహించేది. ఇది గమనించిన నైజీరియాకు చెందిన నిందితులు గతేడాది గ్రూప్ ఫార్మా పేరిట నకిలీ ఈ-మెయిల్ ఖాతా తెరిచి.. దాంతో రెడ్డీస్ ప్రతినిధులతో సంప్రదింపులు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల వచ్చిన ఓ మెయిల్‌ను విశ్వసించిన రెడ్డీస్ ల్యాబొరేటరీస్ ప్రతినిధులు రూ.2.16 కోట్లను సూచించిన ఖాతాకు బదిలీ చేశారు. ఆ తర్వాత వెంటనే మోసపోయినట్లు గుర్తించి గ్రూప్ ఫార్మా సాయంతో బెంగళూరులోని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే చర్యలు చేపట్టిన పోలీసులు నగదు జమైన ఖాతాలు గుజరాతు చెందినవని తెలుసుకొని, వాటిని జప్తు చేశారు. ఆ మొత్తాన్ని నిందితులు డ్రా చేసుకోకుండా, అడ్డుకున్నారు. అనంతరం మొత్తాన్ని తిరిగి రాబట్టి చట్టపర ప్రక్రియలు పూర్తిచేసి రెడ్డీస్ ప్రతినిధులకు అందించినట్లు సీపీ తెలిపారు.

చైతన్యరథం

# గ్రేట్ దావోస్ డివోర్స్..

## ట్రంప్ గ్రీన్‌లాండ్ ఎత్తుగడలకు - ముగింపు పలకాలని మిత్రదేశాలు నిర్ణయం



దావోస్: గ్రీన్‌లాండ్ విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పట్టువిడుపుల్లేని ధోరణి సాగిస్తున్నారు. తమకు మద్దతు ప్రకటిం చని మిత్రదేశాలపై సుంకాలతో విరుచుకుపడుతున్నారు. దారికి రాకుంటే మరిన్ని సుంకాలు విధిస్తామంటూ హెచ్చరిస్తున్నారు. దీనిపై డెన్మార్, యూరోపియన్ దేశాల నుంచి వ్యతిరేకత వ్యక్తమ వుతుండగా, దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక ఫోరం వార్షిక సమావేశంలో డెన్మార్క్ ఆర్కిటిక్ ఐలాండ్ విషయంలో ఐక్యంగా వ్యవహరించాలని అమెరికా మిత్రదేశాలు కీలక నిర్ణయం తీసు కున్నాయి. ట్రంప్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థలను తలకిందులు చేస్తుండటంపై మండిపడ్డాయి.

**బలవంతపు చట్టానికి లొంగొద్దు**

నిబంధలు లేని ప్రపంచంలోకి వెళ్తున్నామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఈ సందర్భంగా విమర్శలు గుప్పించారు. సామ్రాజ్యవాదం మళ్లీ పురుడుపోసుకుంటోందని ట్రంప్ గ్రీన్‌లాండ్ హెచ్చరికలపై వ్యాఖ్యానించారు. బలవంతపు చట్టానికి ఐరోపా సమాఖ్య (ఈయూ) లొంగకూడదన్నారు. అమెరికాకు వ్యతిరేకంగా ఈయూ తన యాటీ–కోఎర్షన్ ఇన్‌స్ట్రుమెంట్‌ను ఉపయోగించాల్సి వస్తుందనేది పిచ్చి ఆలోచన అన్నారు. 'మనం ఎక్కువ వృద్ధిని కోరు కుంటున్నాం. ప్రపంచంలో ఎక్కువ స్థిరత్వాన్ని కోరుకుంటున్నాం. బెదిరింపులకు బదులుగా గౌరవాన్ని, క్రూరత్వానికి బదులుగా చట్టబద్ధతను కోరుకుంటున్నాం' అని అన్నారు. దావోస్ సదస్సు కోసం ట్రంప్ స్విట్జర్లాండ్‌కు చేరుకోవడానికి ముందు మెక్రాన్ ఈ వ్యాఖ్యలు చేశారు. మెక్రాన్ ఈ సమావేశంలో సన్ గ్లాసెస్‌తో పాల్గొనడం కూడా ఆసక్తికరమైంది. ట్రంప్‌కు ఏదైనా సందేశం ఇస్తున్నారా అంటూ వరుస పోస్టులు రావడంపై ఆయన వెంటనే స్పందించారు. తనకు చిన్నపాటి కంటి సమస్య ఉందని వెల్లడించారు.

**యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలి స్పందన**

కాగా, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సెలా వాన్ డెర్ లేయన్ సైతం తన ప్రసంగంలో నేరుగా ట్రంప్ పేరును ప్రస్తావిం చకుండానే ప్రపంచంలో వస్తున్న భారీ మార్పులకు ప్రతిస్పందిం చాల్సిన అవసరం ఉందన్నారు. మార్పుల వేగం, పరిణామం యూరప్‌లో స్వాతంత్ర్యంపై ఏకాభిప్రాయాన్ని పెంచిందని పేర్కొ న్నారు. నూతన స్వతంత్ర యూరప్‌?ను నిర్మించుకునేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకునే సమయం వచ్చిందన్నారు. బెల్జి యం ప్రధానమంత్రి బార్ట్ డి వెవర్ మాట్లాడుతూ 27 సభ్య దేశాల ఐరోపా సమాఖ్య ఒక 'కూడలి'లో ఉందని, ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా మద్దతు, ట్రంప్‌ను శాంతింపచేసేందుకు ప్రయత్నించిన తర్వాత ఎదుర్కొని అతి దారుణ పరిస్థితి నుంచి ఎలా బయటపడాలో నిర్ణయించుకోవాలన్నారు. గ్రీన్‌లాండ్ విషయంలో సుంకాలు విధిస్తామంటూ ట్రంప్ చేస్తున్న బెదిరింపు లపై మాట్లా డుతూ.. 'సంతోషకరమైన సేవకుడిగా ఉండటం ఒక విషయం. దుర్భరమైన బానిసగా ఉండటం మరొకటి. ఇప్పుడు మీరు వెనక్కి తగ్గితే గౌరవాన్ని కోల్పోతారు. అందుకే మనం ఏకం కావాలి. మీరు లక్ష్మణ రేఖను దాటారని ట్రంప్‌కు చెప్పాలి. మనం కలిసి కట్టుగా నిలబడతామా, విడిపోతామా' అని ఆయన ప్రశ్నించారు. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నే మరింత ఘాటుగా స్పందిం చారు. అమెరికా సార్వభౌమ్యంలోని ప్రపంచ పాలనా వ్యవస్థ ఒక విచ్ఛిన్నాన్ని ఎదుర్కొంటోందన్నారు. మనం పరివర్తనలో కాదు, విచ్ఛిన్నంలో ఉన్నామని పేర్కొన్నారు. అంతర్జాతీయ నియమాల ఆధారిత క్రమం కథ పాక్షికంగా అబద్ధమని మనకు తెలుసునని, బలవంతులు సౌకర్యవంతంగా ఉన్నప్పుడు తమను తాము మినహా యించుకుంటారని, బాధితుడు, నిందితుడి గుర్తింపును బట్టి వేర్వే రు కఠినత్వంతో చట్టాన్ని వర్తింపజేస్తారని అన్నారు.

# హత్యకు కుట్ర చేశారో..భూస్థాపితమే..

## - ఇరాన్‌కు ట్రంప్ మళ్లీ వార్నింగ్



వాషింగ్టన్: తమ దేశంలో నెలకొన్న పరిస్థితులకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కారణమని ఇరానియన్లు భావిస్తున్నారు. అలాగే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం ఇరాన్‌లో రాజకీయ పరిస్థితులు మారాలని బలంగా ఆకాంక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో అమెరికా అధ్యక్షు డు డొనాల్డ్ ట్రంప్ ఓ మీడియాకు తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇరాన్‌కు మళ్లీ వార్నింగ్ ఇచ్చారు. తనపై ఇరాన్ హత్యకు పాల్ప డితే.. ఆ దేశాన్ని అమెరికా భూస్థాపితం చేస్తుందని యూఎస్ అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. గతేడాది డిసెంబర్ నుంచి పాలకులకు వ్యతిరేకంగా ఇరాన్‌లో ప్రజలు నిరసనబాట పట్టారు. ఈ నిరసనల్లో దాదాపు 5 వేల మంది మృతిచెందగా.. సుమారు 26 వేల మంది అరెస్టైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తమ దేశంలో నెలకొన్న ఈ పరిస్థితులన్నిటికీ అమెరికా అధ్యక్షుడు ట్రంపే కారణమని ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ ఇప్పటికే ఆరోపించారు. మరోవైపు.. ఇరాన్‌లో నాయకత్వం మారాల్సిన అవసరముందంటూ ఆ దేశంలో నిరసనలకు దిగిన వారికి మద్దతుగా ట్రంప్ వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తమ నాయకుడే లక్ష్యంగా ఏదైనా దురాక్రమణ జరిగితే.. దానిని తాము దీటుగా ఎదుర్కొంటామంటూ అమెరికాకు ఇరాన్ తీవ్ర స్వరంతో హెచ్చరించింది. అయి తే.. దీనిపై ట్రంప్ స్పందిస్తూ తనపై ఏదైనా హత్యాయత్నం జరిగి.. దాని వెనక ఇరాన్ హస్తముందని తేలితే.. ఆ దేశాన్ని తుడిచి పెట్టేయాలని తన సలహాదారులను ఆదేశించినట్లు ట్రంప్ ఇప్పటికే వెల్లడించారు. అవే వ్యాఖ్యలనే ట్రంప్ మరోసారి చేయడం గమనార్హం.

# నాలుగో బిడ్డకు తండ్రి కానున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్



అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఉషా వాన్స్ దంపతులు శుభవార్త చెప్పారు. ఈ ఏడాది జూలై చివరి వారం నాటికి మా ఇంటికి కొత్త అతిథి రాబోతున్నాడు, బాబు పుట్టబోతున్నాడని తెలిపారు. ఈ అద్భుతమైన సందర్భంలో తన కుటుంబానికి అండగా నిలుస్తున్న వారు, దేశం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న సిబ్బంది, తమకు వైద్య సేవలు అందిస్తున్న మిలిటరీ వైద్యులకు జేడీ వాన్స్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిష్ఠాత్మకమైన యేల్ లా స్కూల్‌లో జేడీ వాన్స్, భారతీయ మూలాలు ఉన్న ఉష చిలుకూరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. పెద్దల అంగీకారంతో 2014లో ఇద్దరూ పెళ్లి చేసుకున్నారు. ఈ జంట కు ఇప్పటికే ముగ్గురు సంతానం. వారిలో ఇద్దరు కుమారులు ఇవాన్, వివేక్.. ఒక కుమార్తె అమెల్ ఉన్నారు. జేడీ వాన్స్ రాజకీయ ప్రస్థానంలో ఉష కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారు.

# నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ పదవీ విరమణ



నాసా వ్యోమగామి సునిత విలియమ్స్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తాజాగా సునిత విలియమ్స్ కీలక ప్రకటన చేశారు. నాసా నుంచి రిటైర్మెంట్ అవుతున్నట్లు ప్రకటించారు. 1998 లో ఏజెన్సీలో చేరినప్పటి నుంచి అంతరిక్ష విమాన రికార్డులు సృష్టించింది. 27 ఏళ్ల పాటు సుదీర్ఘ సేవలు అందించారు. సునిత విలియమ్స్ మూడు సార్లు ఐఎస్ఎస్ యాత్రలను పూర్తి చేసి, మొత్తం 608 రోజులు అంతరిక్షంలో గడిపారు. ఒక మహిళా వ్యోమగామిగా అత్యధిక సమయం (62 గంటలు) స్పేస్ వాక్ చేసిన రికార్డును కూడా ఆమె సొంతం చేసుకున్నారు. విలియమ్స్ మొదటిసారిగా 2006లో డిస్కవరీ స్పేస్ షటిల్‌లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శిం చారు. 2012లో రష్యన్ సోయుజ్ క్యాప్సూల్‌లో కక్ష్యలోకి తిరిగి వచ్చారు. ఆమె తన చివరి మిషన్‌లో భాగంగా జూన్ 2024లో బోయింగ్ స్టార్ లైనర్ ద్వారా అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల అక్కడ 9 నెలల పాటు ఉండాల్సి వచ్చింది. మార్చి 2025 లో స్పేస్ క్రూ డ్రాగన్ నౌక ద్వారా సురక్షితంగా భూమికి తిరిగి వచ్చారు.

# ట్రంప్ విమానంలో సాంకేతిక లోపం



స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సు జరుగుతోంది. దీనికి హాజరయ్యేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అధికారిక విమానం ఎయిర్‌ఫోర్స్ వన్‌లో బయల్దేరారు. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే అందులో సాంకేతిక సమస్య తలెత్తింది. ప్రెస్ క్యాబిన్‌లో కొద్దిసేపు లైట్లు ఆగిపోయినట్లు సమాచారం. దీంతో అప్రమత్తమైన విమానయాన సిబ్బంది.. వెంటనే ఆ ఫ్లైట్‌ను వెనక్కి తిప్పి వాషింగ్టన్ సమీపంలోని జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఆ తర్వాత ట్రంప్ మరో విమా నంలో తమ ప్రయాణం కొనసాగించారు. 2024లోనూ ట్రంప్ ప్రైవేట్ విమానం ఒకటి మోంటానాకు వెళ్తుండగా సాంకేతిక లోపం తలెత్తింది. నాడు కూడా..ఆ ఫ్లైట్‌ను బిలింగ్స్ విమానాశ్రయంలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది.

# దావోస్‌లో రెచ్చిపోయిన మోసగాళ్లు

## నకిలీ వీఐపీ పాస్‌లతో బురిడీ!




స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సు–2026 జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సదస్సులో కేటుగాళ్లు రెచ్చిపోయారు. అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ పాల్గొనన్ను కీలక వేదికను మోసగాళ్లు టార్గెట్ చేసుకున్నారు. ట్రంప్‌తో భేటీ అయ్యేందుకు యూఎస్‌ఏ హౌస్‌కు ప్రవేశం కల్పిస్తామంటూ పలువురు వ్యాపార వేత్తలకు, బిలియనీర్లకు నకిలీ వీఐపీ పాస్‌లు విక్రయించారు కేటుగాళ్లు. అయితే.. అధికారుల తనిఖీల్లో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సందర్శకులు ఇలాంటి పాస్‌లు కొన వద్దని దావోస్ సదస్సు నిర్వాహకులు హెచ్చరించారు. ఈ ఏడాది దావోస్ సదస్సులో నకిలీ వీఐపీ పాస్‌లు ఎక్కువగా అమ్ముడుపో యాయని నిర్వాహకులు పేర్కొన్నారు. పలు దేశాల అధినేతలతో కలవాలనే బిలియనీర్ల బలహీనతను కొందరు కేటుగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుని మోసాలకు పాల్పడుతున్నారన్నారు.








# న్యూజిలాండ్‌తో టీ20..భారత్ ఘన విజయం

నాగుర్: న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత్ 48 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా 7 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో న్యూజిలాండ్ 190/7కి పరిమితమైంది. గ్లెన్ ఫిలిప్స్ (78; 40 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లు) రాణించగా.. మార్క్ చాప్మన్ (39), టిమ్ రాబిన్సన్ (21) డారెల్ మిచెల్ (28), శాంట్నర్ (20) రన్స్ చేశారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 2, శివమ్ దూబె 2, అర్షదీప్ సింగ్, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్ తలో వికెట్ తీశారు. ఈ విజయంతో ఐదు మ్యాచ్ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో టీ20 శుక్రవారం (జనవరి 23) రాయపూర్‌లో జరగనుంది. భారత బ్యాటర్లలో ఓపెనర్ అభిషేక్ శర్మ (84; 35 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్‌తో అలరించాడు. చివర్లో రింకు సింగ్ (44; 20 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు) మెరుపులు మెరిపించాడు. సూర్యకుమార్ యాదవ్ (32), హార్దిక్ పాండ్య (25) పరుగులు చేశారు. సంజు శాంసన్ (10), ఇషాన్ కిషన్ (8), శివమ్ దూబె (9) నిరాశపర్చారు. సూర్యతో కలిసి అభిషేక్ మూడో వికెట్లు 99 పరుగుల భాగస్వామ్యం (47 బంతుల్లో) నెలకొల్పాడు. కివీస్ బౌలర్లలో జాకబ్ డఫీ 2, కైల్ జేమీసన్ 2, క్రిస్టియన్ క్లార్క్, ఇష్ సోధి, మిచెల్ శాంట్నర్ ఒక్కో వికెట్ సాధించారు. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు కలిపి 428 పరుగులు చేశాయి. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన టీ20ల్లో ఇదే అత్యధికం.

**అదరగొట్టిన అభిషేక్ శర్మ**

టీ20ల్లో 5,000 పరుగుల మార్కు అందుకున్నాడు. దీంతో రస్సెల్ (2942)ను అధిగమించి అతి తక్కువ బంతుల్లో (2898) ఈ ఘనత సాధించిన బ్యాటర్‌గా అభిషేక్ రికార్డు సృష్టించాడు.



## ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్..
# అగ్రస్థానంలో డారిల్ మిచెల్

### రెండో స్థానంలో విరాట్ కోహ్లి

న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ డారిల్ మిచెల్ వన్డే క్రికెట్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. తాజా ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో విరాట్ కోహ్లిని వెనక్కి నెట్టి నంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు. భారత్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మిచెల్ చివరి రెండు మ్యాచ్‌ల్లో వరుస సెంచరీలు బాదిన విషయం తెలిసిందే. దీంతో ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి ఎగబాకాడు. భారత్‌తో మూడు వన్డేల సిరీస్‌లో మిచెల్ మొత్తం 352 పరుగులు సాధించాడు. ప్రస్తుతం అతడి ఖాతాలో 845 ఐసీసీ రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి 795 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. చివరి వన్డేలో కోహ్లి అద్భుతమైన శతకం (124) చేసినప్పటికీ, సిరీస్ మొత్తంలో మిచెల్ ప్రదర్శన అతడిని మించి ఉండటంతో అగ్రస్థానం దక్కింది. ఇదిలా ఉండగా, సిరీస్ ప్రారంభంలో నంబర్ వన్‌గా ఉన్న టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ వరుసగా మూడు మ్యాచుల్లో విఫలమవడం తో నాలుగో స్థానానికి పడిపోయాడు. అతడి ఖాతాలో ప్రస్తుతం 757 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఆఫ్ఘనిస్తాన్ బ్యాటర్ ఇబ్రహీం జద్రాన్ ఇటీవల వన్డేలు ఆడకపోయినా ఒక స్థానం ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు.

**టాప్ 10లో కేఎల్ రాహుల్..**

న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో శతకం సాధించిన కేఎల్ రాహుల్.. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్ 10లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం అతడికి 670 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండో వన్డేలో అర్ధశతకం చేయడంతో తన ఐదో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఈ జాబితాలో టాప్ 10లో టీమిండియా ప్లేయర్లే నలుగురు ఉండటం విశేషం.




## మలాయ్‌చుక్ ప్రపంచ రికార్డు

### 51 బంతుల్లో సెంచరీ..జపాన్‌పై ఆసీస్ గెలుపు

### అండర్ 19 వన్డే ప్రపంచకప్‌లో శుభారంభం

వింఢోక్ (నమీబియా): ఆస్ట్రేలియాకు చెందిన విల్ మలాయ్ చుక్ అండర్-19 వన్డే ప్రపంచకప్ చరిత్రలోనే వేగవంతమైన సెంచరీ (51 బంతుల్లో)తో అదరగొట్టాడు. దీంతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఆసీస్ 8 వికెట్లతో జపాన్‌ను ఓడించి సూపర్ సిక్స్‌కు చేరింది. 202 పరుగుల లక్ష్య ఛేదనలో మలాయ్ చుక్ (55 బంతుల్లో 12 ఫోర్లు, 5 సిక్సర్లతో 102) చెలరేగడంతో ఆసీస్ 29.1 ఓవర్లలోనే గెలుపొందింది.



## గిల్ టీ20 కెప్టెన్ అవుతాడు: ఆసీస్ మాజీ కెప్టెన్



భారత క్రికెట్‌లో అత్యంత ప్రతిభావంతమైన బ్యాటర్లలో ఒకడిగా గుర్తింపు పొందిన శుభ్‌మన్ గిల్‌కు టీ20 వరల్డ్ కప్ 2026 జట్టులో చోటు దక్కకపోవడం తీవ్ర చర్చకు దారి తీసింది. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభమయ్యే ఈ మెగా టోర్నీ కోసం బీసీసీఐ ప్రకటించిన జట్టులో గిల్ స్థానం దక్కలేదు. కాగా యువ ప్లేయర్లు ఇషాన్ కిషన్, రింకూ సింగ్‌లకు అవకాశం కల్పించారు. ఈ నిర్ణయంపై అభిమానులు, మాజీ క్రికెటర్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గిల్ భవిష్యత్తుపై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ మాట్లాడాడు. గిల్ తిరిగి జట్టులోకి రావడమే కాకుండా, భవిష్యత్తులో భారత టీ20 జట్టుకు నాయకత్వం వహించే అవకాశమూ ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 'గిల్ ఇంకా పోటీలోనే ఉన్నాడు. జట్టు ఎంపికకు ఒక గడువు ఉండటం వల్లే టీ20 జట్టులో అతడిని తీసు కోలేదు. ప్రస్తుతం గిల్ ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్నాడు. అయితే భారత్‌కు ఓపెనింగ్ బ్యాటర్ల కొరత లేదు. ప్రస్తుతం అతడు కెప్టెన్ కూడా కాదు. అందుకే వరల్డ్ కప్ గెలవాలన్న ఉద్దేశంతోనే సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. వరల్డ్ కప్ తర్వాత గిల్ జట్టులోకి తిరిగి రావడమే కాదు.. సూర్యకుమార్ యాదవ్ స్థానంలో కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. అతడు అద్భుతమైన ఆటగాడు. ప్రస్తుతం ఫామ్‌లో మాత్రమే లేదు. శుభ్‌మన్ గిల్ విషయంలో అతడి భవిష్యత్తుపై ఎలాంటి ఆందోళన అవసరం లేదు. ఈ వరల్డ్ కప్‌ను గెలవడమే భారత్ ప్రస్తుత లక్ష్యం' అని క్లార్క్ స్పష్టం చేశారు. అయితే టీ20 ఫార్మాట్‌కు వైస్ కెప్టెన్‌గా ఉన్న గిల్?.. న్యూజిలాండ్‌తో సిరీస్‌కు కూడా ఎంపిక చేయలేదు. అతడి స్థానంలో స్టార్ ప్లేయర్ అక్షర్ పటేల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించిన విషయం తెలిసిందే. గిల్ మళ్లీ ఫామ్ అందుకుని పరుగులు సాధిస్తే.. సులువుగా టీ20 జట్టులోకి వస్తాడని అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్ సినర్ శుభారంభం

మెల్‌బోర్న్: పురుషుల డబుల్ డిఫెండింగ్ చాంపియన్ యానిక్ సినర్ (ఇటలీ) ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ముందంజ వేశాడు. అలాగే మహిళల డిఫెండింగ్ చాంప్ మాడిసన్ కీస్ కూడా శుభారంభం చేసింది. మంగళవారం జరిగిన సింగిల్స్ ఆరంభ రౌండ్‌లో సినర్ 6-2, 6-1తో ఆధిక్యంలో ఉన్న దశలో ప్రత్యర్థి హ్యూగో గాస్టన్ (ఫ్రాన్స్) వాకోవర్ ప్రకటించాడు. దీంతో సినర్ రెండో రౌండ్‌లోకి ప్రవేశించాడు. మరోవైపు, తనకిదే చివరి ఆస్ట్రేలియన్ ఓపెన్ అని ప్రకటించిన మోన్‌ఫిల్స్. స్థానిక క్వాలిఫయర్ డేన్ స్వీనీ చేతిలో ఓటమి తప్పలేదు. మిగతా టాప్ ఆటగాళ్లలో 5వ సీడ్ ముసెట్టి, 9వ సీడ్ టేలర్ ఫ్రిట్జ్, 8వ సీడ్ బెన్ షెల్టన్, 15వ సీడ్ ఖచనోవ్ రెండో రౌండ్లోకి ప్రవేశించారు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో డిఫెండింగ్ చాంప్, 9వ సీడ్ మాడిసన్ కీస్ 7-6 (6), 6-1తో ఉక్రెయిన్‌కు చెందిన ఒలిన్ కోవాపై, 5వ సీడ్ రిబకినా 6-4, 6-3తో జువాన్‌పై, 10వ సీడ్ బెన్సిచ్ 6-0, 7-5తో బౌల్టర్‌పై, మాజీ చాంపియన్ నవోమి ఒసాకా 6-3, 3-6, 6-4తో రూజిక్ (క్రొయేషియా)పై, ఓస్టాపెంకో 6-4, 6-4తో స్రామ్‌కోవాపై గెలిచి రెండోరౌండ్ చేరారు. డబుల్స్‌లో నిక్కీకి నిరాశ..: పురుషుల డబుల్స్ బరిలోకి దిగిన భారత ఆటగాడు నిక్కీ పూనాచకు నిరాశే ఎదురైంది. డబుల్స్ తొలి రౌండ్‌లో నిక్కీ/ప్రూచ్యా ఇసారో (థాయ్ లాండ్) జోడీ స్పెయిన్ జంట మార్టినెజ్/మునార్ చేతిలో ఓటమి పాలైంది.

**బసవారెడ్డి బోణీ అదిరింది..**

అమెరికా తరపున ఆడుతున్న తెలుగు సంతతి ఆటగాడు నిశేష్ బసవారెడ్డి ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో శుభారంభం చేశాడు. నాలుగు గంటలా 11 నిమిషాల పాటు సాగిన హోరాహోరీ పోరులో క్వా లిఫయర్ బసవారెడ్డి 4-6, 7-6(7), 6-7(3), 6-2, 6-3తో స్థానిక ఆటగాడు, 31 ఏళ్ల క్రిస్ ఓ కానెల్‌పై నెగ్గాడు. బసవారెడ్డి తల్లిదండ్రులు మురళీరెడ్డి, ప్రసన్న అమెరికాలో స్థిరపడ్డారు.



# 70 ఏళ్ల.. 'జయసింహ'

- దసరాకు వచ్చి సూపర్‌హిట్
- రిపీట్ రన్స్‌లోనూ విశేషాదరణ




నటరత్న ఎన్టీఆర్, ఆయన తమ్ముడు నందమూరి త్రివిక్రమరావుకు చెందిన 'నేషనల్ ఆర్ట్ థియేటర్స్' (యన్.ఏ.టి) ప్రత్యేక స్థానం సంపాదించింది. ఈ సంస్థ నిర్మించిన పౌరాణిక, జానపద, చారిత్రక, సాంఘికాలు జనాన్ని విశేషంగా అలరించాయి. ఎన్టీఆర్ సొంత బ్యానర్‌లో తొలి సూపర్ హిట్ మూవీగా 'జయసింహ' నిలచింది. ఈ జానపద చిత్రం అక్టోబర్ 21న '70 ఏళ్లు పూర్తి చేసుకుంది. 1955 అక్టోబర్ 21వ తేదీన దసరా సీజన్‌లో రిలీజయిన 'జయసింహ' అనూహ్య విజయం సాధించింది. అంతకు ముందు 'యన్.ఏ.టి.' పతాకంపై యన్టీఆర్ సోదరు లు నిర్మించిన 'పిచ్చిపుల్లయ్య, తోడుదొంగలు' చిత్రాలు విమర్శకుల ప్రశంసలు అందుకున్నాయే తప్ప ఆర్థిక లాభాలు చూడలేదు. అందువల్ల కమర్షియల్ హంగులతో జానపద చిత్రం 'జయసింహ'ను మూడో సినిమాగా నిర్మించారు ఎన్టీఆర్ బ్రదర్స్. అంజలీదేవి నాయికగా నటించిన ఈ సినిమాలో వహిదా రెహమాన్ యన్టీఆర్ జోడీగా కనిపించారు. వహిదా రెహమాన్ హీరోయిన్‌గా నటించిన తొలి చిత్రం 'జయసింహ' కావడం విశేషం! యన్టీఆర్‌కు రూమ్మేట్ అయిన డి.యోగానంద్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. టి.వి.రాజు సంగీతం సమకూర్చారు. సముద్రాల జూనియర్ మాటలు, పాటలు రాశారు.

'జయసింహ' చిత్రంలో హీరో పినతండ్రి పాత్రలో యస్వీ రంగారావు నటించారు. పినతండ్రి కొడుకుగా కాంతా రావు అభినయించారు. రాజ్యం కోసం అన్నకొడుకునే మట్టుపెట్టాలని చూస్తాడు రుద్రసింహ. పినతండ్రికే రాజ్యం వదలి వేసి వేరే చోటకు వెళతాడు జయసింహ. అయినా అతడిని చంపే ప్రయత్నం చేస్తాడు రుద్రసింహ – పినతండ్రిపై కత్తిదూయని జయసింహను తమ్ముడు విజయసింహ కాపాడుకుంటాడు. దుర్మార్గుడైన కన్నతండ్రినే కడతేరుస్తాడు విజయసింహ. ఆ రోజుల్లో ఈ కథలోని వైవిధ్యం జనాన్ని కట్టిపడేసింది. ఇందులోని పాటలు సైతం విశేషాదరణ పొందాయి. గుమ్మడి, రేలంగి, రాజనాల, కేవీయస్ శర్మ ఇతర ముఖ్యపాత్రధారులు.

'జయసింహ' చిత్రం 1955 సంవత్సరం సూపర్ హిట్ మూవీస్‌లో ఒకటిగా నిలచింది. 'జయసింహ' సినిమా ఆరు కేంద్రాలలో శతదినోత్సవం చూసింది. గుంటూరు, విజయవాడ కేంద్రాలలో నేరుగా 169 రోజులు ప్రదర్శితమై షిఫ్ట్‌పై సిల్వర్ జూబ్లీ చూసింది. బెంగళూరులో మాత్రం డైరెక్ట్‌గా రజతోత్సవం జరుపుకోవడం విశేషం. రిపీట్ రన్స్‌లోనూ 'జయసింహ' విశేషా దరణ చూరగొంది. ఈ సినిమా ఘనవిజయంతో యన్.ఏ.టి. సంస్థ నిలదొక్కుకుంది. తరువాత ఈ సంస్థ నుండి అనేక జనరంజకమైన చిత్రాలు రూపొందాయి. యన్.ఏ.టి. సంస్థలోనే యన్టీఆర్ డైరెక్టర్‌గా పలు కళాఖండాలు వెలుగు చూశాయి. పౌరాణిక, జానపద, చారిత్రక, సాంఘికాల్లో యన్టీఆర్ నటదర్శకునిగా అలరించారు. అందుకు 'జయసింహ' విజయం స్ఫూర్తినిచ్చిందని చెప్పాలి.

## 1955 అక్టోబర్ 21న అక్టోబర్ 21న విడుదల

ఎన్టీఆర్ సొంత బ్యానర్‌లో తొలి విజయం సాధించిన 'జయసింహ' 1955 అక్టోబర్ 21న విడుదలయింది. ఈ సినిమా సూపర్ హిట్ కావడంతో లెన్టీఆర్ తన 200వ చిత్రంగా రూపొందిన 'కోడలు దిద్దిన కాపురం' సినిమాను 1970 అక్టోబర్ 21నే విడుదల చేసి ఘనవిజయం సాధించారు. ఎన్టీఆర్ స్వస్థలం నిమ్మకూరుకే చెందిన సినిమాటోగ్రాఫర్ యస్.వెంకటరత్నం ఎన్టీఆర్‌తో నిర్మించిన 'యమగోల' చిత్రాన్ని 1977 అక్టోబర్ 21న విడుదల చేశారు. ఆ సినిమా ఎంతటి ఘన విజయం సాధించిందో అందరికీ తెలుసు. ఇలా అక్టోబర్ 21వ తేదీన విడుదలైన యన్టీఆర్ 'జయసింహ, కోడలుదిద్దిన కాపురం, యమగోల' – రజతోత్సవం చూశాయి. యన్టీఆర్ నటజీవితంలో చివరి సినిమాగా విడుదలైన 'శ్రీనాథ కవిసార్వభౌముడు' 1993 అక్టోబర్ 21నే విడుదల కావడం విశేషం!

# డ్రాగన్‌కు బ్రేక్ పడిందా?



యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతోన్న డ్రాగన్ సినిమాపై ఫ్యాన్స్ బోలెడు ఆశలు పెట్టుకున్నారు. గతంలో ప్రశాంత్ తెరకెక్కించిన 'కేజీఎఫ్' రెండు భాగాలు, ప్రభాస్‌తో రూపొందించిన 'సలార్–1' చిత్రాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. అందువల్ల తమ హీరోతో ప్రశాంత్ నీల్ తీసే సినిమా సైతం ఘనవిజయం సాధిస్తుందని ఫ్యాన్స్ నమ్మకం. ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్ చాలా రోజు లుగా వినిపిస్తోంది. కానీ, ఇంకా దీనిపై అధికార ప్రకటన వెలువడలేదు. అయితే ఈ సినిమా కోసం భారీ యాక్షన్ సీన్స్‌ను ఈ మధ్య తెరకెక్కించారు. ఏకధాటిగా షూటింగ్ సాగింది. అయితే ఉన్నట్టుండి బ్రేక్ పడినట్టు కనిపిస్తోంది. ఎన్టీఆర్‌తో భారీ యాక్షన్ ఎపిసోడ్ ప్లాన్ చేశారు ప్రశాంత్ నీల్. దానికి సంబంధించిన షూటింగ్ కంటిన్యూయస్‌గా జరిగింది. ఈ చిత్రీకరణ సమయం లోనే ఎన్టీఆర్ అస్వస్థతకు గురయ్యారు. కంటిన్యూగా షూటింగ్‌లో పాలుపంచుకోవడం, వాతావరణం సరిగా లేక అనారోగ్యం వాటి ల్లిందని యూనిట్ మెంబర్స్ చెబుతున్నారు. అందువల్ల హీరో రెస్ట్ తీసుకున్నాకే షూటింగ్ ఆరంభిద్దామని డైరెక్టర్ నీల్ నిర్ణయించ డంతో బ్రేక్ పడింది... అయితే ఫ్యాన్స్ ఆందోళన చెందవలసిన పనిలేదని, రెస్ట్ లెస్ నెస్ వల్ల ఎన్టీఆర్‌కు అస్వస్థత కలిగిందని అంటున్నారు. ఆయన కోలుకోగానే మళ్ళీ షూటింగ్ యథాతథంగా సాగుతుందని తెలుస్తోంది.

# ఈ నగరానికి ఏమైంది 2 నుంచి కార్తీక్ అవుట్




పెళ్లి చూపులు లాంటి హిట్ తరువాత డైరెక్టర్ తరుణ్ భాస్కర్ నుంచి వచ్చిన మరో ఆణిముత్యం ఈ నగరానికి ఏమైంది. విశ్వక్ సేన్, సాయి సుశాంత్, అభినవ్ గోమటం, వెంకటేష్ కాకమాను ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా 2018లో రిలీజ్ అయింది. అయితే అప్పట్లో ఈ చిత్రం ఆశించిన ఫలితాన్ని అందించలేక పోయినా.. యువత దృష్టిలో మాత్రం ఈ నగరానికి ఏమైంది ఒక కల్ట్ క్లాసిక్. నలుగురు స్నేహితులు.. వారి మధ్య బాండింగ్, కాలేజ్‌లో వారు చేసిన అల్లరి.. ఇలా ప్రతిదీ యూత్‌ని చాలా ఆకట్టుకుంది. ఆ నలుగురు స్నేహితుల్లో తమను తాము చూసుకుంటామని చాలామంది ఇప్పటికీ చెప్పుకొస్తుంటారు. ఇక ఈ సినిమాకు సీక్వెల్ తీసుకురావాలని ఫ్యాన్స్ తరుణ్ భాస్కర్‌పై ఒత్తిడి కూడా తెచ్చారు. ఫ్యాన్స్ కోసం తరుణ్.. ఎట్టకేలకు ఈచీఈ రీపీట్ పేరుతో గతేడాది తరుణ్ భాస్కర్ సీక్వెల్‌ని అధికారికంగా ప్రకటిం చాడు. సురేష్ ప్రొడక్షన్స్ ఈ సినిమాను నిర్మిస్తుంది. తరుణ్ భాస్క ర్ ఒకపక్క హీరోగా సినిమాలు చేస్తూనే.. ఇంకోపక్క ఈ సీక్వెల్‌ను ముందుకు తీసుకెళ్తున్నాడు. ఈ ఏడాదిలోనే సినిమా రిలీజ్ కానుంది అని ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కి సడెన్ ట్విస్ట్‌లా ఒక వార్త వైరల్ అవుతుంది. తాజాగా ఈ చిత్రం నుంచి సాయి సుశాంత్ తప్పుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఏమైందో ఏమో తెలియదు కానీ కార్తీక్ పాత్ర చేసిన సాయి సుశాంత్ సీక్వెల్ నుంచి తప్పుకున్నట్లు సమాచారం. అతని స్థానంలో శ్రీనాథ్ మాగంటి నటిస్తున్నాడని అంటున్నారు. హిట్ 2, లక్కీ భాస్కర్ సినిమాలతో శ్రీనాథ్ ఫేమస్ అయ్యాడు. ఇప్పుడు ఈ సీక్వెల్ లో అతను కార్తీక్ స్థానంలో నటిస్తే మరింత గుర్తింపు వస్తుందనిచెప్పొచ్చు. కానీ, వివేక్, కార్తీక్, కౌశిక్, ఉపేంద్ర పాత్రల్లో ఏ ఒక్క పాత్ర సీక్వెల్‌లో లేకపోయినా. ఫ్యాన్స్ అస్సలు ఊరుకోరు. అది సీక్వెల్ కూడా అనిపించుకోదు. మరి ఇందులో నిజమెంత అనేది తెలియాలంటే మేకర్స్ అధికారికంగా ప్రకటించేవరకు ఆగాల్సిందే.

# జన నాయగన్.. హైకోర్టు తీర్పు వాయిదా
# రీ సెన్సార్‌కు.. 20 రోజులు




తమిళ హీరో విజయ్ నటించిన జన నాయగన్ చిత్రం సెన్సార్ సర్టిఫికెట్ జారీ వివాదంపై మద్రాస్ హైకోర్టులో మంగళవారం వాదనలు ముగిశాయి. తమ పిటిషన్‌పై వెంటనే ఆదేశాలు జారీ చేయాలంటూ చిత్ర నిర్మాణ సంస్థ చేసిన వినతిని హైకోర్టు తోసి పుచ్చింది. ఈ కేసు అరుదైనదిగా పరిగణించలేమని పేర్కొంటూ తీర్పును వాయిదా వేసింది. కేవీఎన్ ప్రొడక్షన్ పతాకంపై హెచ్. వినోద్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జనవరి 9వ తేదీన విడుదల కావాల్సి ఉంది. అయితే చివరి నిమిషంలో సర్టిఫికెట్ జారీ ఆలస్యం కావడంతో వాయిదా పడింది. దీంతో సర్టిఫికేట్ జారీ చేయాలని కోరుతూ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. సింగిల్ జడ్జి సెన్సార్ సర్టిఫికెట్‌ను జారీ చేయాలని సెన్సార్ బోర్డును ఆదేశించారు. ఈ తీర్పుపై సెన్సార్ బోర్డు తక్షణం అప్పీల్ చేయగా, దీనిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శ్రీవాత్సవ, జస్టిస్ అరుల్ మురుగన్ల తో కూడిన ధర్మాసనం విచారణ జరిపి తీర్పును 20వ తేదీకి వాయిదా వేసింది. ఇదిలావుంటే, సెన్సార్ సర్టిఫికేట్‌ను త్వరగా జారీ చేసేలా ఆదేశించాలని కోరుతూ నిర్మాణ సంస్థ సుప్రీంకోర్టు ను ఆశ్రయించగా, హైకోర్టునే ఆశ్రయించాలని సూచించింది. అంతేగాక ఈ నెల 20వ తేదీలోగా తీర్పు వెలువరించాలని హైకోర్టును ఆదేశించింది. దీంతో మంగళవారం ద్విసభ్య ధర్మాస నం ముందు ఇరు వర్గాలు వాదనలు వినిపించాయి. సెన్సార్ బోర్డు తరపున హాజరైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ. 'జన నాయ గన్' మూవీని రీ సెన్సార్ చేసేందుకు 20 రోజుల సమయం పడుతుందని తెలిపారు. నిర్మాణ సంస్థ తరపు న్యాయవాది వాదన లు వినిపిస్తూ, 'అనుకున్న ప్రణాళిక మేరకు చిత్రాన్ని విడుదల చేయకపోవడంతో నష్టాలను చవిచూస్తున్నామని వివరించారు. ఇరు వర్గాల వాదనలు ఆలకించిన ద్విసభ్య ధర్మాసనం.. తీర్పును వాయిదా వేసింది.

# ముందే ఓటీటీకి వచ్చేసిన శంబాల

ఆది సాయికుమార్ హీరోగా గత నెల చివరలో థియేట?ర్ల?కు వచ్చి సంచలన విజయం సాధించిన సూపర్ నాచురల్ హర్రర్ థ్రిల్లర్ చిత్రం శంబాల. అర్చన అయ్యర్, స్వాసిక కీలక పాత్రల్లో నటించగా ఏ (యాడ్ ఇన్ఫినిటం) ఫేం యుగంధర్ ముని దర్శక త్వం వహించాడు. కాగా ఈ సినిమా థియేటర్ రన్ సక్సెస్‌ఫుల్‌గా ముగించుకుని చెప్పిన సమయం కన్నా ఒక రోజు ముందుగానే డిజిట్ స్ట్రీమింగ్‌కు వచ్చి ప్రేక్షకులను అశ్చర్య పరిచింది. ఓ మాములు చిన్న సినిమాగా వచ్చిన శంబాల.. రూ.25 కోట్లకు పైగా కలెక్షన్లు కొల్లగొట్టింది ఈ సినిమా ఇప్పుడు అహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది.



# కుక్కకు తులాభారం.. వివాదంలో హీరోయిన్

నటి టీనా శ్రావ్య వివాదంలో ఇరుక్కుంది. ఆమె చేసిన ఒక చిన్న పని.. భక్తుల మనోభావాలను దెబ్బతీసింది. కమిటీ కుర్రాళ్లు, ప్రీ వెడ్డింగ్ షో సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న టీనాపై ఆదివాసీ భక్తులు మండిపడుతున్నారు. అసలేం జరిగింది అంటే.. ప్రస్తుతం మేడారంలో సమ్మక్క – సారక్క జాతర జరుగుతున్న విషయం తెల్సిందే. అక్కడ.. బెల్లంతో తులాభారం చేయడం మొక్కు. తక్కెడలో ఒక పక్క బెల్లాన్ని, ఇంకోపక్క మనిషిని కూర్చోబెట్టి.. తూకం వేస్తారు. ఆ మనిషికి సమానంగా వచ్చిన బెల్లాన్ని ఆలయానికి సమర్పిస్తారు. ఇక తాజాగా టీనా.. తన తల్లి, పెంపుడు కుక్కతో కలిసి సమ్మక్క–సారక్క ఆలయానికి మొక్కులు తీర్చుకోవడానికి వెళ్ళింది. అక్కడ టీనా.. తన పెంపుడు కుక్కకు తులాభారం చేయించింది. అక్కడ తక్కెడలో ఒకపక్క బెల్లాన్ని పెట్టి.. ఇంకోపక్క తన పెంపుడు కుక్కను కూర్చోబెట్టింది. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇక ఈ వీడియోపై ఆదివాసీ భక్తులు మండిపడు తున్నారు. ఇలా కుక్కకు తులాభారం చేయడం.. దేవతలను అవమానించినట్టే అని, తమ మనోభావాలు దెబ్బతిన్నాయని చెప్పుకొస్తున్నారు. అయితే టీనా తల్లి మాత్రం.. ఇది మొక్కులో భాగంగానే జరిగిందని చెప్పుకొస్తుంది. కుక్కను ఇంటి సభ్యుడిగా భావించి మొక్కు తీర్చుకున్నట్లు ఉన్నారు. వదిలేయండి అని కొందరు అంటుంటే.. ఇంకొందరు మాత్రమే ఆలయంలో ఇలాంటివి చేస్తుంటే ఎవరు పట్టించుకోవడం లేదా అని మండిపడుతున్నారు.